Winner of Tourism Excellence Awards

టూరిజం న్యూస్

TOURISM NEWS మైనాస్వామి పబ్లికేషన్స్ మార్చి - ఏప్రిల్ 2017 Rs. 20

పంచక్రోశీ యాత్ర
పంచక్రోశీ యాత్ర చేసినట్లయితే ఒక యుగంలో చేసుకున్న పాపాలన్నీ బస్మీపటలమై పోతాయి
The heart of Incredible India
ఉజ్జయిని పర్యటన
కాశీక్షేత్రంలో మన్వంతరం వరకు నివసిస్తే వచ్చే పుణ్యఫలం
వైశాఖమాసంలో ఉజ్జయిని పంచక్రోశీ యాత్ర చేస్తే
సులభంగా లభిస్తుందని స్కందపురాణం చెబుతుంది
మే 20 నుండి 26, 2017 వరకు (6 రాత్రులు / 7 రోజులు)
ఛార్జీలు తల ఒక్కంటికి రూ. 11,000/-*
ఎ/సి వసతి, ఎ/సి రవాణా, అల్పాహారము & రాత్రి భోజనము
రైలు టికెట్లు అదనం *షరతులు వర్తిస్తాయి
MADHYA PRADESH TOURISM
Tourism Plaza, Opp. Greenlands Guest House, Begumpet, Hyderabad-16. Ph: 040-2340 7785. Mob: 98660 69000, 99510 80605. e-mail: hyderabad@mptourism.com | www.mptourism.com

టూరిజం న్యూస్

మార్చి - ఏప్రిల్ 2017

సంపుటి : 10 సంచిక : 2

సంపాదకుడు : మైనాస్వామి

MyNaa Swamy Publications

TOURISM NEWS

(Telugu Bi-Monthly)

March - April 2017

Volume : 10 Issue : 2

Editor

My.Naa. Swamy

(Mylaram Narayana Swamy)

Editorial Ph : 9502659119

Special Correspondent : G.V. Chary, Delhi

Marketing : Aanand News Agencies

Chikkadapalli, Hyderabad.

Cell : **92468 26191, 98484 28516**

Regd. Off. : 19-12-372, 1st Floor

Bairagipatteda, **TIRUPATI - 517 501**

Cell : 9502659119

email:tourismnews2007@yahoo.co.in

www.tourismnews.net.in

10వ వార్షికోత్సవ సంచిక

10th Anniversary Issue

సూచిక

4 వీరశైవ సేవకులు మైలారు భటులు

6 పంచక్రోశీ యాత్ర చేద్దామా..!

9 లీడర్

13 ప్రాచీన ఆలయాలు

15 దాసుడైన నాయకుడు

18 రాచకొండల్ని రక్షించుకోవాలి

21 భీమేశ్వరుని సన్నిధి

24 ఓరుగల్లు... జైన కేంద్రమే!

28 రాయలవారి కానుకలు

29 విఠలాలయం

32 తొలి వ్యవసాయ క్షేత్రం కలిబంగాన్

34 తెలంగాణలో బౌద్ధ క్షేత్రాలు

37 పర్యాటక సమగ్ర అభివృద్ధిపై సదస్సు

40 కేంద్రమంత్రి డాక్టర్ మహేష్ శర్మతో ఇంటర్వ్యూ

42 కాలజ్ఞాన తత్వములు

44 విదేశాల్లో రామాయణం

46 Narasimha Temple in China

49 Vietnam Siva Temple

52 Most Memorable Trek

53 శ్రీవారి స్వర్ణశోభ

పాఠక దేవుళ్ళకు

శతకోటి ప్రణామాలు

'టూరిజం న్యూస్' వినూత్న శైలిలో సాగుతూ పదేండ్లుగా పాఠకదేవుళ్ళను అలరిస్తున్నది. పర్యాటకరంగ విశేషాలపై ప్రారంభించిన తొలి ప్రాంతీయ ద్వైమాస పత్రికగా ఖ్యాతి గాంచింది. 'టూరిజం న్యూస్' 2006 సెప్టెంబర్‌లో తొలి సంచిక వచ్చింది. మొట్టమొదటిసారిగా మనదేశంలో 'మైనింగ్ టూరిజం' పై ప్రత్యేక కథనాన్ని ప్రచురించి పాఠకుల మన్నన పొందింది. ఎన్నో విభిన్న అంశాలపై విశేష వ్యాసాలను ప్రచురించి 'అత్యద్భుతం' అని అనిపించుకొన్నది. పర్యాటక రంగంతోపాటు సమకాలీన సామాజిక అంశాలపై వచ్చిన కొన్ని కథనాలు పాఠకలోకాన్ని కదిలించాయి. తెలుగు చక్రవర్తి 'శకపురుషుడు–శాతకర్ణి, సాహితీ సమరాంగణ సార్వభౌముడు – శ్రీక్రిష్ణదేవరాయలు' పై వచ్చిన వ్యాసాలకు పాఠకులు స్పందించిన తీరు నేను జీవితాంతం మరువలేను. **పెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాల తర్వాత మనదేశంలో అత్యధిక ఆదాయాన్ని సమకూర్చిపెట్టేది, ఉపాధి కల్పించేది ఒక్క పర్యాటక రంగం మాత్రమే.** భారతదేశంలో పర్యాటకులు కొత్తదనాన్ని కోరుకొంటున్నారని, స్వదేశీ పర్యాటకం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని 'ఐక్యరాజ్య సమితి పర్యాటక అభివృద్ధి సంస్థ (యు.ఎన్.డబ్ల్యు.టి.ఓ.) తన నివేదికలో పేర్కొన్నది. మనదేశంలోని పర్యాటక ప్రదేశాలకు ప్రచారం కల్పించాలన్న సదుద్దేశంతో పదేండ్ల కిందటే కార్యాచరణను ప్రారంభించింది 'టూరిజం న్యూస్''. "ప్రచారం – మౌలిక సదుపాయల కల్పన" పర్యాటక రంగానికి రెండు కన్నులు. పాఠకుల అండ – ఆదరణతో మరింత బాధ్యతగా ముందుకు నడుస్తాం. ముందు వెనుక వుండి 'టూరిజం న్యూస్'ను నడిపిస్తున్నది పాఠకదేవుళ్ళే. పాఠక దేవుళ్ళకు శతకోటి ప్రణామాలు.

- సంపాదకుడు మరియు ప్రచురణ కర్త

ఐనవోలు మల్లన్న స్వామి

వీరశైవ సేవకులు మైలారు భటులు

• మైలారం నారాయణ స్వామి

వారి రూపం కనులకు అంత ఇంపుగా వుండదు. వేషధారణ మాత్రం గంభీరంగా కనిపిస్తుంది. సంగీత పరిజ్ఞానం లేకున్నా పాటలు పాడుతారు. పిల్లనగ్రోవి వూదుతూ, ఢమరుకాన్ని ఆడిస్తూ లయబద్ధంగా నాట్యం చేస్తారు. వారి ఆటపాటలు వీర శైవారాధనలో భాగం. వారి వేషధారణ సాక్షాత్తూ మహా దేవుని ప్రతిరూపం. వారిని గొరవయ్యలంటారు. మైలార భటులు, మైలార కుక్కలు అని కూడా అంటారు. గొరవయ్యల ఆట ఒక అద్భుత భక్తి రస నాట్యం. అంతరించి పోతున్న సాంస్కృతిక రూపం. తలపై ఎలుగుబంటి చర్మంతో చేసిన పెద్ద టోపి, కుడిచేతిలో ఢమరుకం, ఎడమచేతిలో పిల్లనగ్రోవి, నుదిటిపై బండారు, విభూతితో అడ్డనామాలు, భుజంపై పెద్ద కంబళి, గవ్వలు అలంకరించిన కంబళి చొక్కా, నడుముకు పట్టీ, తెల్లటి పంచె గోచిగా కట్టుకొని కాళ్ళకు గజ్జెలు ధరించి శివుని స్తుతిస్తూ పాటలు పాడుతూ, ఆడుతూంటే చూడడానికి రెండు కన్నులు చాలవు. పెద్దలు భక్తి పారవశ్యంలో మునిగి తేలుతుండగా, పిల్లలు జడుసుకొని పారిపోతుంటారు. శివారాధనలో మైలార భటులు చేసే విన్యాసాలు గగుర్పాటుకు గురిచేస్తాయి. వేలాది సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చిన వీరశైవ మతాచారం... నేడు వారికి భారంగా మారింది. సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించలేక గొరవయ్య కళాకారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా తమ దైవం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళి 'గొరవనాట్యం' చేసి వస్తున్నారు. ప్రత్యేక కథనం మీకోసం..

ప్రజలను పీడిస్తున్న మణి - మల్లాసురులనే రాక్షసులను చంపడానికి శివుడు మైలార దేవుడుగా అవతరించాడనే గాథను మైలార భటులు చెబుతారు. కైలాసం నుంచి కదిలివచ్చిన ఆదిదేవుడు గొరవయ్య వేషధారణలో రాక్షసులను వధించాడట. కానీ మైలార దేవుని విగ్రహాలు మాత్రం అందుకు భిన్నంగా వున్నాయి. సుమారు వెయ్యి సంవత్సరాల నాటి మైలారు మల్లికార్జున స్వామి సన్నిధి తెలంగాణా రాష్ట్రంలోని వరంగల్‌కు 20 కి.మీ. దూరంలోని వర్ధన్నపేట మండలం ఐనవోలులో వుంది. మణి - మాల్లాసురుల తలలు రెండు చేతులతో పట్టుకొన్న స్వామి వారు కోర మీసాలతో కూర్చొన్న భంగిమలో దర్శనమిస్తున్నారు. మైలారు మల్లన్నగా ఖ్యాతిగాంచిన స్వామికిరు వైపులా దేవేరులు ఆసీనులై వున్నారు. మరో ప్రాచీన మైలార దేవుని గుడి కర్నాటకలోని బళ్ళారి జిల్లా హడగళి సమీపంలోని గట్టు మైలారంలో వుంది. అక్కడ కూడా స్వామి వారు కూర్చొన్న భంగిమలోనే **(మిగతా 12వ పేజీలో)**


Ramayana Circuit
Bhadrachalam, Bhadradri Kothagudem District
Sri K.Chandrasekhar Rao
Hon'ble Chief Minister of Telangana State
Telangana Tourism
It's all in it
Parnasala
River Cruise
Haritha Hotel
Haritha Hotel
Touchstone
For bookings & more details visit www.telanganatourism.gov.in | Call(Toll-Free): 1800-42-546464

పంచక్రోశీ యాత్ర చేద్దామా..!

• శీతంరాజు పద్మావతి

భారతవర్షంలో ప్రాచీన నగరమైన ఉజ్జయిని తీర్థమయ నగరంగా ప్రఖ్యాతి చెందింది. ఇది పరమ పావనమైన నగరం. ఈ ఐతిహాసిక, ధార్మిక - సాంస్కృతిక నగరానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఉజ్జయిని ప్రధానంగా శైవ పుణ్యక్షేత్రం. ఇక్కడ అనేక దేవతామూర్తులు శివలింగ స్వరూపంలో ప్రతిష్టితమై ఉన్నాయి. భారతదేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన మహాకాళేశ్వర లింగం ఉజ్జయినీలో వుంది. శివ స్వరూపాలు మహాకాళేశ్వర క్షేత్ర రక్షణకై ద్వార పాలకులుగా ప్రతిష్ఠితమయ్యాయి. ద్వారపాలక శివస్వరూపాల గురించి స్కంద పురాణంలోని అవంతిఖండంలో పేర్కొన్నారు. 'పంచేశానీ యాత్ర' గా స్కందపురాణంలో వర్ణించిన కథ ఈ నలుగురు ద్వారపాలకుల గురించే. సంస్కృత భాషా పదమైన 'పంచేశానీ యాత్ర' వికృతి రూపమే 'పంచక్రోశీ యాత్ర'. పూజా విధానంలో ఇష్టదైవ పరిక్రమకు విశేషమైన మహాత్మ్యం ఉంది. పంచక్రోశీ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం కూడా - ఉజ్జయినిలోను, ఆ క్షేత్రానికి నలుదిశల్లోనూ గల లింగస్వరూప పరమేశ్వరునికి ప్రదక్షిణ చేయడమే. కనుకనే వర్తమానంలో ఇది శివక్షేత్ర యాత్ర. ఆయా క్షేత్రాల్లో లింగస్వరూపాల్లో నెలకొనివున్న పరమేశ్వరుని దర్శనం, పూజ - అభిషేకం, క్షేత్రోపవాసం, ఆయా క్షేత్రాల్లో చేసే దానాలు మొదలైన వాటి ప్రాధాన్యత గురించి ధార్మిక గ్రంథాల్లో రాశారు. సమస్త తీర్థయాత్రలనూ చేయడం వల్ల కలిగే ఆనందప్రదమైన అనుభవాన్ని, క్షేమాన్ని, సుఖసంతోషాలనూ ఈ శివక్షేత్ర యాత్రతో పొందగలుగుతాం. అనేక శివలింగాలకు నెలవైన మోక్షపురి అవంతికా నగరికి ప్రదక్షిణ చేయాల్సిన విధానం గురించి, ఆయా శివలింగాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన పౌరాణిక గాథల గురించీ శ్రద్ధాళువులకు విస్తృతమైన పరిజ్ఞానాన్ని కలిగించడం కోసమే 'ఉజ్జయినీ పంచక్రోశీ యాత్ర' పై ప్రత్యేక కథనం.

ఉజ్జయినీ పర్యటన : ఉజ్జయినీ క్షేత్ర పర్యటనకు సర్వశ్రేష్ఠమైన పర్వకాలం వైశాఖ మాసం. ప్రయాగ క్షేత్ర పర్యటనకు మాఘమాసం, పుష్కరతీర్థ పర్యటనకు కార్తీక మాసం పవిత్రమైనవి. వైశాఖ మాసంలో అవంతీ నగరంలో (ఉజ్జయినీ) నివసించి, పంచక్రోశీ యాత్ర చేసినట్లయితే ఒక యుగంలో పోగు చేసుకొన్న పాపాలన్నీ భస్మీపటలమై పోతాయి. కాశీక్షేత్రంలో మన్వంతరం వరకు నివసిస్తే వచ్చే పుణ్యఫలం - వైఖాఖమాసంలో కేవలం ఐదురోజుల ఉజ్జయినీ పంచక్రోశీ యాత్ర చేస్తే సులభంగా లభిస్తుందని స్కందపురాణం చెబుతుంది.

సూర్యుడు మేషరాశిలో ఉండగా వైశాఖమాసం లోని కృష్ణపక్ష దశమి నుంచి అమావాస్యం వరకూ పవిత్రమైన ఈ పంచక్రోశీ యాత్ర చేసే విధానం ఉంది. ఉజ్జయినీ నగరం చతురస్రాకారంలో ఉంటుంది. క్షేత్ర రక్షక దేవతా మధ్య బిందువులో శ్రీ మహాకాళేశ్వర భగవానుడు కొలువై ఉన్నాడు. ఈ మధ్య బిందువు నుండి నాలుగు క్రోసుల

అంతరంతో ఆలయానికి తూర్పుదిక్కున 'పింగళేశ్వరుడు', ఉత్తరాన 'దర్దరేశ్వరుడు' కొలువై ఉన్నారు. ఈ నలుగురూ నాలుగు దిక్కులకూ ద్వారపాలకులుగా ప్రసిద్ధులయ్యారు.

యాత్ర దూరం ఎంత : ఉజ్జయిని పంచక్రోశీ యాత్ర అనాదికాలం నుండీ ప్రచలితమై ఉంది. ఈ యాత్రను విక్రమాదిత్య మహారాజు ప్రోత్సహించాడు. ఈ యాత్ర 14వ శతాబ్దం వరకూ నిరాటంకంగా కొనసాగింది. తరువాత కొన్ని ఆటంకాలు రావడంతో ఆగిపోయినా – మరాఠా రాజ్యంలో ఈ యాత్ర పున: ప్రారంభమైంది. ఈ రోజుల్లో ఈ యాత్ర నిరంతరాయంగా కొనసాగుతోంది. రాను రానూ అభివృద్ధి చెందుతోంది. మధ్య ప్రదేశ్ ప్రభుత్వంలోని అధికారులు, ఉద్యోగస్తులతో పాటు స్వయం సేవక సంస్థలు, గ్రామ వాసులు, ధర్మాత్ములైన ప్రజల సహకారం ఈ యాత్రా నిర్వహణకు తోడ్పడుతోంది. పంచక్రోశీ యాత్రలో 118 కి.మీ.ల దూరాన్ని చుట్టి రావలసి వుంటుంది.

వైశాఖ మాసంలో కృష్ణపక్షపు దశమి రోజున క్షిప్రానదిలో పవిత్రస్నానం ఆచరించి, మహాకాళేశ్వర, నాగచంద్రేశ్వర భగవానులను దర్శించుకొని పూజించిన తరువాత పంచక్రోశీ యాత్ర ప్రారంభమవుతుంది. మొదటి రోజున పింగళేశ్వరుణ్ణి దర్శించి కాయావరోహణేశ్వరుడు ప్రతిష్టించిన గ్రామంలో బస చేయాలి. రెండో రోజున కాయావరోహణేశ్వర భగవానుని పూజించి, 'బిల్వేశ్వర స్థానం'లో నివసించాలి. మూడో రోజున బిల్వేశ్వర మహాదేవుణ్ణి పూజించి, దుర్దరేశ్వర మహాదేవుడు కొలువై వున్న చోట నివసించాలి. నాలుగో రోజున దుర్దరేశ్వరుణ్ణి సేవించి, పింగళేశ్వర సన్నిధికి చేరుకొని ఉండాసాసరోవరతటాన నివసించాలి. ఇక ఐదో రోజున బ్రహ్మముహూర్తంలో పింగళేశ్వర తీర్థాన్ని దర్శించి, పింగళేశ్వరంలో మహాదేవుణ్ణి పూజించి, అపరాహనగర్‌లో ప్రవేశించి తీర్థవాసం చేయాలి (రేతీఘాట్). అమావాస్య రోజున క్షిప్రానదీ స్నానంతో అష్ట తీర్థయాత్ర ప్రారంభమవుతుంది.

మోక్షపురి

1. కర్కరాజ్ తీర్థం 2. కేదార తీర్థం, 3. సోమ తీర్థం 4. రణజీత్ హనుమాన్ తీర్థం 5. కాలభైరవ తీర్థం 6. సిద్ధవట తీర్థం 7. సూర్యకుండం (కాలియాదేవ్)8. మంగళా తీర్థం – ఈ ఎనిమిది తీర్థలనూ దర్శించిన తరువాత యాత్రికులు తమ నివాసస్థానాలకు ప్రయాణ మవుతారు.

మోక్షపురి అవంతికానగరిలో – శివ, విష్ణు, శక్తి, గణేశ, సూర్య యాత్రలు, పంచాయతన క్రమంలో ఆయా విశేష పర్వదినాల్లో జరిగేవని పురాణాల ఆధారంగా తెలుస్తోంది. కాని, వర్తమానంలో ఆ యాత్రలన్నీ నిలిపేశారు. వాటి స్థానాన్ని శివయాత్ర స్వీకరించింది. మిగిలిన యాత్రలన్నీ అదృశ్యమైపోయాయి. ఈ శివయాత్రలో చేయాల్సిన శివలింగ పూజ, అభిషేకం, ఉపవాసం, దైవదర్శనం మొదలైన వాటి ప్రాధాన్యత గురించి సమాచారం అనేక గ్రంథాల్లో లభిస్తోంది. మహా కాళారణ్యంలో 66,000 కంటే అధికసంఖ్యలో శివలింగాలున్నాయి. వీటిని వేర్వేరుగా లెక్కించడం కష్టం.

ఇక్కడ నవగ్రహాలు, సిద్ధులు, ఋషులు, దేవతలు – దానవులు, నాగులు మొదలైన వారి ద్వారా వారి స్మృత్యర్థం స్థాపించిన స్వరూపాలన్నీ శివమయమైనవి కావటమే ఇందుకు ముఖ్యకారణం. వీటిలో 84 మహాదేవ స్వరూపాలు ప్రముఖమైనవి. వీటిని దర్శించడం వల్ల మనిషి 84 లక్షల యోనుల్లో పొందాల్సిన జనన – మరణ చక్రం నుండి విముక్తుడవుతాడు. అందుకనే ఉజ్జయినిని 'మోక్షపురి' అంటారు. ఒక యోజనం పొడవు – ఒక యోజనం వెడల్పుతో విస్తరించి, సంపూర్ణ తీర్థాల సహితంగా 84 మహాదేవ స్వరూపాలను తనలో నిలుపు కొని ఉన్న మోక్షపురి ఉజ్జయినీ నగర పరిక్రమనే 'పంచక్రోశీ యాత్ర' అంటారు.

శివుడు ప్రతిష్ఠించిన నగరం

స్కందపురాణంలోని పంచమఖండాన్ని అవంతీఖండం అంటారు. ఇందులో 84 మంది పరమేశ్వరుల గురించి వర్ణించారు. 80 నుంచి 84 వరకూ గల చివరి అధ్యాయాలు నాలుగింటిలో నలుగురు ద్వారపాలకుల గురించి సమీక్ష ఉంది. పంచక్రోశీ యాత్రలో దర్శించాల్సిన నలుగురు ముఖ్యమైన దేవతలుగా ఈ నలుగురు ద్వారపాలక పరమేశ్వరులనూ పేర్కొన్నారు. పంచక్రోశీ యాత్రకు సంబంధించిన పౌరాణిక విధానం శాస్త్రాల దృష్టిలో ఈ యాత్రా ఫలితాల గురించి చెప్పిన సంక్షిప్త సమాచారం ఇదీ–

నందిని అధిరోహించి పర్యటిస్తున్న సదాశివుడు ఒక రోజున ఈ క్షేత్రానికి విచ్చేశాడు. ఆ అరణ్యంలోని వృక్షాలు పరమేశ్వరుణ్ణి స్వాగతించి సత్కరిస్తూ, "ఓ పరమశివా! మా చంద్రునికి ఆశ్రయం ఇచ్చి మీరు చంద్రశేఖరులయ్యారు. ఇప్పుడు ఇక్కడికి విచ్చేసిన మీరు ఇక ఎక్కడికీ వెళ్ళవద్దు. ఆ అవసరం లేదు కనుక మీరు దయచేసి ఇక్కడే స్థిరంగా నివసించండి" అని ప్రార్థించాయి. ఇలా ఆ అరణ్యంలోని వృక్షరాజాలు పలుమార్లు ప్రార్థించడంతో మనసు కరిగిన పరమేశ్వరుడు అక్కడే నివసించసాగాడు. అప్పటి నుండీ ఈ అరణ్యానికి 'మహాకాలారణ్యం' అని పేరు వచ్చింది.

పార్వతీదేవి కూడా ఈ పవిత్ర భూమిని చూసి ఎంతో ప్రసన్నురాలై "స్వామీ! ఈ ప్రదేశంలో ఒక నగరాన్ని ఏర్పాటు చేస్తే, దుష్టులు ఈ అరణ్యాన్ని నాశనం చేయడానికి వీలుండదు. కనుక ఈ ప్రాంతాన్ని కాపాడటానికి ఒక నగరాన్ని నిర్మింపచేయండి' అని ప్రార్థించింది.

దేవి ప్రార్థనను మన్నించిన పరమశివుడు అక్కడ ఒక నగరాన్ని ఏర్పాటు చేసి, దేవీ దేవతలందరినీ ఆహ్వానించి, ఆ నగరాన్ని ప్రతిష్టింపచేశాడు. స్వర్ణమయ శిఖరాలతో ప్రకాశించే ఆ నగరం మొట్టమొదట 'స్వర్ణ – శృంగ" పేరుతో ప్రసిద్ధి చెందింది. ఆ నగర రక్షణకై శివుడు నలుగురు శివగణాలను నియమించి, వారిని నగరానికి నలుదిక్కులా నివాసాలను స్థాపించుకోవలసిందిగా ఆదేశించాడు.

(మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని ఎం.పి.టి.డి.సి. కార్యాలయాన్ని 98660 69000 / 95510 80605 సంప్రదించండి.)

ప్రారంభోత్సవ ఆహ్వానం
24 గం॥ అత్యవసర
ప్రసూతి వైద్య సేవలు
పావని హాస్పిటల్
Skill to Heal | Spirit to Care
తేదీ: 09-04-2017 ఆదివారము
సమయము: ఉ॥ 10.42 ని॥లకు
5వ క్రాస్, సాయినగర్, అనంతపురము. ఫోన్: 08554-245333, 246333
దశాబ్దకాలంగా అత్యాధునిక వైద్య సేవలందిస్తున్న పావని హాస్పిటల్ ఆధునిక వైద్య పరికరాలతో, కార్పొరేట్ వైద్య సౌకర్యాలతో,
నాణ్యమైన వైద్య సేవలందించేందుకు పావని హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న
రాష్ట్ర మంత్రులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాగతం - సుస్వాగతం...
ఆహ్వానించువారు
శ్రీమతి గుత్తా పావని,
డా॥ గుత్తా రవీంద్ర,
M.B.B.S., M.D., (GM)
డా॥ కాకాని విహాసిత,
M.B.B.S., M.S., (OBG),
డా॥ మద్దినేని మోహన్‌క్రిష్ణ,
M.B.B.S., M.S. (Ortho),
Pavani Hospital

లీడర్

మైనాస్వామి

'సర్దార్ పాపారాయుడు' సినిమాను 1980 అక్టోబర్‌లో హైదరాబాద్‌లో చూశాను. అప్పుడు నా వయస్సు 18 యేండ్లు. 'పాపారాయుడు' పాత్ర నన్ను కదిలించివేసింది. అటువంటి హీరోతో మాట్లాడే అవకాశం దొరుకుతుందా అని ఆలోచించాను. ఆ సినిమా దర్శకున్ని కలవగలనా అని అనుకున్నాను. తర్వాత వచ్చిన బొబ్బిలి పులి సినిమాను బెంగుళూరులో చూశాను. అప్పుడు డిగ్రీ చదువుతున్నా. మళ్ళీ అదే ఆలోచన. హీరో పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు, దర్శకుడు దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణ రావులను కలుసుకొనేది ఎప్పుడని నాలో నేను ప్రశ్నించుకొన్నా. ఆంధ్రప్రభ రూపంలో 1985 అక్టోబర్‌లో ఎన్టీఆర్‌ను కలిసే అవకాశం దక్కింది. ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా దాసరి నారాయణరావును 1987లో తిరుపతిలో కలిశాను.

ఎన్టీఆర్‌లోని నాయకత్వ లక్షణాలు నన్ను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఇంటింటికీ తిరిగి పాలు పోసిన వ్యక్తి ఒక మహానటుడై, తర్వాత ప్రాంతీయ పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి అయ్యారు. అటువంటి మహోన్నత మూర్తితో ఎదురెదురుగా కూర్చొని మాట్లాడడం.. నా జీవితంలో మరువలేని సంఘటన. లీడర్ అంటే ఎన్టీఆర్. కుటుంబాలకు కుటుంబాలే పదవులను అనుభవిస్తూ నయాయాయకులుగా కొందరు చెలామణి అవుతున్నారు.

సమకాలీన రాజకీయ పరిస్థితులు, ప్రజల స్థితిగతులు, తెలుగువారి ఆత్మగౌరవం ఆయనను చిత్రసీమ నుంచి రాజకీయ రంగంవైపు పయనించేలా చేశాయి. 30 యేండ్లకు పైగా తెలుగు సినీ ప్రపంచంలో మకుటంలేని మహారాజుగా వెలిగారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో జాతీయ స్థాయికి ఎదిగారు 'పద్మశ్రీ' డాక్టర్ నందమూరి తారక రామారావు. తెలుగు వారికి, తెలుగు భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చారు ఎన్టీఆర్. ఒక ప్రాంతీయ పార్టీ ద్వారా దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన నేత ఆయన. చదువుకొన్న వారికి, సచ్ఛీలురకు, బడుగువర్గాల వారికి సమున్నత స్థాయిలో రాజకీయ అవకాశాలు కల్పించారు.

మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి 1983 వరకు ఏ రాష్ట్ర శాసనసభలోనూ ఉన్నత చదువులు చదివినవారు ఎక్కువమంది సభ్యులుగా లేరు. ఒక్క రాష్ట్ర శాసనసభలోనే ఒకేసారి 170 మందికి పైగా చదువరులు ప్రవేశించారు.

1982 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోసం డా. రామారావు ఎంపికచేసిన అభ్యర్థులను చూసి కాంగ్రెస్ నాయకులు నవ్వుకోగా, సొంతపార్టీ వారు విస్తుపోయారు. 125 మంది డిగ్రీ, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 47 మంది లా డిగ్రీ, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీరింగ్ చదివినవారికి తెలుగుదేశం అధినేత నాటి ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఇచ్చారు. మహిళలకు మంచి ప్రాధాన్యత ఇచ్చారు.

ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చాలా వేగంగా నిర్ణయాలు తీసుకొనేవారు. తాను తీసుకోవలసిన నిర్ణయం, చేయవలసిన పనిని చాలా వేగంగా చేసేవారు. సమకాలీన ముఖ్యమంత్రుల్లో ఎవరూ కూడా ఆ విధంగా సాహసం చేయలేదు. "సమాజమే దేవాలయం - పేదలే నా దేవుళ్ళు. వారికి కనీస సౌకర్యాలు సమకూర్చడం నా ప్రథమ కర్తవ్యం" అంటూ పేదల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలుచేసిన నాయకుడు రామారావు. ***1996లో పార్లమెంట్ మధ్యంతర ఎన్నికల రణానికి శంఖం పూరించి, యుద్ధభూమి లోకి వెళ్ళకముందే స్వర్గ సింహాసనాన్ని అధిష్ఠించిన మహానాయకుడు డా. నందమూరి తారకరామారావు.*** ఆంధ్రుల అన్నగా కీర్తి తెచ్చు కొన్నారు. అణగారిన వర్గాలను ఎన్టీఆర్ ఎంతగా ఆదరించారనడానికి పాలెగార్ లింగరాజు రాజకీయ ప్రస్థానం మంచి ఉదాహరణ. అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతానికి చెందిన లింగరాజు (బి.సి.) అత్యంత సామాన్యుడు. ఎన్టీఆర్ మీద అభిమానంతో పార్టీలో చేరి, చురుగ్గా వ్యవహరించారు. కాకలు తీరిన యోధులు అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్ష పదవి కోసం పోటీపడగా, అందరినీ కాదని 1985లో లింగరాజును అధ్యక్షున్ని చేశారు రామారావు. 1987లో లింగరాజు జిల్లా పరిషత్ అధ్యక్షుడయ్యారు. మరో సామాన్యుడు ఎస్. రామచంద్రారెడ్డి (బి.సి.)ని మంత్రిని చేసి అనంతపురం జిల్లా రాజకీయాలను మలుపు తిప్పారు. తర్వాత కొన్నాళ్ళకు పార్టీ అధికారంలో లేనప్పుడు జొన్నా సూర్య నారాయణ (బి.సి.) జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టారు. 2001 సంవత్సరంలో జొన్నా జిల్లా పరిషత్ ఛైర్మన్ అయ్యారు. అంతకుముందు బి.కె.పార్థసారధి (బి.సి.) జెడ్పి ఛైర్మన్‌గా పనిచేశారు. కర్నూలు జిల్లాలో కె.ఇ.క్రిష్ణమూర్తి (బి.సి.), ఎన్.ఎం.డి. ఫారూఖ్,

ఆంధ్రప్రభ

ఎడిటర్ : పొత్తూరి వెంకటేశ్వరరావు

సంపుటి: 51 సంచిక 24 బెంగుళూరు శుక్రవారం 1986 జనవరి 24

క్రాంతి పథ నిర్మాత కార్మిక రాయుడు


Simultaneously published from Bangalore, Vijayawada, Hyderabad and Visianagaram.

ఆంధ్రప్రభ

ఎడిటర్ : పొత్తూరి వెంకటేశ్వరరావు

బెంగుళూరు శనివారం 1986 జనవరి 25 8 పేజీలు 70 పైసలు

ANDHRA PRABHA - BANGALORE

కడప జిల్లాకు చెందిన రత్న సభాపతి, సి.రామచంద్ర య్యలను మంత్రులను చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన బస్ కండక్టర్ బగ్గిడి గోపాల్ (బి.సి.), తిరుపతికి చెందిన వైద్యులు డాక్టర్ కత్తుల శ్యామల(బలిజ)లను శాసనసభ్యులను చేశారు. అదేవిధంగా అనంతపురం, చిత్తూరు, తిరుపతి రాజంపేట స్థానాలను రామారావు ఒక సామాజిక వర్గానికి రిజర్వు చేశారు.

కాగా, ఎన్టీఆర్‌ను జర్నలిస్ట్ హోదాలోను, వ్యక్తిగతం గాను పలుసార్లు కలిశాను. 1980 అక్టోబర్‌లో 'సర్దార్ పాపారాయుడు' సినిమా చూసిన ప్పుడు "హీరో ఎన్టీఆర్‌తో మాట్లాడే అవకాశం జీవితంలో లభిస్తుందా" అని ఆలోచించాను. 1985 అక్టోబర్‌లో అనంతపురం జిల్లా హిందూపురం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో కలుసుకొన్నాను. ఫోటోలు తీశాను. ఆయనతో మాట్లాడడం అదే తొలిసారి. (1985 మార్చి నుంచి 1996 వరకు రామారావు హిందూపురం ఎమ్మెల్యేగా కొనసాగారు). గోరంట్ల ఆంధ్రప్రభ విలేఖరిగా వున్న నేను కెమెరా భుజానికి తగిలించుకొని అనంతపురం జిల్లా అంతా తిరుగుతూ ప్రజాసమస్యలపై ఎన్నో సచిత్ర వ్యాసాలు రాశాను. జర్నలిస్ట్‌గా మంచి గుర్తింపు పొందాను.

1986 జనవరి 24 పొద్దున్నే ఆంధ్రప్రభలో తన ఫోటోలను చూసిన ఎన్టీఆర్ ఎంతో ఆనందించారు. వెంటనే అనంతపురం డి.పి.ఆర్.ఓ. అశ్వర్థనారాయ ణ శెట్టిని అభినందించారు. 1986 జనవరి 23న ముఖ్యమంత్రి రామారావు తన సొంత నియోజకవర్గ మైన హిందూపురంలో 'తెలుగు గ్రామీణ క్రాంతి పథం'ను ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమాల ఫోటోలు తీసి రాత్రి 8 గంటలకు ఆంధ్రప్రభ ఎడిషన్ కేంద్రం బెంగుళూరు చేరాను. ***ఆంధ్రప్రభలో తప్ప మరే తెలుగు దినపత్రికలోను ముఖ్యమంత్రి కార్యక్రమాల ఫోటోలు రాలేదు. ఆంధ్రప్రభ టైటిల్ కిందే బ్యానర్ న్యూస్‌లో ఎన్టీఆర్ పలు భంగిమల ఫోటోలు పెట్టారు. ఫోటోలు: మైనాస్వామి అని వుంది.***

అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి ఎక్కడికి వచ్చినా నేను వెళ్ళి ఫోటోలు తీసి మరునాడే ఆంధ్రప్రభలో వచ్చేటట్టు చేసేవాన్ని. రాయలసీమ దేవాలయాలు-చారిత్రక, పర్యాటక ప్రదేశాలపై నేను రాసిన 'రాయలసీమ అపూర్వ కళాఖండాలు' పుస్తకాన్ని 1994లో రామారావుకు హైదరాబాద్‌లో ఇచ్చాను. పుస్తకాన్ని తిరగేసి 'రాయలసీమ... రతనాలసీమ. సిరులు పొంగి పొరలిన సీమ. మంచి కృషిచేశారు బ్రదర్' అని అభినందించారు. 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్ చార్జీలు పెంచినందుకు నిరసనగా తిరుపతి ఆర్టీసీ బస్టాండు ఎదుట ప్రతిపక్ష నేత ఎన్టీఆర్ ధర్నా నిర్వహించారు. సాయంత్రం హైదరాబాద్‌కు వెళ్ళడానికి రైల్వేస్టేషన్ చేరుకొన్నారు. ప్రయాణికుల హాల్‌లో ఆయన కూర్చొన్నారు. చంద్రబాబు నాయుడుతో పాటు మ రికొందరు హాల్ బయటే ఏదో మాట్లాడు కొంటున్నారు. నేను, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రవికుమార్ లోపలి కెళ్ళాం. అంతలో జనత రిపోర్టర్ గోపాలరెడ్డి, ఈనాడు ప్రతినిధి రవి తదితరులు వచ్చారు. ఎన్టీఆర్‌తో మాట్లాడడానికి ఎవరూ సాహసించలేదు. అంతలో నేను "సర్.. ప్రెస్ వాళ్ళంతా వచ్చారు" అని అన్నాను. ఆయన అటూ ఇటూ చూశారు. ప్రయాణికుల హాల్‌లో కూర్చోడానికి కుర్చీలు లేవు. దానితో ఎన్టీఆర్ లేచి నిలబడి "చెప్పండి బ్రదర్" అన్నారు. "మీరు కూర్చోండి సార్..." అన్నా ఆయన వినిపించుకోకుండా హాల్‌లో నుంచి బయటకు వచ్చి ప్లాట్‌ఫామ్-1పై నిలబడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ***తిరుపతి రైల్వేప్లాట్ ఫామ్ మీద ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టిన మాజీ ముఖ్యమంత్రి లేదా ప్రతిపక్ష నేతను ఎన్టీఆర్ మినహా నేనెవరినీ చూడలేదు.***

1994 మార్చి 14. సమయం ఉదయం 6.50 గంటలు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లోని ఎన్టీఆర్ ఇంటికి వెళ్ళాను. 7 నుంచి 7.15 వరకు ఎన్టీఆర్ నాకు సమయం కేటాయిం చారు. సరిగ్గా 7 గంటలకు గంట మోగింది. ఎన్టీఆర్ వున్న గదిలోకి వెళ్ళాను. "సుప్రభాతం" (రాజకీయ వారపత్రిక) తాజా సంచిక చేతిలో పెట్టాను. అందులో "ఎన్టీఆర్ ఎన్నికల పర్యటనకు నాంది" అని మార్చి 2, 3 తేదీల్లో హిందూపురంలో జరిగిన సభ-పర్యటనలను దృష్టిలో వుంచుకొని ప్రత్యేక వ్యాసం రాశాను. అది చూసిన రామారావు "థాంక్యూ" అని నవ్వుతూ అన్నారు. "మీతో ప్రత్యేక ఇంటర్వ్యూ చేయాలి... సర్" అన్నాను. "ఇంటర్వ్యూ లు ఎప్పుడూ వుండేవే. రాయలసీమ సంగతులు చెప్పండి" అని "అన్న" అడిగేసరికి నాకు ఏమీ పాలుపోలేదు. సీమ సంగతులు అంటే పార్టీ స్థితిగతులపై ప్రతి జిల్లా అందులో కొన్ని ముఖ్యమైన నియోజకవర్గాల్లో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంతకుముందు ఎన్టీఆర్ వద్ద లబ్ధిపొందిన వారు పార్టీకి వుపయోగపడ్డారా అనే విషయాలను వివరించాను. నేను చెప్పిన విషయాలు చాలా ఆసక్తిగా వింటున్నారు. మధ్యలో ఎన్టీఆర్ రాజకీయ కార్యదర్శి రతన్‌బాబు వచ్చి "సర్ ఫలానా వాళ్ళు వెయిట్ చేస్తున్నారు" అని కొన్ని పేర్లు చెప్పారు. "వారిని వేచి వుండమని చెప్పండి" అని రతన్‌బాబుతో అంటూ "మీరు చెప్పండి బ్రదర్" అని గడ్డం కింద చేయి పెట్టుకొని నవ్వారు. కడప జిల్లా గురించి ప్రస్తావించాను. బి.సి.లపై చర్చ జరుగుతున్నది. మళ్ళీ రతన్‌బాబు వచ్చారు. అప్పటికే 7.30 గంటలైంది. నాకు ఇచ్చింది 15 నిమిషాలు మాత్రమే. నేను పైకి లేచాను. కూర్చో మంటూ రామారావు సైగ చేశారు. చివరగా అనంతపురం జిల్లా గోరంట్ల నియోజక వర్గం గురించి మాట్లాడాను. 7.40 గంటలకు లేచి నమస్కరించి అక్కడినుంచి నిష్క్రమించాను. ***ఎన్టీఆర్‌ను పదేపదే కలుస్తుండడంతో సుప్రభాతం అప్పటి ఇన్‌ఛార్జ్ శాంతారాం, "మైనాస్వామి టిడిపి టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నట్టుంది" అని అన్నారు.***

కాగా 1994 అక్టోబర్‌లో గోరంట్ల నియోజకవర్గ టిక్కెట్ విషయమై ఎన్టీఆర్‌తో మాట్లాడా, నాకోసం కాదు. నా మిత్రుడు పుట్టపర్తి వాసి కె.ఎ.ఎన్.మూర్తి (బి.సి.) కోసం మూర్తికే గోరంట్ల టికెట్ దాదాపు ఖాయమైంది. కొన్ని కారణాల వల్ల మూర్తికి టిక్కెట్ ఇవ్వనందున 1994 డిసెంబర్ 15న మూర్తి సెరికల్చర్ ఫెడరేషన్ కార్పొరేషన్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఆరోజు కేవలం 3 కార్పొరేషన్ల కు మాత్రమే ఛైర్మన్‌లను నియమించగా అందులో మూర్తి ఒకరు. నిజానికి నన్నే గోరంట్లకు పార్టీ టికెట్ అడగమని పలువురు మిత్రులు ప్రోత్సహించారు. ***తెలుగు యువత అప్పటి నాయకుడు నరసింహపల్లి రామలింగారెడ్డి "మైనా స్వామి టికెట్ అడిగితే అన్న కాదనరు" అని అనంత పురం జిల్లా టిడిపి నాయకుల ముందు వ్యాఖ్యానించారు.*** ఎన్టీఆర్, చంద్రబాబుతో సహా పలువురు రాష్ట్ర నాయకులతో నాకు సన్నిహిత సంబంధాలుండేవి. ***గోరంట్ల నియోజక వర్గం అప్పటి ఎన్నికల ఖర్చు 2 లక్షలు మాత్రమే. అంతకుముందు ఎన్నికల ఖర్చు వేలల్లోనే వుండేది.*** ఎన్టీఆర్‌తో టిక్కెట్ అడగక పోవడం నేను చేసిన పెద్దపొరపాటు. అత్యంత క్రమశిక్షణ కలిగి, అత్యున్నత విలువలను పాటిం చడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమయ్యింది. అటువంటి రామారావు వెంట చట్టసభలోకి వెళ్ళలేకపోవడం రాజకీయంగా పెద్ద వైఫల్యమే. ఎన్టీఆర్ వద్ద నాకు లభిస్తున్న ప్రాధాన్యతను గమనించిన కొందరు నాయకులు నా చుట్టూ తిరిగారు. కానీ నెనెప్పుడూ నా పరిధి దాటలేదు. ***లీడర్ అంటే ఎన్టీఆర్.***

आन्ध्रा बैंक
Andhra Bank
Where India Banks
GO CASHLESS !
USE OUR TECH PRODUCTS
Andhra Bank
ONE
Unified Payments Interface
AB UPI MOBILE APP
Andhra Bank
Dial
*99*59#
USSD
Andhra Bank
mPAY
mPAY
Andhra Bank
PLATINUM
RuPay DEBIT CARD
6078 6078 7900 6078
06/16 12/22
AB DEBIT CARD
RuPay
DEBIT
DEBIT CARDS
Andhra Bank
OnlineBanking
www.onlineandhrabank.net.in
INTERNET BANKING
PoS /
Micro ATM Machine
VISA
Signature
CREDIT CARDS
SPEED PAY
SPEED PAY
CHILLR
Safe • Secure • Convenient
Toll Free Number : 1800 425 1515
www.andhrabank.in
Do not share your Internet Banking details, such as, User ID/Password or
your Credit/Debit Card Number/CVV/OTP with anyone - either over Phone or through e-mail.

(4వ పేజీ తరువాయి)

కనిపిస్తారు. మహా శివరాత్రి సందర్భంగా జరిగే తొమ్మిది రోజుల జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు. ఎంతో దూరం నుంచి వచ్చిన వీరశైవ సంప్రదాయ సేవకులైన మైలార భటులు కొన్ని రోజుల పాటు ఆడుతూ పాడుతూ మైమరచిపోతారు. ఆ అద్భుత దృశ్యాలను చూసి శివారాధకులు భక్తి సాగరంలో మునిగి తేలుతారు. ఐనవోలు మైలారు మల్లన్న జాతర సంక్రాంతి పండుగ నాడు మొదలై ఉగాదితో ముగుస్తుంది. ఎక్కడ చూసినా శివభక్తులు ఆడుతూ పాడుతూ కనిపిస్తారు. ఐనవోలు, గట్టు మైలారం జాతరలు గొప్ప భక్తి - సాంస్కృతిక ఉత్సవాలు. కొమురవెల్లి, బీదర్ తదితర ప్రదేశాల్లో మైలారు మల్లన్న ఆలయాలున్నాయి.

గొరవయ్యలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాల్లో, తెలంగాణాలో, కర్నాటకలో కనిపిస్తారు. పండుగలు, జాతరలప్పుడు మాత్రమే ప్రదర్శనలిస్తారు. వేషంతో వెళ్ళి మైలార దేవున్ని దర్శిస్తారు. అయితే ***కాకతీయ సామ్రాజ్యంలో ప్రఖ్యాత కవిగా వెలుగొందిన పాల్కురికి సోమనాథుడు (క్రీ.శ. 1160 - 1240) మైలార భటులు వీరశైవ సంప్రదాయాన్ని పాటించే సేవకులని 'పండితారాధ్య చరిత్ర' కావ్యంలో పేర్కొన్నాడు.*** శైవభక్తిలో వీరశైవ సిద్ధాంతం చాలా ముఖ్యమైనదని, వీరశైవం విశిష్టతను 'కామికాగమం' ఉత్తర భాగంలో వివరించారని పాల్కురికి కవి రాశాడు. ***మైలారు, మైలారం, మైలారు భటులు అనే ఇంటిపేరు గల వారు కాకతీయ రాజుల వద్ద సలహాదారులుగా పనిచేశారని సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో చెప్పాడు.***



హడగలి మైలార లింగేశ్వరుని సన్నిధి

కర్నాటకకు చెందిన సంఘసంస్కర్త బసవన్న వీరశైవ మతారాధకుడు. 12వ శతాబ్దంలో వీరశైవం సమాజంపై తీవ్ర ప్రభావం చూపింది. కర్నాటకలోని బసవ కల్యాణలో శివ దీక్ష చేపట్టిన అక్కమ్మ, అక్క మాతగా, అక్క మహాదేవిగా కీర్తిపొందింది. సమాజాన్ని జాగృతం చేయడం కోసం పలు రచనలు చేసింది. శ్రీశైల మల్లికార్జున స్వామిని తన భర్తగా ప్రకటించింది. దిగంబరంగా తిరిగింది. క్రిష్ణానదికి ఉత్తరం వైపున గల గుహల్లో నివసించి శివైక్యం చెందింది. శ్రీశైలం డ్యామ్ వెనుక భాగంలో బోట్ ద్వారా అక్క మహాదేవి గుహలను చూడవచ్చు. ఆ విధంగా వీరశైవ సిద్ధాంతానికి సజీవ రూపం ఇవ్వడానికి ఎంతో మంది ఆధ్యాత్మిక వేత్తలు, యోగులు, కృషి చేశారు. వీరశైవ సేవకులే మైలారు భటులు వ్యవహారికంలో గొరవయ్యలు అని అంటున్నారు.

ప్రదర్శన: తమ మొక్కుబడులు చెల్లించుకోవడం కోసం కొందరు శివభక్తులు గొరవయ్యల శివపూజా నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. పెండ్లి, పుట్టిన వెంట్రుకలు తీయడం వంటి శుభ సందర్భాల్లో మైలార భటులకు పాలు పోసే కార్యక్రమం నిర్వహిస్తారు. నలుగురు నుంచి ఆరు మంది గొరవయ్యలు పూజలో పాల్గొంటారు. తొలుత కలశాన్ని పూజిస్తారు. ఒక పెద్ద గిన్నె (దొన్నె) లో పాలు పోసి వుంచుతారు. ఢమరుకాన్ని వాయిస్తూ పిల్లనగ్రోవి వూదుతూ, ఎగురుతూ ప్రదర్శన ప్రాంతమంతా కలియ తిరుగుతారు. ***గొరవయ్యలు తమలో తాము కుక్కల్లా కాట్లాడుతూ ప్రదర్శన చూస్తున్న భక్తుల మధ్యలోకి కూడా వస్తారు. ఒక్కోసారి పెద్దలు కూడా భయపడతారు. పిల్లలు అక్కడి నుంచి పారిపోతారు.*** దొన్నెలోని పాలను నాలుకతోనే తాగుతారు. పాలుపోసే పూజను కొన్ని ప్రదేశాల్లో ఒగ్గసేవ అని అంటారు. వేషధారణ కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుంటుంది.

కాగా ప్రభుత్వ సాయంతో కర్నాటకలో కొన్ని చోట్ల ప్రత్యేకంగా గొరవయ్యల నాట్య ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. దాని 'గొరవ డోలు కుణిత' అంటారు. అందులో పూజ, పాటలు పాడడం వుండదు. కేవలం నాట్య ప్రదర్శన మాత్రమే జరుగుతుంది. గొరవడోలు కుణిత నాట్యం చూపరులను వుర్రూతలూగిస్తుంది. వీరశైవ తత్వానికి చెందిన గొరవయ్యల భక్తి కళారూపాలను కాపాడుకోవాలి. ఆ కళాకారుల బృందాలకు ఆర్థిక సాయం అందించాలి.

ప్రాచీన ఆలయాలు

• 'ఉదయగిరి'

ప్రకాశం జిల్లాలోని ప్రాచీన క్షేత్రాలలో త్రిపురాంతకం ఆలయాలు ప్రముఖమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటయిన శ్రీశైలక్షేత్రానికి నలుదిక్కులా నాలుగు ప్రముఖ క్షేత్రాలున్నాయి. తూర్పువైపున త్రిపురాంతకం.దక్షిణాన సిద్ధవటం , పడమర అలంపురం, ఉత్తరాన ఉమామహేశ్వరం నెలకొని వున్నాయి. వీటిలో ప్రముఖమైనది తూర్పువాకిలిగా చెప్పబడే త్రిపురాంతక క్షేత్రం. త్రిపురాంతకం పౌరాణికకాలం నుంచే ప్రసిద్ధిపొందింది. చారిత్రకంగానూ ప్రాధాన్యమైనది.

త్రిపురారి

శివుడికి త్రిపురారి, త్రిపురాంతకుడనే పేరు రావటం వెనుక కథ వుంది. వాస్తు బ్రహ్మ మయుడు ఆకాశంలో తేలుతూ వైహాయనం చేయగల మూడు పురాలను (పట్టణాలు) నిర్మించి వాటిని ముగ్గురు రాక్షసులకు ఇచ్చాడట. వారు ఆ పురాలను పరిపాలిస్తూ విశ్వమంతా విహరించే వారట. అలా విహరిస్తూ దేవతలు, మానవులను వేధించేవారట. వారి ఆగడాలను అరికట్టే నాథుడే లేని పరిస్థితుల్లో శంకరుడే తన బాణంతో ఆ రాక్షసులు ముగ్గురినీ వారి పురాలను కూల్చాడట. అలా శివుడు త్రిపురాంతకుడయ్యాడు.

ఆలయాలు

త్రిపురాంతకంలో రెండు ప్రధాన ఆలయాలున్నాయి. త్రిపురాంతకం గ్రామం నుండి పడమరగా యర్రగొండపాలెం వెళ్ళే దారిలో 2కి.మీ. దూరంలో తిపురాంతకేశ్వర స్వామి ఆలయం, అక్కడ నుండి 1 కి.మీ. దూరంలో బాలాత్రిపుర సుందరీ దేవి ఆలయం వున్నాయి.

త్రిపురాంతకేశ్వరాలయం

కుమారగిరి అని పిలువబడే చిన్న కొండపై త్రిపురాంతకేశ్వరాయలం నెలకొని వుంది. కుమారస్వామి, పార్వతి పరమేశ్వరులను గూర్చి తపస్సు చేసిన కొండ కాబట్టి కుమారగిరి అని పేరు వచ్చిందట.

ఆంధ్రదేశంలో శ్రీచక్రంపై ప్రతిష్ఠించబడ్డ ఏకైక ఆలయం త్రిపురాంతకేశ్వరాలయం. త్రిపురారి ఇక్కడ స్వయంభువుగా పంచముఖ లింగ రూపంలో వెలిశాడని భక్తుల విశ్వాసం. పంచముఖ లింగం మేరుచక్ర, భూచక్ర, పాతాళ చక్ర పీఠాలతో విశిష్టమైన వాస్తురీతిలో ప్రతిష్ఠాపన చేయబడింది. అభిషేక ప్రియుడైన శివునికి జలాభిషేకం చేసేటప్పుడు అన్నింటికన్నా పై నుండే మేరు చక్రం మధ్యగల జలలింగంపై నుండి నీరు భూచక్ర పీఠం మీదుగా క్రిందకు జారి పాతాళ చక్రం మధ్య వున్న రసలింగం పై పడుతుంది. ఇది ఒక అద్భుత దృశ్యంగా భక్తులు భావిస్తారు. పీఠ త్రయ మనబడు గుణవాస్తు శిల్పంతో ఈ నిర్మాణం జరిపారు.

ప్రధానాలయానికి ఆగ్నేయంగా నగరేశ్వర స్వామి, దక్షిణంగా అపరాధేశ్వర స్వామి నైరుతి దిశలో అగస్త్య మహర్షి నిర్మితో 'బిలం' వుంది. ప్రస్తుతం ఇది పూడుకుపోయి వాడుకలో లేదు. పడమర దిశలో చెన్నకేశవ స్వామి ఆలయం, సిద్ధ విఘ్నేశ్వరాలయం, వాయవ్యంగా సంతాన రామలింగేశ్వరాలయాలున్నాయి. వృశ్చికాల మల్లేశ్వరుడు, కాలభైరవేశ్వరాలయాలు, పంచ లింగాలు, పాపనాశనం, దక్షిణామూర్తికీ ఆలయాలు న్నాయి. ఆలయ ప్రాంగణంలో 250 దాకా శాసనాలుండటం ఈ క్షేత్ర చారిత్రక ప్రాధాన్యతను తెలుపుతున్నాయి. చాళుక్యులు, తెలుగు చోళులు కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర చక్రవర్తులు ఈ శాసనాలు వేయించారు. ఒకప్పుడు నాలుగు వైపులా రాజగోపురాలుండేవి. శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించిన తూర్పు వైపు రాజగోపురం

మాత్రమే ప్రస్తుతం మిగిలి వుంది.

బాలాత్రిపుర సుందరి గుడి: కుమారగిరి పర్వతం క్రింది భాగాన తటాకం మధ్యలో బాలా త్రిపుర

సుందరి ఆలయం వుంది. చెరువు నిండినపుడు ఆలయాన్ని మూస్తారు. ఇక్కడ పార్వతీ దేవిని కోరిన కోర్కెలు తీర్చే సిద్ధేశ్వరీ దేవిగా కొలుస్తారు. ఆలయానికి ముందు భాగంలో సింహవాహనం, బలిపీఠం వున్నాయి. రాతితో చేసిన బలిపీఠంపై ఏదేని జంతువు మెడను వుంచి బలిచేసేవారట. ముస్లిమ్ పాలకుల దండయాత్రల్లో దేవాలయంతో పాటు అమ్మవారి మూలవిరాట్టునూ ధ్వంసం చేశారు. పిదప ఆలయంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని పున: ప్రతిష్ఠ చేశారు.

బాలాత్రిపుర సుందరి ఆలయం వద్ద కదంబవనం విశిష్టమైనది. ఒక్క కాశిలోనే ఇలాంటి వనం వుంది. అందుకే ఆమెను కదంబవనవాసిని అని పిలుస్తారు. ఆలయంలో శ్రీచక్రం అమ్మవారి పాదుకలు వున్నాయి. ఈ ఆలయం వద్దే జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు లలితా సహస్ర నామాన్ని రచించారని ఐతిహ్యం. ప్రాచీన కాలంలో ఇక్కడొక శైవ వేద వాఙ్మయ విద్యా కేంద్రం, గోళకీ మఠం



కూడా వుండేదట. మహాశివరాత్రి పర్వదినాల్లో, దసరా ఉత్సవాల్లో, కార్తీక మాసంలో విశేషంగా భక్తులు ఈ క్షేత్రాన్ని దర్శిస్తారు. ప్రస్తుతం శ్రీశైలం దేవస్థానం వారు త్రిపురాంతకం దేవాలయాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు. త్రిపురాంతకం దేవాలయాల్లో చాలా శాసనాలు ఎండా వానకు తడిసి క్రమేపి రూపుమాసి పోతున్నాయి. శాసనాలను సంరక్షించడానికి, శిల్పాలను కాపాడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మ్యూజియంను ఏర్పాటు చేయాలని చరిత్ర పరిశోధకులు కోరుతున్నారు.

JP డెంటల్ హాస్పిటల్

208బి, దొడ్డాపురం వీధి, రెడ్డి & రెడ్డి కాలని మెయిన్ రోడ్డు, వినాయక స్వామి గుడి ఎదురుగా, **తిరుపతి** - 517 501. ఫోన్ : 0877-2252526, 3299077

రోటరీ ఎండోడాంటిక్స్ : ఒకే సిట్టింగ్‌లో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్

- ❖ 24 గంటలలో Imported Fixed Ceramic మరియు Zinconium పళ్ళు అమర్చుటకు ప్రత్యేక విభాగం
- ❖ పళ్ళ మధ్య ఖాళీలు, విరిగిన పళ్ళకు కాంపోజిట్ (Composite) పంటి రంగు గల Materialచే చికిత్స చేయబడును.
- ❖ కదిలిన పళ్ళకు మరియు పంటి మధ్య సందులకు Bone Grafting, Bone Synthesis & GTR Membrane (Guided Tissue Regenaration) ద్వారా పన్నును శాశ్వతముగా గట్టిపరచటం.
- ❖ Dental Bio Lasers & Bleaching ద్వారా, పన్ను మరియు చిగుళ్ళపైన మచ్చలకు శాశ్వత పరిష్కారము

డాక్టర్ జయప్రసాద్ G.S.V., B.D.S.

దాసుడైన నాయకుడు

• దేసు వెంకట సుబ్బారావు

పురందర దాసు (1484 - 1564) ప్రప్రథమ కర్ణాటక సంగీత విద్వాంసులు, వాగ్గేయకారుడు, మరియు కర్ణాటక సంగీత పితామహులు. ఇతడు రచించిన కీర్తనలు ఎక్కువగా కన్నడంలో, కొన్ని సంస్కృతంలో ఉన్నాయి. అన్ని కీర్తనలు విష్ణుమూర్తికి అంకితమిస్తూ 'పురందర విఠలా' తోనే అంతం చేశాడు. వేలాది కీర్తనలు రచించాడు. అయితే అందులో ఒక వెయ్యి మాత్రమే మనకు లభించాయి. వీనిలో ఇంచుమించు 225 బహుళ ప్రాచుర్యం పొందినవి అచ్చువేశారు. ఇంచుమించు 100 కీర్తనలు ఇంగ్లీషులో అచ్చువేశారు. ప్రతి కీర్తన భాషాపరంగా, సంగీతపరంగా అత్యంత విలువలు కలవిగా ప్రశంసించబడ్డాయి.

పురందర దాసు క్రీ.శ. 1484లో జన్మించాడు. ఇతని తండ్రి వరదప్ప నాయక ప్రముఖ వడ్డీ వ్యాపారి. తల్లి దండ్రులు వేంకటేశ్వరుని భక్తులగుట చేత పురందరునికి శ్రీనివాస నాయక అని నామకరణం చేశారు. శ్రీనివాసుడు బాల్యంలో సంస్కృతం, కన్నడం చదువుకొన్నాడు. తరువాత సరస్వతీ బాయినిచ్చి పెండ్లి చేశారు. తండ్రి చనిపోయిన తరువాత అతని అడుగుజాడలలో వ్యాపారం చేస్తూ లక్షలకు లక్షలు గడించాడు. మిక్కిలి ధనవంతునిగా గణనకెక్కాడు. పిసినారిగా కూడా ప్రసిద్ధిగాంచాడు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే జ్ఞానోదయం కలిగించాడు. పిదప తన సర్వస్వం పేదలకు పంచిపెట్టి, కట్టుబట్టలతో విద్యానగరం (విజయనగరం) చేరాడు. వ్యాసరాయలను ఆశ్రయించాడు. నాటి నుండి శ్రీనివాసులు పురందర దాసుగా మారాడు. దేశం నలుమూలలా హరినామ సంకీర్తనం చేస్తూ తిరిగాడు. సాధారణ భక్తి భావం మొదలుకొని, కీలకమైన తత్త్వబోధ ఆయన కీర్తనలలో కనిపిస్తాయి.

వ్యర్థ వల్లవే జన్మ వ్యర్ధ వల్లవే ।
భక్తియింద హరియనామ నిత్య స్మరిసదవన జన్మ ॥ వ్యర్ద వల్లవె॥
హరియ సేవె మాడదవన । హరియగుణగళెణసదవన
హరియ కొండాడద । హరిదాస నాగదవన జన్మ ॥ వ్యర్ద వల్లవె॥

(వ్యర్థమే కదా జన్మ వ్యర్థమే కదా ! భక్తితో నిత్యము హరినామస్మరణ చేయనివాని జన్మ వ్యర్థమే కదా! అంటూ హరిసేవ చేయనివాని, హరి గుణములను కీర్తించనివాని, శ్రీహరిని కీర్తించనివాని, హరిదాసుకానివాని, దాసులవలె పాడని వాని, ఆడనివాని, హరిదాసుల కీర్తించని వాని, హరిదాసుడు కానివాని జమ్మ వ్యర్థమే కదా! ఒక్క శంఖం నిండా నీళ్ళు తెచ్చి భక్తితో ఆ శ్రీహరికి అర్పించినా ఆ హరి ప్రేమతో స్వీకరిస్తాడు. అదీ చేయనివాని జన్మ వ్యర్థమే కదా. అంటూ ఆ హరిని నిరంతరం ధ్యానించాలన్న తన తపనను వ్యక్తీకరిస్తున్నారు శ్రీ పురందరదాసు ఈ కీర్తనలో.)

భారతీయ సంగీత సామ్రాజ్యంలో కర్ణాటక సంగీతానికి ఉన్న ప్రముఖ స్థానాన్ని ఎవరూ మర్చిపోరు. దక్షిణభారత సంగీతమైన ఈ కర్ణాటక సంగీతానికి ఆది గురువు పురందరదాసు. అందుకే వీరిని కర్ణాటక సంగీత పితామహ అని కీర్తించారు.

భక్తి సంగీతం, లక్షణ సంగీతం అని రెండు విధాలు. వీటిలో భక్తి సంగీతాన్ని దేవరనామాలుగా, దాసరు పదాలుగా వర్ణించారు. వీటిలో భక్తి సంగీతం ద్వారా భగవంతుడిని కీర్తించారు. ఈ కర్ణాటక సంగీతం స్వరావళి, అలంకారాలు, గీతాలుగా విభజించారు. కృతులకు మూలకర్త పురందరదాసు. ఈ సంప్రదాయాన్ని అనుసరించిన వారిలో త్యాగరాజు ముఖ్యులు.

17వ శతాబ్దానికి చెందిన వేంకటమఖి 72 మేళకర్తలుగా సంగీతాన్ని విభజించి అందులోనుండి వేలాది రాగాలను సృష్టించారు. ఈ సంప్రదాయాన్ని అనుసరించి త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి అనేక కీర్తనలను స్వరబద్ధం చేసారు. నారద మహర్షి చెప్పినట్లు

నాహం వసామి వైకుంఠే, న యోగి హృదయేనవ
మద్భక్తా యత్ర గాయంతి, తత్ర తిష్ఠామి నారద..

అంటే నేను వైకుంఠంలోను, యోగుల హృదయాలలోను ఉండను. నా భక్తులు ఎవరైతే నన్ను గానం చేస్తుంటారో అక్కడనే ఉంటాను అని అర్థం. దాదాపు 500 సంవత్సరాలకు పూర్వం పండరీ పురానికి దగ్గరలోని వేమన్నపురి అనే పట్టణంలో వరదప్ప నాయకుడు, రత్నా భాయి అనే దంపతులు ఉండేవారు. ధనవంతులు, భక్తి తత్పరులైన ఈ దంపతులు అనేక ధార్మిక కార్యక్రమాలను నిర్వహించేవారు. వీరి పుణ్యఫలం చేత వీరికి శ్రీనివాస నాయకుడు అనే కుమారుడు జన్మించాడు. బాల్యం నుండి శ్రీనివాస నాయకునికి వ్యాపారేక్ష ఎక్కువ. ఎప్పుడూ ధనం ఎలా సంపాదించాలా అనే తపన ఎక్కువ. తన తలిదండ్రులు ఇచ్చిన ఆస్తిని ఎలా రెట్టింపు చేయాలి అనే యోచనతో తన కులవృత్తియైన వడ్డీ వ్యాపారం చేసేవాడు. దయా దాక్షిణ్యాలు మచ్చుక ఏమాత్రంలేని శ్రీనివాస నాయకుడు ధనం వ్యవహారంలో చాలా కఠినంగా ఉండేవాడు. నిరంతర భగవన్నామ ధ్యానంతో పునీతుడయ్యే నారదుడెక్కడా, ఆయన అంశతో జన్మించిన ధనాభిలాషి శ్రీనివాస నాయకుడుఎక్కడ. బ్రహ్మ మానస పుత్రుడైనా, కర్మను అనుసరించాల్సిందే కదా! యుక్త వయసురాగానే భక్తి తత్పరురాలు, సకల సద్గుణ రాశి, సాదు సత్వరణాభిలాషి అయిన సరస్వతీభాయి అనే కన్యతో వివాహం జరిపించారు. ధనాభిలాషి శ్రీనివాస నాయకుడు, ధార్మికురాలు సరస్వతీ భాయి. భగవంతుడు ఎలా జతకలిపాడో చూడండి. శ్రీనివాస నాయకుడు తన వ్యాపార దక్షతతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ అత్యంత ధనాన్ని సంపాదించాడు. ధనంతో పాటు అహంకారం కూడ తనలో పెరగసాగింది. కాలం ఎల్లవేళలా ఒకలాగా ఉండదు కదా! శ్రీనివాస నాయకుని జీవితం మొగ్గ పండై పరిపక్వత చెందే సమయం ఆసన్నమైంది.

ఒకనాడు ఒక వృద్ధుడు వేమన్నపురి పట్టణంలో రోడ్ల మీద వడ్డీవ్యాపారి శ్రీనివాస నాయకుని దుకాణం ఎక్కడ అని అడగుతూ ప్రతి దుకాణం వద్ద అడగసాగాడు. శ్రీనివాస నాయకుని గురించి తెలిసిన వారంతా, వట్టి చేతులతో వస్తున్న ఈ వృద్ధునికి శ్రీనివాస నాయకుని గురించి తెలియదేమో అతని గురించి అడుగుతున్నాడు అంటూ ఆశ్చర్య పోసాగారు. చివరికి శ్రీనివాస నాయకుని దుకాణానికి వచ్చాడు వృద్ధుడు. "అయ్యా! నేను నా కుమారునికి ఉపనయనం చేయ నిశ్చయించుకున్నాను. మీరు ఎంతో ధర్మాత్ములు, మీ తండ్రిగారు ఎంత ధర్మాత్ములో మీరు కూడ అంత ధర్మాత్ములని విన్నాను. దయచేసి నాకు 1000 బంగారు వరహాలను దానంగా ఇప్పిస్తే, నేను నా కుమారుని ఉపన యనం జరుపుకుంటాను" అని అర్థించాడు. రిక్త హస్తాలతో వచ్చి, యాచనగా 1000 బంగారు వరహాలను అడిగిన ఆ వృద్ధునిపై పట్టరాని కోపం వచ్చింది. దానికి శ్రీనివాస నాయకుడు కోపించి ఇక్కడ దాన ధర్మాలు ఏమీ చెయ్యరు. మీరు ఇంకో చోట ప్రయత్నించండి. నా వ్యాపారానికి అడ్డురా వద్దు. వెళ్ళు, వెళ్ళు అంటూ తరిమేసాడు. కాని ఆ వృద్ధుడు వదలలేదు. మళ్ళీ మళ్ళీ ప్రార్థించాడు. అయినా శ్రీనివాస నాయకుడు కరగలేదు. ఒక్క మాడ కూడ ఇవ్వను. వెళ్ళిపో అని గద్దించాడు. వృద్ధుడు ఎంతకూ కదలక పోయేసరికి మెడపట్టి బయటకు తోసాడు. కానీ ఆశ్చర్యం ఆ వృద్ధుడు చాలా బలంగా ఉన్నాడు. అయినా సరే

శ్రీనివాస నాయకుడు తన బలాన్ని అంతా ఉపయోగించి ఆ వృద్ధుడిని అవమానించి, బయటకు గెంటేసాడు. ధనమనే మాయ ఆవహిం చిన శ్రీనివాస నాయకుడు అందులోనే బలవంతంగా ఎలా ఉన్నాడో చూడండి. చివరికి చేసేది ఏమీలేక ఆ వృద్ధుడు వెళ్ళిపోయాడు.

అలా వెళ్ళిపోయిన వృద్ధుడు శ్రీనివాస నాయకుడు ఇంటికి వెళ్ళి ఆతని భార్య అయిన సరస్వతీ బాయిని కూడ తన కుమారుని ఉపనయనానికి సహాయం చేయమని మరల ఇదే విధంగా అర్థించాడు. ఆ ఇల్లాలు ఆ వృద్ధుని మాటలకు కరిగిపోయింది. కాని గృహిణి వద్ద అంత సొమ్ము ఎలా ఉంటుంది. కాని సహాయం చేయాలి ఎలా అని ఆలోచించింది. అప్పుడు అత్యంత విలువైన తన వజ్రపు ముక్కుపుడకను ఇచ్చి "ఇదిగో, ఇది అమ్మి తగిన సొమ్ము తీసుకో. దీనికి నీవు కోరినంత సొమ్ము వస్తుంది." అని చెప్పి ఆ వృద్ధుడికి వజ్రపు ముక్కుపుడకని ఇచ్చి పంపివేస్తుంది. ఆ వజ్రపు ముక్కుపుడకను తీసుకున్న ఆ వృద్ధుడు కొంత దూరం వెళ్ళి అదృశ్యమైపోయాడు. తరువాత కొంత సమయానికి శ్రీనివాస నాయకుని దుకాణానికి మరో వ్యాపారి వచ్చాడు. తనకు డబ్బు అవసరమున్నదనీ అందుకు వేరే దారిలేక తన భార్య వజ్రపు ముక్కుపుడక తెచ్చానని, దీని విలువ 3000 బంగారు వరహాలు చేస్తుంది, కాని తనకు 1000 బంగారు వరహాలు మాత్రం చాలునని నమ్మబలికాడు. వజ్రపు ముక్కుపుడకను పరిశీలించిన శ్రీనివాస నాయకుడు ఇది తను తన భార్యకు చేయించిన వజ్రపు ముక్కుపుడకలాగా ఉందని భావించాడు. ఆ వ్యాపారిని అక్కడనే కాసేపు ఉండమని, తాను ఇప్పుడే వస్తానని చెప్పి ఇంటికి వెళ్ళాడు. సమయం కాని సమయంలో వచ్చిన శ్రీనివాస నాయకుని చూచిన సరస్వతీ బాయి ఒక్కసారిగా కంగారుపడి పోయింది. అప్పుడు శ్రీనివాస నాయకుడు తన భార్యను చూచి "నీ ముక్కుపుడక తీసుకురా అని గద్దించాడు". సరస్వతీబాయికి ఏమి చేయాలో తోచలేదు. కాని నిబ్బరంగా "అది చాలా విలువైనది. అందువల్ల దానిని లోపల భద్రపరిచాను" అంటూ లోనికెళ్ళి శ్రీమన్నారాయణుని ప్రార్థించి, ఈ ఆపద నుండి తనను కాపాడమని తన నగల పెట్టెను తీసుకు వచ్చింది. ఆ నగల పెట్టెను తెరచిన శ్రీనివాస నాయకుడు కన్నులు మిరుమిట్లు కొలిపేలాగా అత్యంత ప్రకాశవంతంగా మెరిసి పోతున్న వజ్రపు ముక్కెర కనిపించింది. దానితో ఉలిక్కిపడిన శ్రీనివాస నాయకుడు ఆశ్చర్యపోయాడు. ఆతని సంభ్రమాశ్చర్యాన్ని గమనించిన సరస్వతీ బాయి ఇంతకు ముందు జరిగిన సంఘటన అంతా వివరించింది. అంతా విన్న శ్రీనివాస నాయకుడు "ఎంత పొరపాటు చేసాను. సాక్షాత్తు ఆ దేవదేవుడే తనవద్దకు వచ్చి యాచిస్తే తిరస్కరించాను. అందుకే



హంపీ లోని పురందరదాసు మండపం

తన భార్యను కటాక్షించాడు." అనుకుంటూ భార్యను తీసుకొని దుకాణం వద్దకు వచ్చాడు. కాని అక్కడ తన వద్దకు వచ్చిన వ్యాపారి లేడు. కాని తన దుకాణం మొత్తం దేదీప్యమానంగా ప్రకాశిస్తూ దివ్య సుగంథం వెదజెల్ల సాగింది. శ్రీమన్నారయణుని పాద స్పర్శను పొందిన చోట పారిజాత సౌరభం గాక ఏముంటుంది. శ్రీనివాస నాయకునకు జ్ఞానోదయం అయింది. మనసంతా ఏదో తెలియని అలజడి. ఈ ప్రపంచమంతా అంధకారంగా ఉండి, తానో జ్ఞానజ్యోతిని చూస్తున్నట్లు భావన. భౌతిక ప్రపంచం మీద విరక్తి. ఏదో తెలియని పరమానందం. ఇప్పటివరకు తాను ఊహించుకున్న సంపదమీద విరక్తి. దేనికొరకే ఆరాటం, తపన. తనలో కలిగిన భావోద్వేగానికి అడ్డుకట్ట వేయలేక పోతున్నాడు.

అనుకున్నదే తడవుగా తన సంపదనంతా ఆపన్నులకు దానం చేసాడు. సాధారణ హరిదాసులు ధరించే తుంబురను పట్టాడు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం పంచసంస్కారాలలో ఒకటైన వైష్ణవ నామాలను ధరించాడు. పుట్టు కుబేరుడు భిక్షాపాత్రను ధరించాడు. భార్యా సుతులకూ హరిదాసుల వేషధారణ చేసాడు. కళ్ళల్లో శ్రీమన్నా రాయణ దివ్యరూపాన్ని ప్రతిష్ఠింప చేసుకున్నాడు. మోములోని గర్వం మటుమాయమైపోయింది. చిద్విలాసంగా ఉన్నాడు శ్రీనివాస నాయకుడు. సంపదనంతా తృణప్రాయంగా భావించి త్యజించాడు. దైవకార్యాలను నిరాటంకంగా చేస్తున్నాడు. ఒక్కసారిగా ఇలా మారిపోయిన శ్రీనివాస నాయకుని చూచి ప్రజలంతా ఆశ్చర్య పోతున్నారు. అప్పటి కప్పుడు శ్రీనివాస నాయకుడు భగవంతునిపై సంకీర్తనలు ఆలపిస్తున్నాడు. ప్రజల్లో ఆధ్యాత్మికచింతన, ఆనందాన్ని కలుగచేస్తున్నాడు. ధనమదాంధుడైన శ్రీనివాసనాయకుడు పరమ భాగవతోత్తముడైనాడు. నారదుడే ఇలా జన్మించాడని ప్రజలు వేనోళ్ల పొగుడుతున్నారు. ఇలా తన ఆధ్యాత్మిక చింతన, ధోరణి నిరంతరాయంగా కొనసాగుతుంది. అనేక సంకీర్తనలు గానం చేస్తున్నాడు. శ్రీమన్నారాయణుని దివ్య లీలా విశేషాలను మనోవీక్షణ చేస్తు ఆనంద పరవశం చెందుతున్నాడు.

అలా నిత్యం హరి గానామృతంలో ఓలలాడుతున్న శ్రీనివాసనాయకుడు తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శించాలని

సంకల్పించి ఒకనాడు తిరుమలకు బయల్దేరాడు. తిరుమల శిఖరాలను దర్శించిన శ్రీనివాస నాయకుడు ఆ పవిత్ర గిరులను కళ్ళకద్దుకొని పాదయాత్రతో తిరుమలకు చేరుకున్నాడు. అక్కడ కొన్ని రోజులు ఉన్న తరువాత ఒకనాడు పురందరి అనే నాట్య సుందరితో పరిచయం అయింది. ఆమె ప్రతిరోజు రాత్రి శ్రీవారికి నాట్య నివేదన చేస్తుంటానని చెప్పింది. అలా నాట్య ప్రదర్శన అయిన పిదప తెల్లవారు ఝామున తిరిగి వస్తుంటానని చెప్పింది. తన నాట్యానికి ఆ శ్రీనివాసుడే వీణ వాయిస్తాడని చెప్పింది. తాను ఈ విషయం నమ్మనని చెప్పటంతో ఒకనాడు ఆమె శ్రీనివాసనాయకుని తనతో ఆలయానికి తీసుకెళ్ళి రహస్యంగా తన నాట్యాన్ని గమనించమని చెప్పింది. దానికి సమ్మతించిన శ్రీనివాస నాయకుడు రహస్యంగా ఆలయం చేరుకొని ఆమె నాట్యాన్ని గమనించసాగాడు. రోజులాగానే శ్రీనివాసుడు వచ్చి వీణనాదం ప్రారంభించగానే పురందరి నాట్యమారంభించింది. కాని ఆరోజు ఎందుకో శ్రీనివాసుడు వీణ సరిగ్గా వాయించలేక పోతున్నాడు. అన్నీ అపస్వరాలే తీగలు పలుకుతున్నాయి. భరించలేక పోతున్నాడు శ్రీనివాస నాయకుడు. వెంటనే బయటకు వచ్చి "ఏమిరాగం ఇది. ఈ అపస్వరంతో తల పగిలిపోతుంది. వీణ వాయించటం రాదా" అంటూ అరిచాడు. అదృశ్యమైపోయాడు స్వామి. వెంటనే తాను ఏమి చేసాడో తెలుసుకొని స్వామి పాదాలపై పడ్డాడు. లీలా మానుష సూత్రధారి స్వామి ఏమి చేసినా అర్థం ఉంటుంది కదా! తనను రప్పించటానికే స్వామి ఇలా చేసాడని గుర్తించాడు. చేసిన తప్పును క్షమించమని వేడుకున్నాడు. అప్పుడు స్వామి పురందరిని శ్రీనివాస నాయకునికి జ్ఞానోపదేశం చేయమని చెప్పి ఇకపై ఇతడు పురందరదాసుగా కీర్తింప బడతాడని అశరీరంగా చెప్పి ఆశీర్వదించాడు. ఈ విధంగా శ్రీనివాస నాయకుడు పురందరదాసుగా మారాడు.

సూక్ష్మ పోషకాలు వాడండి

అధిక దిగుబడులను పొందండి

జింకు, ఇనుము, మాంగనీసు, రాగి, బోరాను మరియు గంధకము వంటి సూక్ష్మ పోషకాలు కూడా మొక్క పెరుగుదలలో ముఖ్యపోషకాలైన నత్రజని, భాస్వరం మరియు పొటాష్ వలె ప్రధాన పాత్రపోషిస్తాయి. వీటి సమతుల్యం తగ్గితే పంట దిగుబడి తగ్గుటయే గాక, చీడపీడల సమస్య కూడా అధికమవడమేకాక సాగు ఖర్చు గణనీయంగా పెరుగుతుంది.

భూసార పరీక్షల ఫలితాల వలన సూక్ష్మపోషకలోపాలు పెరుగుతున్నట్లు తెలిసాయి.

సూక్ష్మపోషక లోపాల సవరణ :



జింకు : నత్రజని, భాస్వరం వంటి పోషకాల సమర్ధ వినియోగము.

మోతాదు : ఒకే సారి వరి పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి, రెండు పంటలు పండించే భూముల్లో ప్రతి రబీ సీజన్‌లో ఆఖరి దమ్ములో ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయవచ్చును. భాస్వరం ఎరువుతో జింక్‌సల్ఫేట్ కలిపి వేయరాదు.

బోరాన్ : మొక్కలో సున్నం మరియు పోటాష్ పోషకాల క్రమబద్ధీకరణ.

మోతాదు : ఎకరానికి 1 కిలో బోరాక్స్‌ను ఆఖరి దుక్కిలో వేయాలి.

కాల్షియం మరియు గంధకం (జిప్సం రూపంలో) : నూనెగింజల పంటలలో నూనెశాతం మరియు గింజ బరువు పెరుగుదల.

మోతాదు : నూనెగింజల పంటలకు ఎకరాకు 200 కిలోల జిప్సం ఆయా పంటల పూత దశ ముందు వేయాలి.

ఇనుము : ఆకుల్లో పత్రహరితం మరియు పిండి పదార్థాలు తయారు.

మోతాదు : ఎకరానికి 20 కిలోల అన్నభేధి ఆఖరి దుక్కిలో వేయాలి.

మాంగనీసు : ఆకుల్లో పత్రహరితం తయారు కావడంలో ఇనుముతో పాటు తోడ్పడుతుంది.

మోతాదు : ఎకరానికి 10 కిలోల మాంగనీసు సల్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి.

రాగి : మొక్కలో విటమిన్ 'ఎ' తయారు.

మోతాదు : ఎకరానికి 2 కిలోల కాపర్ సల్ఫేట్ 2-3 సంవత్సరాలకు ఒకసారి దుక్కిలో వేయాలి.

చంద్రన్న భూసార పరిరక్షణ పథకం

సూక్ష్మ పోషకలోపాలను సవరించడానికి ప్రభుత్వం 50 శాతం రాయితీతో జింక్, జిప్సం, బోరాన్‌లను వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందిస్తుంది.

కావున రాష్ట్ర రైతాంగం ఈ రాయితీ పథకాలను సద్వినియోగ పరచుకొని భూమిలో సూక్ష్మపోషక లోపాలను సవరించు కొని తద్వారా చీడ పీడలను నివారించుకొని అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తుంది.

సూక్ష్మ పోషకలోపాల సవరణ వల్ల తీవ్రమైన వర్షాభావ పరిస్థితులలో కూడా వర్షాధార పంటల దిగు బడులు వస్తాయి.

వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



చరిత్ర

రాచకొండల్ని రక్షించుకోవాలి

■ శ్రీరామోజు హరగోపాల్

రాచకొండల్ని బతికించుకోవాలి. రాచకొండ గుట్టల్లో బతికిన చరిత్రను రక్షించుకోవాలి. తెలంగాణా అంతా పరిపాలించిన రాచకొండ రాజ్యప్రాభవమంతా గుర్తు తెచ్చుకోవాలి. అవి రాళ్ళగుట్టలేకాని, మరుపురాని చరిత్ర వాటిది. అడుగడుగునా ఘనమైన రాచకొండరాజుల కథను కథలు, కథలుగా చెప్పుతాయి ఇక్కడి రాళ్ళూ, రప్పలు. తెలంగాణా ప్రాంతాన్ని కాకతీయుల అనంతరం పాలించిన రాజ్యవంశాలలో రేచర్ల పద్మ నాయకులు ప్రసిద్ధులు. కాకతీయరాజుల సామంతులుగా, దండనాధులుగా వున్నవారు పద్మనాయకులు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ దగ్గరి ఆమనగల్లు వీరి పుట్టుస్థలం. రేచెర్ల వారి కంటే పూర్వం కందూరి చోడుల సామంతుల రాజధాని ఆమనగల్లు. వీరికి సంబంధించిన శాసనాలు మొత్తం 31. వీటిలో నల్గొండలో దొరికినవి 15. స్థానిక చరిత్రల వల్ల, గ్రంథాలు - అవతారికల వల్ల కొంతవరకు పద్మనాయకుల చరిత్ర లభిస్తున్నది. వారు కట్టించిన దేవాలయాలు, దుర్గాలు, చెరువులు వారి చరిత్రను తెలుపుతున్నాయి. వారి పాలనాకాలం క్రీ.శ. 1326 నుండి 1482 వరకు. రేచెర్ల పద్మనాయక వంశానికి మూలపురుషుడు భేతాళనాయకుడు అనబడే చెవ్విరెడ్డి. చివరివాడు రెండవ లింగమనీడు.

రాచకొండలో తనపూర్వీకులు కట్టించిన దుర్గనిర్మాణాలను పటిష్టం చేసింది అనపోతానీడు. ఆయా రాజుల పాలన కాలంతో పాటు, రాచకొండ కోట 30కి.మీ. మేర విస్తరించింది. 160 సంవత్సరాల పాటు సాగిన రాచకొండ ప్రభువుల పాలన ప్రజారంజకంగా వున్నట్టు తెలుస్తున్నది. పద్మనాయక సోదరులు రాచకొండ, దేవరకొండలలో రాజ్యాలను ఏర్పరచుకొన్నారు. కోటలను నిర్మించుకొన్నారు. శత్రుభయంకరులైన పద్మనాయకులు రాజ్య విస్తరణ చేశారు. వ్యవసా యాభివృద్ధి కొరకు రాచకొండలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, కుంటలు తవ్వించారు. వృత్తులను పోషించారు. వస్త్రూత్పత్తిని పెంచి ఎగుమతులు కూడా చేసేవారట. రాచకొండ రాజ్యాన్ని చూసి అసూయ పడేంత ప్రాభవంతో ఒక వెలుగు వెలిగింది. అందుకే బహమనీలు పదే పదే దండయాత్రలు చేస్తుండేవారు.

రాజ్యాన్ని పాలించడంలోనే కాదు, సాహిత్యాన్ని కూడా ఏలిన వారు రాచకొండ రాజులు, రాజకవులే కాదు, కవిరాజపోషకులు కూడా. పోతనను భాగవతమంకిత మడిగినట్లుగా చెప్పబడే సర్వజ్ఞ (రెండవ) సింగభూపాలుడు (క్రీ.శ. 1384-1399) 'రసార్ణవ సుధాకరము' అనే అలంకార గ్రంథం రాశాడు. 'రత్నపాంచాలిక' అనే నాటకాన్ని, 'సంగీతసుధాకర' మను గ్రంథాన్ని, రావు మాదానీడు (మాధవనాయుడు) (క్రీ.శ. 1421-1430) వాల్మీకి రామాయణానికి 'రాఘవీయం' అనే వ్యాఖ్య రాశాడు. రాచకొండరాజుల కాలంలో వీరి ఆస్థానంలో విశ్వేశ్వర కవిచంద్రుడు, అతని శిష్యుడు పశుపతి పండితుని కుమారుడు నాగనాథ కవి, బొమ్మకంటి అప్పయార్యుడు (అమర కోశానికి వ్యాఖ్యాత), శాకల్య మల్లభట్టు (చతుర్భాషా కవితా పితామహాంక) వుండి రచనలు చేసేవారు. ప్రాపకం పొందిన వారు, గౌరవ, బమ్మెర పోతనలు.

కాకతీయ సామంతులుగా వున్న రేచెర్ల పద్మనాయకులు మొదట శైవులు, తర్వాత కాలంలో వైష్ణవులుగా మారారు. ఆనాడు వ్యాప్తి చెందిన మతాలలో వైదిక, శాక్తేయ, వైష్ణవ, శైవాలు ప్రధానమైనవి. మంత్ర, తంత్ర సాధనలెక్కువైన కాలమది. రాచకొండ ప్రభువులు భైరవారాధకులుగా ప్రసిద్ధులు. యుద్ధాలకు ముందు భైరవునికి రక్తతర్పణం చేసేవారట. యుద్ధం గెలిచొచ్చాక శత్రువుల రక్తంతో 'రణం కుడుపు' ఆచారం పాటించేవారట. అందుకే రాచకొండలో అడుగడుగునా భైరవులు దర్శనమిస్తారు. అమ్మదేవతలకు రాజ్యమంతటా గుళ్ళు వెలిశాయి.



శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానము, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

నిత్యాన్నదాన పథకం

భక్తమహాశయులారా !

అన్ని దానాలలో కెల్ల అన్నదానము మహోత్కృష్టమైనదని మనుస్మృతి - పురాణాలు స్పష్టీకరిస్తున్నవి. అందునా ఒక దివ్యక్షేత్రమందు అన్నదానం చేయించుట విశేష ఫలమునిచ్చునని శాస్త్రము తెలుపుతున్నది. కరీంనగర్ జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం, రాష్ట్రంలోని అతి ముఖ్యమైన దేవాలయములలో ఒకటిగా సాలీన లక్షల సంఖ్యలో భక్తులను ఆకట్టుకొని వారి వారి మనోభీష్టములను నెరవేర్చుతున్నది. భక్తుల పాలిట కల్పవల్లిగా ఈ దివ్యక్షేత్రం వందలాది సంవత్సరాల నుండి వెలుగొందుతున్నది. భక్తకోటిలో కొంతమంది భక్తులకు నిత్యం అన్నదానం చేయడానికి నిత్యాన్నదాన పథకం ఏర్పాటు చేశారు. భక్తుల నుంచి ఈ విధముగా విరాళములు స్వీకరించబడుతున్నవి. విరాళములను బ్యాంకునందు డిపాజిట్ చేసి దానిపై వచ్చు వడ్డీ నిత్యాన్నదానమునకు ఖర్చుచేయబడును. సంవత్సరమున కొకమారు దాతలు కోరిన తేదీన వారి గోత్ర నామములపై అన్నదానము జరుపబడును. సాధారణ సభ్యులకు - అభిషేకం, పోషకులకు - అభిషేకం, కుంకుమపూజ, మహారాజ పోషకులకు - అభిషేకం, కుంకుమ పూజ, అన్నపూజ చేయించబడును. ఈ పథకం నందు ఒక రోజు అన్నదానం జరుపు అవకాశము ఏర్పరచబడినది. భక్తులు రూ. 351/- చెల్లించినచో వారు కోరిన రోజున వారి గోత్ర నామములపై అన్నదానం జరిపించబడును.

ఈ నిత్యాన్నదాన పథకానికి విరాళాలు పంపదలచిన భక్తులు తమ విరాళములను నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్టు పేర డి.డి. / చెక్‌లను ఆంధ్రాబ్యాంకులో గాని, ఏ ఇతర జాతీయ బ్యాంకులలోగాని పొంది శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానమునకు పంపవలెను. మరియు విరాళములు నగదు రూపంలో నేరుగా దేవస్థానమునందు చెల్లించవచ్చును.

గమనిక : అన్నదాన పథకమునకు ఆదాయపుపన్ను చట్టం 80 (జి) ప్రకారం ఆదాయ పన్ను మినహాయింపు కలదు. శ్రీ స్వామి వారిని దర్శించుకొనే భక్తుల వసతి నిమిత్తం పలు ధర్మశాలలు నిర్మాణము పూర్తయిదాతలకు కేటాయించుటకు సిద్ధముగాకలవు.

దాతలు సంప్రదించవలసి ఫోన్ నెంబర్‌లు : 08723-236040, 236018

శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెల సమర్పణలో ఈ దిగువ సూచనలను పాటించి కోడె పోషణ, నిర్వహణకు సహకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

అనారోగ్యం, అంగవైకల్యం కలిగినవి పాలు మరవని గల లేత వయస్సు గల కోడెదూడలను సమర్పించరాదు.
వాతావరణము మార్పునకు ఏమాత్రం అలవాటుపడలేని జెర్సీ కోడెలను / ఆవులను సమర్పించరాదు.
దేవస్థానమునందు 1,116/- రూ॥లు ఆపైన చెల్లించిన యెడల శ్రీ స్వామి వారికి నిజకోడెమొక్కు చెల్లించుకొను సౌకర్యం కల్పించబడినది.

E-mail : endow-eovemula@gov.in
Phone : 08723-236040 Fax : 08723-236540
E.O. (Res) : 08723-236043

దూస రాజేశ్వర్, M.A.,
కార్యనిర్వహణాధికారి

తూర్పు, పడమరలుగా విస్తరించివున్న పర్వతాలు రెండు గుట్టలుగా చీలిన ప్రాంతంలో రాచకొండ కోటను కట్టారు. కొండల నడుమ పెద్ద చెరువుంది. ఉత్తరంగా వున్న నాగాయకొండ అనబడే కొండ గుర్రల (కోనేరు) కొండ, దక్షిణంగా వుండే కచేరి కొండలపై దుర్గ నిర్మాణం జరిగింది.

కచేరి కొండ మీదనే రాజ్య వ్యవహారాలు జరిగేవి కనుక ఈ కొండను రాచకొండ అని పిలిచారు. కచేరికొండకు ఏడు ద్వారాలున్నాయి. మెట్లున్నాయి కాని శిథిలమై వున్నాయి. 4 ద్వారాల తర్వాత నాలుగు మంటపాలు కనిపిస్తాయి. రెండైతే నిలిచివున్నాయి. మిగతావి జీర్ణాలు. ఇక్కడే రాచకార్యాలు చక్కబెట్టుకొనేవారట. ఈ గుట్ట ఎక్కేటప్పుడు 1,2 ద్వారాల వద్ద భైరవుల విగ్రహాలు, పక్కన శాసనాలు చెక్కబడి వున్నాయి. తర్వాతి ద్వారాల వద్ద ఒక చోట ఆంజనేయుని గంటుబొమ్మ, పక్కన శాసనం, మరొకచోట గరుడని గంటుబొమ్మ, శాసనం వున్నాయి. కచేరి మంటపం స్థంభం మీద ఉర్దూ శాసనం వుంది. ఇవి గాక సింహద్వారానికి రెండు వైపులా రెండు లంఘిస్తున్న శార్దూలాలు, రెండు ఏనుగులు చెక్కబడి వున్నాయి. లోపల అరుగులపై స్తంభాలపై మిథునాల బొమ్మలు చెక్కివున్నాయి. ఒక వైపు చూరురాతికమ్మీకి హనుమంతుని శిల్పం వున్నాయి. అట్లే అక్కడక్కడ

శాసనం వద్ద రచయిత - పరిశోధకుడు

గంటు బొమ్మలు (పెరిగ్లిఫ్స్) చెక్కబడివున్నాయి. ఒకచోట గుర్రం బొమ్మను చూశాం. చివర కొండపైన మూడు కొలనులున్నాయి. ఒకటి పేరు తెలియదు. రెండవది తేనెబాయి, మూడవది సంకెళ్ళబాయి (ఇది 2 అడుగుల వెడల్పుతో పొడుగున వుండే మంచినీళ్ళ గుండం). అక్కడే పడమటికి దారి చూపే ద్వారముంది. ఆ ద్వారస్తంభాలు దేవాలయ ద్వారబంధా లెక్క నగిషీలు చెక్కబడ్డాయి. ఉత్తర గోడకు కాళికాదేవి శిల్పం వుంది.

గుర్రాల కొండ ఎక్కే ముందరే రామాలయం ఉంది. చిన్న రాతి గుహలో ఈ ఆలయం వుంది. బయట మంటపం, అధిష్ఠానం మీద ధ్వజస్తంభం (పాతది కర్రతో చేసింది) మరొక రాతి ధ్వజం వున్నాయి. దేవుడికెదురుగా ఆంజనేయుడు, గణపతి వున్నారు. గుడి ఆవరణలో నీళ్ళకు రాతితొట్టి వుంది. ఇటువంటివి అరుదైనవి. కొండ ఎక్కకముందే తూర్పువైపు రెండుగా చీలిన రాతిగుండ్ల మధ్య 50 అడుగుల ఎత్తున గుహలో సీతారాముల విగ్రహాలున్నాయి. ఆ కొండగుహకు వెలుపల ఆంజనేయుని విగ్రహం, ఆ పక్కన 4 అడుగుల ఎత్తు, 6 అడుగుల పొడవున్న చాపంత (తెలుగు) శాసనం వుంది. అక్కడి కెదురుగా ఒక చిన్నరాతి మీద శివలింగం, దీపపుసమ్మె వంటిది గంటుబొమ్మలున్నాయి. కొండపైకి ఎక్కుతుండగానే ఒక చిన్నగుడి వుంది, కాని దానిలో దేవుడు లేడు. గుడికెదురుగా అందమైన పాదాలు చెక్కివున్నాయి.

గుర్రాల కొండ కోట ద్వారం చెదిరివుంది. కోట గోడలు కూలివున్నాయి. దారిలో అక్కడక్కడ చిన్న, పెద్ద ఇండ్ల ఆనవాళ్ళు మిగిలివున్నాయి. కొండపైన ఒక వైష్ణవాలయం వుంది. గర్భాలయంలో దేవ విగ్రహాలున్నాయి. దేవాలయ అర్ధ మండపంలో పద హారు స్తంభాలున్నాయి. రంగవేదిక వుంది. గర్భాల య ద్వారానికిరువైపుల గరుడుడు, హనుమంతుడు విగ్రహాలు చెక్కివున్నాయి. మంటపం బయట వైష్ణవద్వారపాలకులు వున్నారు. ఆలయం ఆవరణలో వివిధ కట్టడాల గుర్తుగా రాళ్ళపునాదులు కనిపిస్తున్నాయి.

గుడికి ఆగ్నేయంగా కొద్ది దూరంలో ఒక పెద్ద కొండ గుహ వుంది. ఆ గుహలో తూర్పు రాతి గోడలపై ఎర్రని రంగుతో పురాతన చిత్రాలున్నాయి. ఇవి ఆది మానవుల రాతిచిత్రాలు. వీటిని వెల్లడించిన వారు యాత్రా, చరిత్రకారులు ద్యావన పల్లి సత్యనారాయణ. నల్లగొండజిల్లాలో వున్నాయని తెలిసిన తొలిగుహాచిత్రాలివే. ఈ రాతిచిత్రాలను పరిశీలిస్తే పాతబొమ్మల మీద రంగేసినట్టుగా తాజాగా అనిపిస్తాయి. ఇవి కొత్తరాతియుగపు చివరి దశలోని చిత్రాలై వుంటాయి. కొన్ని చెరిపోయిన చిత్రాలు గుర్తుపట్టడానికి వీల్లేకుండా వున్నాయి. గుడికి దగ్గరగా వున్న ఈ గుహలో మట్టిగోడల ఆనవాళ్ళు కూడా అగుపిస్తున్నాయి. అక్కడికి దగ్గరలో వున్న మరొక గుహలో రాతిగోడమీద గంటుబొమ్మలు చెక్కబడివున్నాయి. ఒకేచోట వున్న ఈ బొమ్మలు వేటకు సంబంధినవిగా వున్నాయి. అక్కడే భయంతో తోకముడిచిన జంతువు (పులి?) బొమ్మ వుంది.

ఇక్కడి గుట్టలను క్షుణ్ణంగా పరిశీలిస్తే మరిన్ని ఆదిమానవులు నివాసాలు, పురాయుగపు ఆనవాళ్ళు తప్పక లభిస్తాయి. ఈ రెండు కొండల మీద అక్కడ క్కడ సూరుడు రాళ్ళు, బొరిగెల వంటివి, అనేకర కాల కుండపెంకులు దొరుకుతున్నాయి. (నేను, వేముగంటి మురళీకృష్ణ, కట్టా శ్రీనివాస్ కలిసి నల్ల గొండ జిల్లాలోని రాచకొండ గుట్టలకు చారిత్రక యాత్రగా వెళ్ళాం. మాకు ఈ యాత్రలో నా చిన్ననాటి మిత్రుడు ఉపేందర్ కొడుకు చంద్రమో హన్ (అటవీశాఖ), రాజునాయక్ (అటవీశాఖ చౌకీదార్), లచ్చీరామ్ డిగ్రీ విద్యార్థి, కేలోత్ రఘు (అటవీశాఖ) దారిచూపారు. లచ్చీరామ్ మాకోసం కొండగుహలన్నీ వెతికిపెట్టాడు).

(రచయిత చారిత్రక స్థలాల పరిశోధకుడు)

భీమేశ్వరుని సన్నిధి

■ గుండ్లపల్లి శివకుమార్

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు 30 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ఒడ్డున ద్రాక్షారామం వుంది. ఈ పుణ్యక్షేత్రం పంచారామాల్లో ఒకటి. స్వామివారు భీమేశ్వరుడు, అమ్మవారు మాణిక్యాంబ. క్షేత్రపాలకుడు లక్ష్మీనారాయణుడు. శివాలయంతో పాటు వైష్ణవాలయం, శక్తి పీఠం ఉన్న దివ్య క్షేత్రం ద్రాక్షారామం. దక్ష ప్రజాపతి ఇక్కడ యజ్ఞం చేశాడని ప్రతీతి. అందువల్లనే దక్షారామంగా ఖ్యాతిగాంచింది. ద్రాక్షారామం పంచారామాలలో ఒకటిగానే కాదు, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా, త్రిలింగ క్షేత్రంగా, దక్షిణ కాశీగా ప్రఖ్యాతి గాంచింది. భీమేశ్వర స్వామి స్వయంభు లింగరూపంలో 14 అడుగుల ఎత్తు వుంటాడు. లింగం సగభాగం నల్లగా, మిగిలిన సగభాగం తెల్లగా వుంటుంది.

తారాకాసురుని కంఠంలో అమృత లింగం వుండేది. అది వుండగా అతన్ని జయించలేరని దానిని విచ్ఛిన్నం చేయడానికి దేవతలు కుమార స్వామిని ప్రార్థించారు. కుమారస్వామి దెబ్బకు అమృత లింగం 5 ముక్కలైంది. ఒకటి ద్రాక్షా రామంలో, రెండవది అమరారామం (అమరావతి) లో, మూడవది క్షీరారామం (పాలకొల్లు)లో, నాగువది సోమారామం (గుణుపూడి, భీమవరం)లో, అయిదవది కుమారారామం (సామర్లకోట)లో పడ్డాయట. పూర్వం దక్షప్రజాపతి నివసించిన ప్రదేశం ఇది. అందుకే దక్షారామం అయింది. అలాగే ద్రాక్ష తోటలు ఎక్కువ వుండేవి, అందుకని ద్రాక్షారామం అన్నారు. భీమేశ్వర ఆలయం పంచారామాలో ఒకటిగానే కాదు. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా, త్రిలింగ క్షేత్రంగా దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిది. ఇక్కడ మూల విరాట్ భీమేశ్వర స్వామి కాగా, అమ్మవారు దాక్షాయిణి. భీమేశ్వర స్వామి స్వయంభు లింగరూపంలో 14 అడుగుల ఎత్తు వుంటాడు. లింగం సగభాగం నల్లగా, మిగిలిన సగభాగం తెల్లగా వుంటుంది. అర్ధనారీశ్వరుడు తత్వానికి ఇదొక నిదర్శనం. ఆలయంలో క్రింద దర్శన అనంతరం పైఅంతస్తులో పూజాదికాలతో మళ్ళీ దర్శనం చేసుకొంటారు. శివలింగం రెండు అంతస్తులలో వుంటుంది. ఇక్కడ లక్ష్మీ నారాయణుడు క్షేత్రపాలకుడుగా వున్నాడు. ఈ ఆలయం తూర్పు చాళుక్యుల కాలంలో క్రీ.శ. 892-922 మధ్య నిర్మితమైంది. ఆలయ స్థంబాలపై, గోడలపై వందలాది శాసనాలున్నాయి. చారిత్రక పరిశోధకులకు ఇవి పెన్నిధి వంటివి. ఇలాంటి శాసనాల ఆధారంగా చేసిన పరిశోధనల ద్వారానే మనకు పూర్వ చరిత్ర తెలుస్తుంది.



గుడి లోపలి ప్రాంగణంలో వీరముడి ఆంజనేయ స్వామి విగ్రహం వుంది. ఈయనకి జుట్టు ముడి వేసి కొప్పులాగా వుంటుంది. అందుకే ఆ పేరు. గద లేదు. నమస్కార ముద్రలో వుంటాడు. దుండగులు ఈ విగ్రహం కాళ్ళ దగ్గర పగులకొట్టారు. ప్రక్కనే ఒకే పానవట్టం మీద 108 చిన్న చిన్న శివలింగాలు వుంటాయి. దాన్ని దర్శిస్తే అన్ని శివాలయాలూ చూసినంత ఫలమని భక్తులు నమ్ముతారు. ఇక్కడ నవగ్రహ మండపమే కాక అష్ట దిక్పాలకులకూ మండపం వుంది. బహుశా దీన్ని ఇక్కడే చూస్తామేమో. ఏక శిలలో మలచిన నమూనా

దేవాలయం ఆలయ ప్రాంగణంలో చూడవచ్చు. అష్టదిక్పాల మండపానికి ఎదురుగా వున్న స్వామి ప్రధాన ఆలయ మార్గాన్ని చీకటికోణం అని పిలుస్తారు. ఇందులో మూడు ప్రాకారాలున్నాయి. అందులో మొదటి రెండు ప్రాకారాలలో గోడలకి బొడిపలు కనబడతాయి. పూర్వం అక్కడ నవరత్నాలు పొదగబడి వుండడం వల్ల ఆ ప్రదేశమంతా కాంతిమయండా వుండేదట. నాలుగు ప్రవేశ ద్వారాలతో ఆలయ బాహ్యప్రాకారం ఎత్తైన రాజగోపురాలతో నిర్మించారు. బాహ్య ప్రాకారంలో కాలభైరవాలయం, త్రికూటాలయం వున్నాయి. ధ్వజ స్థంభం ముందు రావి వేప వృక్షాలు వున్నాయి. ఆ చెట్ల నీడలో శివలింగం, విష్ణు విగ్రహం వున్నాయి. రెంటినీ శంకరనారాయణ స్వాములని పిలుస్తారు.

ఇక్కడ అమ్మవారు అష్టాదశ శక్తి పీఠాల్లో ద్వాదశ శక్తి పీఠంగా మాణిక్యాంబ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. మిగతా శక్తి పీఠ క్షేత్రాలకు ద్రాక్షారామంలోని మాణిక్యాంబ శక్తి పీఠానికి ఒక భిన్నమైన విశిష్టత వుంది. దాదాపు అన్ని శక్తి పీఠ క్షేత్రాలలో అమ్మవారి విగ్రహం ఒకచోట, శ్రీచక్ర యంత్రం మరోచోటా వుంటాయి. కానీ ద్రాక్షారామంలో మాణిక్యాంబ దేవిని శ్రీచక్ర యంత్రంపై ప్రతిష్ఠించడం వల్ల శ్రీచక్ర యంత్రానికి, అమ్మవారికీ ఏకకాలంలో పూజలు జరుగుతుంటాయి. సతీదేవి తనువు చాలించిన ప్రదేశంలోనే శక్తిపీఠం ఆవిర్భవించడం వల్ల ఒక మహిమాన్విత ప్రాంతంగా విరాజల్లుతోంది దక్షారామం. దక్షుని కుమార్తె సతీదేవి. సతీదేవి శివుని దేవేరి.

జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు జ్ఞాపికను ఇస్తున్న టూరిజం న్యూస్ ఎడిటర్ మైనాస్వామి. కరీంనగర్ జిల్లా ఎలిగందల కోటలో సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేసినందుకు ముఖ్య కార్యదర్శిని అభినందించారు.

'శ్రీకృష్ణ దేవరాయల ధర్మతత్వం - సాహితీ సేవ' పై తిరుపతిలో సదస్సు ఇటీవల జరిగింది. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ కులపతి ఆచార్య పి.వి. అరుణాచలం, అన్నమయ్య మిషన్ అధ్యక్షుడు కామిశెట్టి శ్రీనివాసులు, విశ్రాంత తెలుగు ఆచార్యులు డాక్టర్ కట్టమంచి మహాలక్ష్మి, బిజెపి నాయకుడు చంద్రారెడ్డి, ప్రముఖ రచయిత మైనాస్వామి తదితరులు సదస్సులో మాట్లాడారు.

'టూరిజం న్యూస్' వీక్షణం ప్రపంచ ప్రదక్షిణం

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠం

కందిమల్లాయపల్లె, బ్రహ్మంగారి మఠం

కడప జిల్లా. ఫోన్ : 08569 - 286023



శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారు
మఠాధిపతి



అన్నదాన పథకం

జగద్గురు శ్రీ మద్విరాట్
పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల
వారి సజీవ సమాధి ప్రాంగణములో
జరుగు శాశ్వత
నిత్య అన్నదానం కోసం
దాతలు రూ. 1,116/-లు ఆపైన
ఎంత మొత్తమైనా చెల్లించవచ్చు.
శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి
అన్నదాన పథకములో చేరి
తరించండి.

దాతలకు విజ్ఞప్తి

బ్రహ్మంగారి మఠంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.
అభివృద్ధి కార్యక్రమాలు వెనువెంటనే పూర్తి చేయడానికి
దాతల సహకారం ఎంతైనా అవసరం.
దాతలు తమ విరాళాలను మఠానికి పంపగలరని కోరుతున్నాము.
మఠాభివృద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

విన్నపం : దాతలు చెల్లించు మొత్తమును మఠాధిపతులు,
శ్రీ వీర బ్రహ్మేంద్రస్వాముల వారి మఠం పేర ,
ఏ బ్యాంకు పేరుమీదనైనా డి.డి.లు పంపవచ్చును.
SBI A/c No. 30830570574, IFSC Code : SBIN 0012672
Andhra Bank A/c No. 286110100004146, IFSC Code : ANDB 0002861
AP Grameen Bank A/c No. 19129009930 IFSC Code : APGB0002033

ఎన్. ఈశ్వరయ్య
మేనేజర్
జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర
స్వాముల వారి మఠం

ఓరుగల్లు... జైన కేంద్రమే!

▪ షేక్ సాదిక్‌అలీ

వరంగల్ అనగానే మనకు కాకతీయులు, వారి పరిపాలనా దక్షత, వీరత్వం గుర్తుకొస్తాయి. అంతకన్నా కొంచెం వెనక్కిపోతే.. చాళుక్యులు, రాష్ట్ర కూటులు గుర్తుకొస్తారు. కానీ, వరంగల్‌కు అంతకన్నా గొప్ప నేపథ్యం ఉంది. రాజకీయాల కన్నా ముందు వరంగల్ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం. మోక్ష సాధన కోసం జైనులు ధ్యానం చేసిన కేంద్రం. సత్యం, అహింస వంటి ధర్మాలను బోధించిన, అనుసరించిన కర్మభూమి. జ్ఞానభూమి. జైన మతానికి కీలక స్థావరం. హనుమకొండ నడిబొడ్డున ఉన్న అగ్గలయ్య గుట్ట, పద్మాక్షి గుట్టల మీద చేసిన పరిశోధనలో అనేక ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగు చూశాయి. చారిత్రక బృందం జరిపిన ఈ పరిశోధనలో వరంగల్ నగరాన్ని ఆధ్యాత్మిక రంగంలో సమున్నత స్థానంలో నిలబెట్టే తిరుగులేని రుజువులు దొరికాయి.



రెండువేల సంవత్సరాలకు పూర్వమే వరంగల్ లో జైనం విలసిల్లింది. దానికి సంబంధించిన వివరాలు ఇవి. హనుమకొండ చౌరస్తాలోని బస్టాప్ వెనుక భాగంలో ఎత్తైన కొండ కన్పిస్తుంది. దాన్ని స్థానికులు అగ్గలయ్య గుట్ట అని పిలుస్తారు. దూరం నుంచి చూస్తే ఆ గుట్ట మీద ఒక పె..ద్ద బండరాయి, దాని మీద చెక్కిన దాదాపు 35-40 అడుగుల దిగంబర తీర్థంకరుడి విగ్రహం కన్పిస్తుంది. కొండ ఎక్కి దగ్గరికి వెళ్ళి చూస్తే, ఆ విగ్రహం పక్కన చెట్ల చాటున అదే బండమీద 13 అడుగుల మరో తీర్థంకరుడి విగ్రహం కనిపిస్తుంది. రెండూ చూడ్డానికి ఒకేలా ఉన్నా, రెండింటికీ వ్యత్యాసాలు ఉన్నాయి. ఆ విగ్రహాలూ, వాటి చుట్టూ ఉన్న ఆనవాళ్ళను బట్టి పెద్ద విగ్రహాన్ని మూడో తీర్దంకరుడైన సంభవ నాథుడిగానూ, చిన్న విగ్రహాన్ని 23వ తీర్థంకరుడైన పార్శ్వ నాదుడి గానూ భావించాల్సి ఉంటుంది. అదెలా అంటే, మొత్తం జైన తీర్ధంకరులు 24 మంది. తొలి తీర్థంకరుడు రిషభనాథుడు. అతడినే అధినాథుడు అని కూడా వ్యవహరిస్తారు. చివరి తీర్థంకరుడు మహావీరుడు. అందరి విగ్రహాలు ఒకేలా ఉన్నా ఒక్కొక్కరికి ఒక్కో చిహ్నం ఉంటుంది. వాటిని బట్టి ఆ తీర్థంకరులను గుర్తించవచ్చు. మూడో వాడైన సంభవనాదుడి చిహ్నం గుర్రం. ఈ గుట్ట మీద ఉన్న పెద్ద విగ్రహం పాదాల చెంత ఉన్నది గుర్రం చిహ్నం. దాంతో ఆ విగ్రహం ఎవరిదో తెలిసిపోతుంది. అలాగే, దేశంలోని వివిధ జైన ఆలయాల్లో ఉన్న సంభవనాదుడి విగ్రహాల పాదాల చెంత ఈ గుర్రం గుర్తు కన్పిస్తూ వుంటుంది. అలాగే ఈ తీర్ధంకరుడు 'కాత్సర్గ భంగిమ' లో ధ్యానం చేసి మోక్షం పొందాడు అని ఆ మత గ్రంథాలు రాశాయి. ఈ విగ్రహం కూడా అదే భంగిమలో వుంది.

చిన్న విగ్రహం పార్శ్వనాథుడి దే అని చెప్పడానికి చాలా స్పష్టమైన ఆధారాలు కన్పిస్తున్నాయి. విగ్రహం తలపైన ఏడు పడగల సర్పం ఉంది. అతని చిహ్నం కూడా సర్పమే. అంతేకాక ప్రపంచంలోని ఏ జైన దేవాలయంలో నైనా అతని విగ్రహం అలాగే వుంది. అలాగే, అది కూడా కాయత్సర్గ భంగిమలోనే ఉంది తిరుకొయిల్ ఆలయంలో ఉన్న 8వ శతాబ్దపు విగ్రహం కూడా అచ్చం ఇలానే వుంది. కొన్ని చోట్ల ఇదే తీర్థంకరుడి విగ్రహం పద్మాసన భంగిమిలో కూడా కన్పిస్తుంది. కానీ, రెండు భంగిమల్లోనూ కన్పించే అంశం తలపై ఏడు పడగల సర్పం కావడం విశేషం. ఆ రకంగా ఈ విగ్రహాన్ని 23వ తీర్ధంకరుడిగా నిర్ధారించవచ్చు.

అగ్గలయ్య గుట్టమీద మరో విశేషం పరిశోధక బృందం కంటపడింది. ఎత్తైన ఆ గుట్ట ఎక్కడానికి కిందకానీ, పైనకానీ మెట్లు లేవు. చిత్రంగా మధ్యలో ఒక పెద్ద బండరాయి మీద రెండు అంచెల్లో 55 మెట్లు రాతిలో తొలిచి వున్నాయి. (ఇలాంటివే మెట్లు మనం శ్రావణ బెలగోళ లో చూడొచ్చు. అదీ గొప్ప జైన క్షేత్రం). వీటిలో ఐదు మెట్లకు ఒక ప్రత్యేకత కన్పించింది. ఆ మెట్ల మీద ఏనుగు, వరాహం, తాబేలు చిహ్నాలు చెక్కి వున్నాయి. తీర్థంకరుల్లో రెండో వాడైన అజితనాథుడి చిహ్నం ఏనుగు. కాగా పంది (వరాహం) 13వ వాడైన విమల నాథుడి చిహ్నం. తాబేలు 20వ వాడైన మునిసుప్రతుడిది. ఇవన్నీ చూసిన తర్వాత ఆ కొండల మీద జైనుల ప్రాభవం ఎలా ఉండి ఉండేదో అర్థం చేసుకోవచ్చు. జైనులు తొలి నుంచీ గుహలనే తమ సాధన కేంద్రాలుగా, బసదులుగా చేసుకొనే వారు. ఆ విషయం మనకు పద్మాక్షి గుట్టను చూస్తే అర్థం అవుతుంది. అక్కడ పార్శ్వనాథుడు, మహావీరుడి విగ్రహాలు, ఇతర జైన విగ్రహాలు చెక్కి వున్నాయి. గుహాలయం ఉంది, బసది ఉంది. వాటిని నిర్ధారిస్తూ కాకతీయులు వేసిన శాసనం ఉంది. వరంగల్‌కు 55 కిలో మీటర్ల దూరంలో జైనగాం (జనగామ) ఉంది. అక్కడ జైన ఆనవాళ్ళు చాలా ఉన్నాయి. అలాగే వరంగల్‌కు 85కిలోమీటర్ల దూరంలో ఉన్న కొలనుపాకలో 2వేల సంవత్సరాలకు పూర్వం నాటి

10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు







ప్రముఖ జర్నలిస్ట్ మరియు రచయిత

శ్రీ మైనాస్వామి సంపాదకత్వంలో

పర్యాటక రంగ విశేషాలపై వెలువడుతున్న

టూరిజం న్యూస్ 10వ వార్షికోత్సవం

జరుపుకొంటున్న సందర్భంగా

హార్థిక శుభాకాంక్షలు.



పెయ్యల రామలింగారెడ్డి

నరసింహపల్లి, గోరంట్ల మండలం,

అనంతపురం జిల్లా, ఆం.ప్ర.

జైన ఆలయం ఉంది. అందులో రిషభనాధుడు, నేమీనాధుడు, మహావీరుడి విగ్రహాలు వున్నాయి. ఈ రెండింటి కన్నా ముందే వరంగల్‌లో జైనం బలంగా ఉండింది. దాని గురించి తెలుసుకోవాలంటే ముందు పార్శ్వనాదుడి గురించి తెలుసుకోవాలి.

పార్శ్వనాధుడు: జైనంలో మొత్తం 24 మంది తీర్ధంకరులున్నారు. అందులో 23వ వాడు పార్శ్వనాధుడు. 24వ తీర్ధంకరుడు మహావీరుడు. 22వ తీర్ధంకరుడు నేమినాధుడు. తీర్ధంకర పరంపరలో మొదటి 22 మందికి సంబంధించిన చారిత్రిక ఆధారాలు లేవు. కేవలం జైన గ్రంధాల్లో వారికి సంబంధించిన గాధలు ఉంటాయి. అవి హిందూ పురాణ గాధలను పోలి వుంటాయి. కానీ, పార్శ్వనాధుడు, మహావీరులకు మాత్రమే సంబంధించిన చారిత్రిక ఆధారాలు శాసనాల రూపంలో లభించాయి. నేమి నాధుడి తర్వాత 84వేల సంవత్సరాల అనంతరం వచ్చిన తీర్ధంకరుడు పార్శ్వనాధుడు అని క్రీస్తుపూర్వం 4వ శతాబ్దంలో భద్రబాహు రాసిన సుప్రసిద్ధ జైన గ్రంథం 'కల్పసూత్రం'లో వుంది. పార్శ్వనాధుడు క్రీస్తుపూర్వం 872వ సంవత్సరం పుష్యమాసం బహుళ పక్షం దశమి నాడు జన్మించాడు. ఇక్ష్వాకు వంశీయుడైన కాశీరాజు అశ్వసేనుడు, వామాదేవి దంపతులు అతని తల్లిదండ్రులు. 30 ఏళ్ళ ప్రాయం వరకు రాజరిక జీవితమే గడిపాడు. 30వ ఏట సన్యాసాన్ని స్వీకరించాడు. కాయత్సర్గ యోగ భంగిమలో 84రోజులపాటు ధ్యానం చేసి 'కేవలజ్ఞానం' సంపాదించాడు. ప్రస్తుతం జార్ఖండ్ రాష్ట్రం గిరిద్ జిల్లా ప్రశాంత్ పర్వత శిఖరంపై ధ్యానం చేస్తూ తన



నూరవ ఏట క్రీస్తు పూర్వం 772వ సంవత్సరంలో మోక్షం పొందాడు. ఆయన స్మృతి చిహ్నంగా ఆ ప్రదేశంలో 'శిఖర్ జీ జైన్ మందిర్' ఉంది. అదిప్పుడు జైనులకు అత్యంత ముఖ్యమైన తీర్ధ యాత్రా స్థలం.

కల్పసూత్రలో చెప్పిన దాని ప్రకారం అప్పట్లో పార్శ్వనాధుడికి లక్షా 64 వేల మంది శ్రావకులు (పురుష అనుచరులు), మూడు లక్షల 27 వేలమంది శ్రావికలు (స్త్రీ అనచరులు), 16 వేలమంది సాధులు (భిక్షులు), 38 వేలమంది సాధ్వీలు (సన్యాసినులు) వుండేవారు. ఎనిమిది మంది గణదారులు (ముఖ్యభిక్షువులు) శుభదత్త, ఆర్యఘోష, వశిష్ట, బ్రహ్మచారి, సోమ, శ్రీధర, వీరభద్ర, యశస్ వుండేవారు. పార్శ్వనాడుడి తదనంతరం శుభదత్తుడు, అతని తర్వాత హరిదత్త, ఆర్యసముద్ర, కేసి జైనాన్ని ముందుకు తీసుకువెళ్లారు.

పార్శ్వనాదుడి శిష్యులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి జైనమతానికి విస్తృత ప్రచారం కల్పించారు. అలా ఒక బృందం దక్షిణాదిలోకి ప్రవేశించింది. ఆ ప్రకారంగా తెలంగాణాలోని కొలనుపాక, జనగాం, వరంగల్ ప్రాంతాలకు చేరిన జైనం వందల ఏళ్ళపాటు ఈ నేల మీద విలసిల్లింది. చాళుక్యులు, రాష్ట్రకూటులు, తొలితరం కాకతీయులు జైనాన్ని ఆదరించి, అనుసరించారు.

హనుమకొండలోని అగ్గలయ్య గుట్ట, పద్మాక్షి గుట్ట, సిద్ధుల గుట్టతో పాటు వరంగల్ కోట, కాజీపేట గుహల్లో కూడా ఈ నాటికీ అనేక జైన ఆనవాళ్ళు సజీవంగా ఉన్నాయి. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటే ఈ ప్రాంతాన్ని దేశంలోని ప్రముఖ జైన క్షేత్రాలలో ఒకటిగా అభివృద్ధి చేయొచ్చు. తద్వారా ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధి అవుతుంది.

(రచయిత కవి, పరిశోధకుడు)



రచనలకు ఆహ్వానం

పర్యాటకరంగ విశేషాలను తెలుపుతూ పదేండ్లుగా పాఠకదేవుళ్ళను అలరిస్తున్న 'టూరిజం న్యూస్' పత్రికలో ప్రచురించడానికి రచనలను ఆహ్వానిస్తున్నాము. మీరు చూసిన గుడి - గోపురాలు, పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక కేంద్రాలు, జంతు ప్రదర్శన శాలలు, పక్షుల - రక్షిత కేంద్రాలు తదితర అంశాలపై రాసే కథనాలకు ప్రాధాన్యత వుంటుంది. రచనలకు తగిన పారితోషికం లభిస్తుంది. రచనలు పంపవలసిన చిరునామా :

టూరిజం న్యూస్, 19-12-372, మొదటి అంతస్తు, బైరాగిపట్టెడ, తిరుపతి - 517 501. చరవాణి : 9502659119



ప్రగతి పథంలో
నవ్యాంధ్రప్రదేశ్

అమరావతి
ప్రపంచస్థాయి
రాజధాని నగరంగా అమరావతి

రైతులకు రూ.24 వేల కోట్ల
రుణ ఉపశమనం

ఎన్‌టీఆర్ భరోసా
వృద్ధులకు, వితంతువులుకు
పెన్షన్లు 5 రెట్లు పెంపు

పోలవరం
పోలవరం డెవలప్‌మెంట్
అథారిటీ ఏర్పాటు

చంద్రన్న చేయూత
డ్వాక్రా సంఘాలకు
మూలనిధి కింద రూ.12 వేల కోట్లు

స్మార్ట్ విలేజ్ - స్మార్ట్ వార్డు
ప్రతి గ్రామం, వార్డును 20 అంశాలలో
అభివృద్ధి చేయడం లక్ష్యం

గృహావసరాలు, పరిశ్రమలకు
24 గంటల విద్యుత్
వ్యవసాయానికి 7 గంటలు ఉచిత విద్యుత్

పారిశ్రామిక పెట్టుబడుల వెల్లువ
యువతకు ఉపాధి కల్పించేందుకే
పారిశ్రామికీకరణకు పెద్దపీట

కోటిన్నర అసంఘటిత కార్మికుల
రూ. 5 లక్షల బీమా సథకం

నీరు - చెట్టు
వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం

APfiber
గ్రామాల్లో ఉచిత వైఫై,
ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు,
ఆస్పత్రులకూ ఉచితంగా అంతర్జాలం

RO No. 110/Sou/Advt II/2016-17 Dt. 18-1-2017

జారీ చేసిన వారు : కమీషనర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్వర్ణయుగం

రాయల వారి కానుకలు



విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీక్రిష్ణదేవరాయలు 1513లో శ్రీ వేంకటేశ్వర స్వామికి సమర్పించిన నవరత్న ఖచిత బంగారు కిరీటాన్ని 1958లో కరిగిం చారట! తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రియభక్తుడు విజయనగర మహా సామ్రాజ్యాధినేత శ్రీక్రిష్ణదేవరాయలు. ఏడుకొండల స్వామిని దర్శించు కోవడా నికి ఎన్నోసార్లు తిరుమల వచ్చాడు. శేషాచలవాసుని దర్శించ డానికి వచ్చినప్పుడల్లా క్రిష్ణరాయలు అమూల్య ఆభరణాలు, విలువైన కానుక లు స్వామివారికి సమ ర్పించాడు. ఉత్సవాల సమయంలో శ్రీవారి రథాన్ని స్వయంగా తానే లాగాడు. తాను తెలుగులో రాసిన ఆముక్తమాల్యద కావ్యం లో ప్రతి ఆశ్వాసంలో మొదటి పద్యంలో శ్రీనివాసుని స్తుతించాడు. తొలి ఆశ్వాసంలోని తొలి పద్యంలో తిరుమలేశుని క్రిష్ణరాయలు ఈ విధంగా ప్రార్థించాడు.

శ్రీకమనీయ హారమణిఁ
జెన్నుగఁదానును, గౌస్తుభంబునం
దా కమలా వధూటియును
దారతఁదోఁపఁ, బరస్పరాత్మలం
దాకలికతంబులైన తమ
యాకృతులచ్చతఁ బైకిఁదోఁచి, య
స్తోకత నందుఁదోఁచెనన,
శోభిలు వేంకటభర్త గొల్చెదన్

ఆ విధంగా వేంకట విభునికి ప్రణమిల్లుతూ స్వామివారి వాహనమైన గరుత్మంతుని, శ్రీవారి సైన్యాధ్యక్షుడు విష్వక్సే నుడు, పాంచజన్య స్తుతి, కౌమోదకీ ప్రస్తుతి, సుదర్శన స్తోత్రం వంటి వాటిని సుమారు 12 పద్యాల్లో స్తుతించాడు. శ్రీ వేంకటేశ్వర స్వామిపై గల ప్రబల భక్తికి నిదర్శనంగా తన ముగ్గురు సంతానానికీ స్వామి వారి పేర్లే పెట్టుకొ న్నాడు. పెద్ద కుమార్తె పేరు తిరుమలాంబ, చిన్న కుమార్తె పేరు వెంగ ళాంబ, కొడుకు పేరు తిరుమల రాయలు. శ్రీక్రిష్ణదేవరాయలు శ్రీ వేంకటేశ్వరస్వామిని ఏడుసార్లు మాత్రమే దర్శించుకొన్నట్టు శాసనాలు చెబు తున్నాయి. కానీ పలుమార్లు రాయలు తిరుమలను సందర్శించినట్టు ప్రఖ్యాత పరిశోధకుడు, 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' సృష్టికర్త డా. ఆరుద్ర తన రచనల్లో పేర్కొన్నా రు. శాసనాల ప్రకారం రాయలు క్రీ.శ. 1513 ఫిబ్రవరి 10న తొలిసారిగా తిరుమలకు వచ్చాడు. ఆరోజు నవరత్నాలు పొదిగిన 30 కిలోల బరువున్న బంగారు కిరీటాన్ని శ్రీవారికి సమర్పించడం జరిగింది. మళ్ళీ 1513 మే 2న స్వామి సన్నిధికి వచ్చిన 'సాహితీ సమరాంగణ సార్వభౌముడు' ఉత్సవ విగ్రహాల కోసం మూడు వజ్రఖచిత బంగారు కిరీటాలు, వజ్ర వైఢూర్యా లు అమర్చిన బంగారు భుజకీర్తులు, బంగారు పిడిబాకు తదితర ఆభరణాలను వెంకన్నకు కానుకగా ఇచ్చాడు.

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ విమాన గోపురం- ఆనంద నిలయంకు తొలిసారిగా బంగారుపూత పూయించింది శ్రీక్రిష్ణదేవ రాయలే. 1514 జులై 6న రాయలు స్వామివారికి 30వేల పర్దావుల (బంగారునాణేలు) తో స్వర్ణాభిషేకం చేయించాడు. ఆ నాణాలను కరిగించి విమాన గోపురానికి బంగారుపూత పూసిన రేకులను అమర్చాడు. 1514లోనే మరోసారి శ్రీవారి సన్నిధికి వచ్చిన శ్రీక్రిష్ణదేవరాయలు అత్యంత విలువైన వజ్రాలు, మణులు పొదిగిన కంఠహారాన్ని స్వామికి బహూకరిం చాడు. బహుశః ఆ హారం గురించే కావచ్చు "శ్రీకమనీయ హారమణిఁజెన్నుగఁ" అంటూ ఆముక్త మాల్యదలో వర్ణించాడు. తిరిగి 1515 అక్టోబర్‌లో మకర తోరణాన్ని, 1517 జనవరిలో బంగారు పువ్వులను, మరెన్నో అమూల్య ఆభరణాలను రాయలు శ్రీవారికి సమర్పించినట్టు శ్రీవారి ఆలయంలో లభ్యమైన శాసనాలు తెలుపుతు న్నాయి.

కిరీటం ఎక్కడ ?

శ్రీక్రిష్ణదేవరాయలు ఎంతో భక్తితో 1513లో శ్రీవారికి సమర్పించిన నవరత్నాలు-విలువైన వజ్రాలు పొదిగిన బంగారు కిరీటం ప్రస్తుతం కనిపించడంలేదు. శ్రీకృష్ణదేవరాయలు సమర్పించిన అమూల్య ఆభరణాలను ఫోటోలు తీయాలని 2010లో నగల కోసం వెతికారు. అత్యంత విలువైన రత్నఖచిత బంగారు కిరీటం కనిపించలేదు. 1958లో టిటిడి ఆనంద నిలయానికి బంగారుపూత పూయించింది. సుమారు 120 కిలోల బంగారు ఆభరణాలను కరిగించి పూతపూయడం జరిగింది. అప్పటి పాలకమండలి నిర్ణయాల మేరకు ఆభరణాలను కరిగించారు. కరిగిపోయిన ఆభరణాల్లో శ్రీక్రిష్ణదేవరాయల కానుక "నవరత్న కిరీటం" వుండొచ్చని టిటిడి అధికారులు అంటున్నారు. రాయల రత్నకిరీటం కరిగిపోయిందా లేక తరలిపోయిందా అని శ్రీవారి భక్తులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టిటిడిపై వుంది. రాయల నగలపై త్వరలోనే భక్తులకు సమాచారం అందిస్తామని అప్పటి తితిదే ఛైర్మన్ డి.కె.ఆదికేశవులు 'టూరిజంన్యూస్'తో చెప్పారు.

ప్రపంచంలో అద్భుతం

• మైనాస్వామి

విఠలాలయం

హంపీ నగరంలో సుమారు 350 దాకా దేవాలయాలున్నట్టు అంచనా. అందులో విరూపాక్ష స్వామి సన్నిధి, విఠలాలయం, క్రిష్ణ స్వామి కోవెల, హజారరామ గుడి అత్యంత ముఖ్యమైనవి. అయితే విజయనగర సామ్రాజ్య ఆలయ నిర్మాణ శైలి - శిల్ప కళా నైపుణ్యానికి నిదర్శనగా నిలిచేది మాత్రం విఠల స్వామి గుడి. విశాలమైన ఆవరణలో నిర్మితమైన విఠలస్వామి సన్నిధిలోని శిల్పకళా శోభను చూసి మురిసిపోని వారుండరు. రాళ్ళలో సరిగమలు - సంగీత ధ్వనులు పలికించడం నాటి శిల్పుల శాస్త్ర - సాంకేతిక పరిజ్ఞానానికి ప్రత్యక్ష ఉదాహరణ. ఒక్కో రాతి స్తంభం ఒక్కో విధమైన సంగీత ధ్వనిని వినిపించడం వింతల్లో వింత. 'సరిగమ పదని' సప్త స్వరాలు పలకడం సరే. తబలా నుంచి వీణ దాకా సంగీత వాయిద్య పరికరాల ద్వారా వినిపించే సంగీతం రాళ్ళను మీటితే రావడం ఏమిటి? ఎలక్ట్రానిక్ మ్యూజిక్ కీ బోర్డ్‌తో వివిధ రకాల సంగీత ధ్వనులను పలికించడం సాధారణం కానీ 500 సంవత్సరాల కిందటే కఠిన శిలలను సున్నితమైన సంగీత పరికరాలుగా మార్చిన విజయనగర శిల్పుల ఘనత గురించి ఎంత రాసినా తక్కువే. విఠలాలయ ఆవరణలోని వివిధ మండపాల్లోని సూక్ష్మ శిల్ప సౌందర్యం మంత్ర ముగ్ధులను చేస్తుంది. రాతి రథం నిర్మాణం అనన్య సామాన్యం. రాతి రథం కూడా ఒక గుడి. అందులో అపురూప శిల్ప సంపద, వర్ణ చిత్రాలు దాగివున్నాయి వైష్ణవ భక్తి తత్వానికి ప్రతీకగా ఒకనాడు వెలుగొందిన విఠలాలయాన్ని తొలుత రెండో దేవరాయలు నిర్మించాడు. శ్రీ క్రిష్ణ దేవరాయలు ఆ గుడిని ప్రపంచంలో ఓ అద్భుత క్షేత్రంగా తీర్చిదిద్దాడు. విఠల స్వామి సన్నిధిపై టూరిజం న్యూస్ పరిశోధనాత్మక కథనం.

విఠలస్వామి సన్నిధి కర్నాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా హొసపేటకు దాదాపు 20 కి.మీ. దూరంలో వుంది. సామ్రాజ్య రాజధాని విజయనగరం పడమర ద్వారానికి సమీపంలో, తుంగభద్ర నదికి దక్షిణంగా విఠల దేవుని గుడి వుంది. అప్పట్లో ఆ ప్రదేశంపేరు విఠలపురం. శ్రీక్రిష్ట దేవరాయల 'తులాభార స్తంభాల'తో పాటు గుళ్ళు - గోపురాలు, పలు మండపాలు అక్కడున్నాయి. విఠల బజార్ గుర్రాల వ్యాపారానికి ప్రసిద్ధి. సుమారు 130 అడుగుల వెడల్పుతో ఒక కిలోమీటరు మేర బజారు విస్తరించి వుండేది. విఠల బజార్‌లో చక్కని కోనేరు వుంది. తుంగభద్ర నది నుంచి ఒక కాలువ ద్వారా దానికి నీటిని సరఫరా జరిగేదట. ఆ బజార్‌లో అక్కడక్కడ గుర్రాల మండపాలను నేడు కూడా చూడవచ్చు.

సంగీత మండపం : సంగీత మండపానికి సభామండపం అని కూడా పేరుంది. ఉత్సవాలప్పుడు, పండుగల నాడు ఆ మండపంలో సంగీత - నృత్య ప్రదర్శనలు జరిగి వుంటాయి. సంగీత మండపం దాదాపు 4 అడుగుల ఎత్తున్న వేదికపై నిర్మించారు. దక్షిణం, తూర్పు, ఉత్తరం వైపునగల మండపాలు నక్షత్ర ఆకారంలో వున్నాయి. మధ్యలో మండపం విధ్వంసానికి గురయింది. సంగీత మండపంలోని స్తంభాలు 12 అడుగుల ఎత్తుతో చాలా పెద్దగా వున్నాయి. సుమారు 56 స్తంభాలు కలవు. రాతి స్తంభాలు సంగీత ధ్వనులను వినిపిస్తున్నాయి. రాతిస్తంభాలు సంగీత పరికరాలుగా ఉపయోగంలో వుండడం ప్రపంచంలో అత్యంత అరుదైన విషయం. ప్రతి స్తంభంలోనూ 7 చిన్న స్తంభాలున్నాయి. సంగీత ధ్వనులు వినిపించే స్తంభం, శిల్పాలున్న స్తంభం అన్నీ ఒకే రాతిలో మలచినవే. కేవలం 'సరిగమపదని' సప్తస్వరాలు మాత్రమే గాక వివిధ రకాల సంగీత వాయిద్యాల ద్వారా వచ్చే సంగీత ధ్వనులు రాతిస్తంభాలను మీటితే వస్తాయి. ఆ

సుమనోహర శిల్ప రథం

విఠలాలయం ముందున్న రాతిరథం నిర్మాణానికి స్ఫూర్తి ఒడిషాలోని కోణార్క్‌లో గల సూర్య దేవాలయం. సూర్యసన్నిధిని సందర్శించిన శ్రీకృష్ణదేవ రాయలు రాతిరథంను నిర్మింపచేశాడు. రాతిరథం కూడా ఒక గుడి. గర్భగుడి మాదిరిగా నిర్మించారు. రాతిరథంను రూపొందించింది గరుడున్ని నిలపడం కోసం. సాధారణంగా వైష్ణవాలయాల్లో స్వామి వారి మూల విగ్రహానికి ఎదురుగా గరుడుని కొలువు దీరుతాడు. కొన్నిచోట్ల ఆరుబయలులో గరుడ విగ్రహాన్ని నెలకొల్పుతారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని చింతల వెంటరమణ స్వామి గుడిలో గరుడునికి చిన్న గడికట్టారు. నిర్మాణం పూర్తిగా రధాకారంలోనే వుంది. రథచక్రాలను సైతం చెక్కారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు దగ్గరున్న సోమపాళ్యం చెన్నకేశవుని సన్నిధిలోని గరుడగుడి రథాకారంలోనే వుంది. విష్ణువు వాహనమైన గరుత్మంతునికి పురాణాల్లో ఎంతో ప్రాధాన్యం వుంది. విష్ణువు అంశ అయిన విఠలుని గుడి ఎదురుగా గరుడుని కోసం క్రిష్ణరాయలు ఒక అద్భుతాన్ని ఆవిష్కరింపచేశాడు. అది 'ఏకశిలారథం' కాదు. పలు బండరాళ్ళను రథభాగాలుగా మలిచి నిలబెట్టారు. ప్రత్యేకంగా పరిశీలిస్తే తప్ప రాతిరథం పది భాగాలుగా వుందన్న సంగతి తెలియదు. రాతి రథాన్ని రూపొందించడంలో శిల్పులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించారు. గుడి ఉత్సవాల్లో రథోత్సవం ముఖ్యమైనది. చెక్కరథాన్ని చెక్కినట్టే రాతి రథాన్ని సుందర శిల్పాలతో తీర్చిదిద్దారు. గుడిలాగా రథంపై గోపురాన్ని కట్టారు. ప్రఖ్యాత బ్రిటీష్ ఫోటోగ్రాఫర్ అలెగ్జాండర్ గ్రీన్‌లా 1856లో తీసిన ఫోటోలో రాతి రథంపై విమాన గోపురం స్పష్టంగా వుంది. బహుమనీ సేనల దాడుల్లో రథాన్ని లాగుతున్న గుర్రాలు ముక్కలయ్యాయి. ఎక్కడోవున్న ఏనుగుల శిల్పాలను తెచ్చి రథం ముందు వుంచారు. ఒక అడుగు ఎత్తున్న వేదికపై రథాన్ని చక్కని నేర్పుతో కూర్చారు. వేదికపై చిన్నచిన్న శిల్పాలు ఎంతో అందంగా వున్నాయి. దక్షిణాన చిలుకలపై కూర్చున్న అప్సరసలు, రథాలను లాగుతున్న చిలుకల శిల్పాలు, ఉత్తరాన యుద్ధ దృశ్య శిల్ప మాలికలున్నాయి. రథం గోడమధ్య ఉత్తరాన విఠలస్వామి శిల్పం వుంది. వెనుకన గరుడ శిల్పం వుంది. దక్షిణాన నరసింహ స్వామి ప్రహ్లాదుని ఆశీర్వదిస్తున్నట్లుగా వున్న శిల్పం ఆకర్షణీయంగా వుంది. రథచక్రాలపై భాగంలోని యక్షుల శిల్పాలకు ఎర్రని రంగులు వేశారు. మరికొన్ని రేఖాచిత్రాలు న్నాయి. రాతిరథం లోపలిగోడపై గరుత్మంతుని బొమ్మ వుంది. వందలాది సూక్ష్మ శిల్పాలు ఎంతో అందంగా వున్నాయి. రాతిరథం ఓ అద్భుతం. ప్రపంచంలోనే అత్యద్భుత రాతి నిర్మాణం.

విధంగా ప్రత్యేక సంగీత ధ్వనులు స్తంభాల్లో ఉద్భవించడానికి శిల్పులు ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడారో, నేటికీ అంతుపట్టని రహస్యమే. రాతిస్తంభాల్లో ఏదో మతలబు దాగివుందని భ్రమించిన బ్రిటీష్ అధికారులు రెండు స్తంభాలను విరగ్గొట్టి చూశారట. అందులోని సాంకేతికత వారికేమీ అర్థం కాక భారతీయ శిల్ప శాస్త్రవేత్తల మేధాతనాన్ని అభినందించకుండా వుండలేకపోయారట. 'సంగీత మండపం, రాతి రథం రెండు కూడా ప్రపంచంలో అద్భుతాలే' అని రాబర్ట్ సీవెల్ అభిప్రాయపడ్డారు.

సంగీత మండపం ఎదురుగా నిలబడినప్పుడు కుడివైపున వున్న స్తంభంలో సప్తస్వరాలు వినిపిస్తాయి. అదే విధంగా చాలా స్తంభాల్లో సంగీత ధ్వనులు వున్నాయి. కానీ కొన్ని స్తంభాలను ఒక్కో ప్రత్యేక సంగీత వాయిద్యానికి అంకితం చేయడం అద్భుతమైన విషయం. నాటి శిల్పుల, సంగీత కారుల మేధాతనానికి 'అద్భుతం' అనే మాట సరిపోదు. 'సప్తస్వర' స్తంభం పక్కనేగల మరో స్తంభంలో ఒక వైపు పంచతాళ ధ్వని వినిపిస్తుండగా, మరోవైపు ఢమరుకం మోగించిన శబ్దం వస్తుంది. ఐదో స్తంభంలో మృదంగం ఒకవైపు, కేరళ మృదంగం మరోవైపు వినవచ్చు. నాలుగో స్తంభంను సుతారంగా తాకితే జలతరంగిణి శబ్దం 'రింగ్...రింగ్...రింగ్' అంటూ ప్రతిధ్వనిస్తుంది. ఘణ ఘణ మనే గంట శబ్దం వినాలంటే పదకొండో స్తంభాన్ని మీటాలి. 14వ స్తంభాన్ని కొడితే ఘటం ధ్వని వినిపిస్తుంది. వీణ సంగీతాన్ని వినాలంటే 16వ స్తంభాన్ని మోగించాలి. తబలా వాయించాలంటే 24వ స్తంభం వద్దకు వెళ్ళాలి. శంఖనాద శబ్ద ధ్వనికోసం 20వ స్తంభాన్ని చరచాలి. ఆయా స్తంభాల వద్ద సంగీత కారులు వాయిద్యాలను వాయిస్తున్న శిల్పాలున్నాయి. *'సంగీత మండప రాతిస్తంభాల్లో నిక్షిప్తమై వున్న' సంగీత ధ్వనుల గురించి తెలుసుకొంటూవుంటే ఆశ్చర్యానికే ఆశ్చర్యం కలుగుతుంది. శ్రీక్రిష్ణదేవరాయల కళాపిపాసత్వానికి ప్రతీకగా నిల్చిన సంగీత మండపంలో దాగిన రహస్యాలపై విస్తృతంగా పరిశోధనలు చేయాలి. సంగీత మండప ప్రాముఖ్యంపై విశేషంగా ప్రచారం నిర్వహించాలి. మన శిల్పుల ఘనత ప్రపంచంలోని అన్ని మూలలకూ తెలియచేయాలి. ప్రపంచ వ్యాప్తంగా వున్న చారిత్రక, సంగీత పరిశోధకులు విఠలాలయం ముందు బారులు తీరాలి.*

చరిత్ర: విఠలస్వామి గుడిని రెండో దేవరాయలు (క్రీ.శ. 1419-49) కట్టించినట్టు భారత పురావస్తు శాఖ ప్రకటించింది. విస్తరణకు పలువురు రాజులు పాటు పడ్డారని దేవాలయం ముందున్న బోర్డులో పేర్కొన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు (1509-29) శాసనాలు మూడున్నాయి. నిజానికి ప్రధాన ఆలయం (గర్భగుడి, అంతరాళం, ముఖమండపం) మాత్రమే రెండో దేవరాయల

హయాంలో రూపుదిద్దుకొన్నది. ఇక విస్తరణ అంతా శ్రీ క్రిష్ణదేవయాల పాలనలో సాగింది. మహా మండపంగా పిలువబడుతున్న 'సంగీత మండపం' నిర్మాత క్రిష్ణరాయలే. క్రిష్ణరాయలు శ్రీ మహా విష్ణువుకు పరమ భక్తుడు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ క్రిష్ణుడు, విఠలస్వామిలను ఎంతగానో ఆరాధించినట్లు ఆయన దానశాసనాలు తెలుపుతున్నాయి. విఠలాలయంలో నిత్య ధూపదీప నైవేద్యాలు, సంగీత నృత్యోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని, అందుకోసం అవసరమైన రొక్కం సమకూర్చుకోవడానికి హంపి సమీపంలోని సంకలాపురం సహా పలు గ్రామాలను దానంగా ఇస్తున్నట్లు 1513 నాటి శ్రీముఖ నామసంవత్సరం శాసనం తెలుపుతున్నది. సుమారు 2 అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తుగల నిలువు రాయిలో కన్నడ భాషలో శాసనాన్ని రాయించాడు. "శ్రీవిఠల దేవరిగె" అని శాసనం మొదలవుతుంది. ఆలయంలోని అతి పెద్ద శాసనం దక్షిణ ద్వారం కుడి వైపున వుంది. 1513 నాటిదే మరో శాసనం గుడి దక్షిణ గోడపై వుంది. అది కూడా దాన శాసనమే. 1516 ధాతు నామ సంవత్సరం నాటి శాసనంలో క్రిష్ణరాయలు నూరు స్తంభాల మండపాన్ని కట్టించినట్లు గోడపై రాశారు.

శాసనాన్ని కన్నడంలో రాయగా అందులోని భాష తెలుగు. 1516 నవంబర్ నాటికి నూరు స్తంభాల మండప నిర్మాణం పూర్తయింది. 1513లో మొదలుపెట్టిన విఠల స్వామి సన్నిధి విస్తరణ పనులు 1516లో పూర్తయినట్లు తెలుస్తున్నది. సంగీత మండపం, రాతిరథం నిర్మాణం కూడా అదే

సంవత్సరం పూర్తి చేసినట్టుంది. హంపీలోని శ్రీ క్రిష్ణుని కోవెల నిర్మాణానికి 1513 సెప్టెంబర్‌లో క్రిష్ణ రాయలు శ్రీకారం చుట్టాడు. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నుంచి తెచ్చిన బాలక్రిష్ణుని విగ్రహాన్ని 1515 ఫిబ్రవరి 16న క్రిష్ణుని గుడిలో అత్యంత వైభవంగా ప్రతిష్ఠించాడు. 1513 నుంచి 1516 వరకు ఒక వైపు యుద్ధాలు చేస్తూ మరో వైపు ఆలయాల నిర్మాణం విస్తరణ పనులను దిగ్విజయంగా పూర్తి చేశాడు. తూర్పు దేశ దండయాత్ర ఉదయగిరితో మొదలై కటకం దాకా వెళ్ళింది. ఆ విజయోత్సహాన్ని శ్రీక్రిష్ణుని గుడి తూర్పు ద్వార గోపుర శిల్పాల్లో ప్రదర్శింపచేశాడు. ***విఠలాలయం ఎదురుగా రాతిరథం పీఠ భాగంలో యుద్ధ దృశ్యాల సూక్ష్మ శిల్పాలు తూర్పు విజయానికి సంకేతంగా నిలిచాయి.***

ఇక సంగీత మండపం నిర్మాణానికి స్ఫూర్తి ఆస్థాన విద్వాంసుడు బండారు లక్ష్మీనారాయణ. ఆయన రాసిన సంగీత సూర్యోదయం కావ్యం ప్రఖ్యాతి గాంచింది. సంగీత సాహిత్యాలపై ఎంతో మక్కువ వున్నందునే సంగీత మండపాన్ని 'సాహితీ సమరాంగణ సార్వభౌముడు' నిర్మించాడని చెప్పవచ్చు. విజయనగర చరిత్రను ప్రపంచానికి అందించిన రాబర్ట్ సీవెల్ (1845–1925) 'ఏ ఫర్‌గాటన్ ఎంపైర్: విజయనగర్‌లో విఠలాలయాన్ని క్రిష్ణరాయలే నిర్మించాడని పేర్కొన్నాడు. బ్రిటన్‌కు చెందిన సీవెల్ బ్రిటిష్ ఇండియాలో ఎన్నో పదవులను నిర్వహించాడు. బళ్ళారి జిల్లా కలెక్టర్ గానూ పనిచేశాడు. అచ్యుత రాయల దాన శాసనం (1536), అకవీటరాయ శాసనం (1554) విఠల దేవుని గుడిలో వున్నాయి. కళింగ దేశ (నేటి ఒడిషా) రాజులైన గజపతులపై సాధించిన విజయానికి గుర్తుగానే విఠల స్వామి సన్నిధి 'విజయ విఠలాలయం' అయింది.

గుడి : విఠల స్వామి దేవాలయం విజయనగర ఆలయ నిర్మాణ శైలికి ఒక ప్రదర్శనశాల శ్రీ క్రిష్ణదేవరాయల కాలంలో వైభవోన్నతిని చవి చూసింది. ఉత్సవాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు ఎన్నో జరిగాయి. ఆలయానికి విశాలమైన ప్రహరీ గోడ వుంది. పడమర మినహా మిగతా మూడు వైపులా ద్వారాలు, ద్వారాలపై అద్భుతమైన గోపురాలున్నాయి. అందులో దేవతలు, రుషులు తదితర శిల్పాలున్నాయి. గోపురాలన్నీ శిధిలావస్థలో వున్నాయి. తూర్పు ద్వారం గుండా లోనికి ప్రవేశించగానే రాతిరథం కనిపిస్తుంది. కుడి – ఎడమ వైపున మండపాలున్నాయి. రాతిరథం ముందు కుడి పక్కన బాలాలయం వుంది. దేవాలయాన్ని నిర్మించే ముందు ఒక చిన్న గుడిని కట్టి అందులో దేవున్ని ప్రతిష్ఠించి పూజ చేస్తారు. ఆ పక్కనే ఆంజనేయ స్వామి విగ్రహం వుంది. గుడి చుట్టూ గల బస మండపాలన్నీ నేలమట్టమయ్యాయి. గుడి వెనుకన **(మిగతా 36వ పేజీలో)**



1513నాటి శాసనం



1516నాటి శాసనం

తొలి వ్యవసాయ క్షేత్రం కలిబంగాన్

- ప్రొఫెసర్ ఎం.వి. శ్రీనివాస్

కలిబంగాన్ రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లా పిలిబంగాన్ తెహసీల్‌లోని ఒక పట్నం. ఇది ఘగ్గర్ నది ఒడ్డున వుంది. ఈ నదినే సరస్వతీ నదిగా కొందరు పండితులు భావిస్తారు. ఈ పట్నం బికనీర్ నుండి 205కి.మీ. దూరంలో ఉంది. దృషద్వతి, సరస్వతి నదుల సంగమ స్థలంలోని త్రికోణాకర ప్రదేశంలో ఈ పట్నం విలసిల్లింది. సింధులోయ నాగరికత యొక్క ప్రాక్చారిత్రిక లక్షణాలను ఈ స్థలంలోనే మొదటగా, లుయిగీ టెస్సిటోరి గుర్తించాడు. 2003లో ఇక్కడ తవ్వకాలు పూర్తయిన 34 ఏళ్ళ తరువాత భారతపురాతత్వశాఖ నివేదికను ప్రచురించింది. సింధులోయ నాగరికతలో కలిబంగాన్ ఒక పెద్ద ప్రాంతానికి రాజధానిగా ఉండేదని భారత పురాతత్వ సర్వే సంస్థ తవ్వకాల నివేదికలో పేర్కొన్నారు. కలిబంగాన్ ఇక్కడి హోమగుండాలకు, ప్రపంచపు మొట్టమొదటి దున్నిన పొలానికి ప్రసిద్ధమైంది. ఇటలీకి చెందిన ఇండాలజిస్టు లుయిగీ పియో టెస్సిటోరి (1887-1919) కలిబంగాన్ ప్రాక్చరిత్రకు చెందిన స్థలమని గుర్తించాడు.

భారతీయ శాసనాలపై అతడు పరిశోధన చేస్తుండగా, అక్కడి శిథిలాల లక్షణాలను చూసి ఆశ్చర్యపోయాడు. భారత పురాతత్వ సర్వే సంస్థకు సర్ జాన్ మార్షల్ సాయం కోరాడు. ఆ సంస్థ అప్పటికే హరప్పాలో కొన్ని తవ్వకాలు జరిపింది. ఈ శిథిలాలు ప్రాక్చరిత్రకు, మౌర్యులకు పూర్వ కాలానికి చెందినవనీ కనుగొన్నది టెస్సిటోరియే. అప్పటి సంస్కృతి గురించి అతడు భావనలు చేశాడు గానీ, అప్పట్లో ఈ శిథిలాల్లో సింధులోయ నాగరికత దాగి వుందని ఊహించడం సాధ్యం కాని పని. అసలు హరప్ప సంస్కృతిని కనుక్కోవడానికి ఐదేళ్ళ ముందే టెస్సిటోరి మరణించాడు. భారతదేశంలో హరప్పన్ స్థలాల అన్వేషణను భారత పురాతత్వవేత్తలు తీవ్రతరం చేశారు. అమలానంద్ ఘోష్ (ఎఎస్ఐ మాజీ డైరెక్టరు జనరల్) మొదటగా కలిబంగాన్‌ను హరప్ప స్థలంగా గుర్తించి, తవ్వకాలకు ఆదేశాలిచ్చాడు. ఎ.ఎస్.ఐ అప్పటి డైరెక్టర్ బి.బి. లాల్ నేతృత్వంలో బాలకృష్ణ థాపర్, ఎమ్.డి. ఖరే, కె.ఎమ్.శ్రీవాస్తవ, ఎస్.పి. జైన్‌లు 1960 నుండి 1969 వరకు తవ్వకాలు జరిపారు. రెండు పురాతన దిబ్బలను వెలికితీశారు. వీటి వైశాల్యం పావు చదరపు కిలోమీటరు. ఇవి అర కిలోమీరు దాకా విస్తరించాయి. పడమర 9మీ. ఎత్తుతో చిన్న దిబ్బ ఉంది. దీన్ని దుర్గం అన్నారు. తూర్పున ఉన్న పెద్ద దిబ్బ 12 మీ. ఎత్తుతో ఉంది. దీన్ని నగరం అన్నారు. అనుకోకుండా ఈ తవ్వకాలు ఒకదాని తరువాత ఒకటి విలసిల్లిన రెండు వేరువేరు సంస్కృతులను వెలుగులోకి తెచ్చాయి. వీటిలో మొదటిది (కలిబంగాన్ -1) హరప్ప కాలానికి చెందినది. దీనిలో ఆ కాలానికి చెందిన నగర వ్యవస్థ కనిపిస్తోంది. పడమర దిబ్బ యొక్క కింది స్థాయిల్లో మాత్రమే హరప్ప సంస్కృతి ముందు ఆనవాళ్ళు కనిపించాయి. పురాతత్వ సాక్ష్యాల ప్రకారం, ప్రోటో హరప్ప కాలం నాటి (3500 బి.సి - 2500 బి.సి) నుండి హరప్ప కాలం వరకు సింధులోయ నాగరికత ఈ స్థలంలో ఉండేదని తెలుస్తోంది. ఈ తొలిదశను కలిబంగాన్ -1 గా పిలుస్తున్నారు. ఇక్కడ దొరికిన మట్టిపాత్రలవంటివే ఉత్తర భారతంలోని సోతీ గ్రామంలో అనేకం దొరకడంతో కలిబంగాన్-1కు సోతీ సంస్కృతితో సంబంధాలు న్నట్లుగా తెలుస్తోంది. కోట వేరు వేరు కాలాల్లో రెండు సార్లు కట్టారు. తొలుత కోట గోడ 1.9 మీటర్ల వెడల్పుండేది. రెండోసారి కట్టినప్పుడు దాన్ని 3.7 నుండి 4.1 మీటర్లకు పెంచారు. రెండు సార్లు కూడా ఇటుక కొలత 20×20×10 సెం.మీ.గా ఉంది. దుర్గం దిబ్బ (చిన్న దిబ్బ) సమాంతర చతుర్భుజ ఆకారంలో, తూర్పు పడమరలుగా 130 మీటర్ల పొడవుతోను, ఉత్తర దక్షిణాలుగా 260 మీటర్ల పొడవుతోనూ ఉంది. పట్టణ ప్రణాళిక మొహెంజోదారో హరప్పాల పద్ధతిలోనే ఉంది. ఇళ్ళ దిశ, ఇటుకల కొలతలు హరప్ప దశలో వాడిన వాటికంటే బాగా భిన్నంగా వున్నాయి. కోట లోపలి ఇళ్ళను కూడా కోటను కట్టిన ఇటుకలతోనే కట్టారు కలిబంగాన్ శిథిలాలు. మధ్యలో ఉన్న రంధ్రం ద్వారా లోపల ఉన్న ఇటుకల గోడను చూడవచ్చు.

పురాతన పొలం: (బి.బి.లాల్ వివరణ) ఏ త్వకాల్లోనూ కనిపించని అత్యంత పురాతన దున్నిన పొలం క్రీ.పూ. 2800 యొక్క రుజువులు కలిబంగాన్‌లో కనిపించాయి. ఇది ప్రీ హరప్పన్ స్థలానికి ఆగ్నేయంగా కోటకు బయట కనిపించింది. "ప్రస్తుత రాజస్థాన్ యొక్క పశ్చిమ ప్రాంతంలోని కలిబంగాన్‌లో జరిపిన తవ్వకాలలో దున్నిన పొలం కనిపించింది. ప్రపంచంలోనే ఇలాంటి స్థలాల్లో ఇది మొదటిది. ఈ పొలం నిలువుగానూ, అడ్డంగానూ సాళ్ళు సాళ్ళుగా దున్ని వుంది. తూర్పు పడమరలుగా ఉన్న సాళ్ళ మధ్య 30సెం.మీ. అంతరము, ఉత్తర దక్షిణాలుగా దున్నిన సాళ్ళ మధ్య 190 సెం.మీ అంతరమూ ఉంది. ఈ పద్ధతి నేటికీ అనుస రిస్తున్న పద్ధతికి దగ్గరగా ఉండడం విశేషం. ఇలాంటి రెండు పంటలను ఏకకాలంలో పండించేటపుడు ఈ ప్రాంతంలో ఈ పద్ధతినే అనుసరిస్తుంటారు. ఈ స్థలాన్ని భద్రపరచడం కోసం ఈ పొలం ప్రాంతాన్ని మళ్ళీ భర్తీ చేసి, ఆ ప్రాంతం చుట్టూ గుర్తుగా ఉండేందుకు కాంక్రీటు స్తంభాలను పాతారు.

మట్టిపాత్రలు: ఈ తొలిదశకు విలక్షణతను ఇచ్చేది ఇక్కడి మట్టి పాత్రలు. పాత్రలను ఆరు రకాలుగా గుర్తించారు. తరువాతి కాలంలో ఇలాంటివే సోతీలోనూ గమనించారు. వాటన్నిటికి ఎరుపు రంగు వేసి వుంది. వస్తువు - ఎ ను కుమ్మరి సారెపై చేశారు. దానిపై తేలికపాటి నలుపు రంగు వేసి వుంది. అక్కడక్కడా తెలుపు గీతలు వున్నాయి. గీతలు, అర్ధ వృత్తాలు, గడులు, పురుగులు, పూలు,

ఆకులు, చెట్లు, చతురస్రాలూ వారికిష్టమైన బొమ్మలు. మరో వస్తువు ఎరుపు నేపథ్యంపై నలుపు రంగుతో పూలు, జంతువుల బొమ్మలు వేసి వున్నాయి. కొన్నిటిపై వంపుగా ఉన్న గీతుల లేదా అర్ధ వృత్తాలు ఉండగా, చాలా కుండలు ఏ బొమ్మలూ లేకుండా సాదాగా వున్నాయి. కొన్ని పాత్రలు మందంగాను, బలంగానూ ఉన్నాయి. స్టీటైట్ పూసలు, ఆల్చిప్పలు, ఎరుపురాళ్ళు, మట్టి పాత్రలు, రాగి పాత్రలు రాగి, పెంకు, మట్టితో చేసిన గాజులు, మట్టితో చేసిన ఆట బండి, చక్రం, విరిగిన ఎద్దు వంటి వస్తువులు, ఎముక పొన్ను, రాగి చాకులు, గొడ్డలి మొదలైనవి తవ్వకాల్లో దొరికాయి. బొమ్మ బండ్లు, కలిబంగాన్ తొలిదశలో రవాణాకు బండ్లను ఉపయోగించేవారని సూచిస్తున్నాయి.

హోమగుండాలు: కలిబంగాన్‌లో హోమ గుండాలు కనిపించాయి. ఇవి లోథాల్‌లో దొరికిన వాటిని పోలి ఉన్నాయి. ఇవి కర్మకాండలకు తప్ప మరో రకంగా ఉపయోగపడవని ఎస్.ఆర్.రావు భావించారు. నాటి ప్రజలు అగ్నిదేవుణ్ణి పూజించే వారని తెలుస్తోంది. అయితే, దేవతామాతను పూజించే ఆనవాళ్ళు ఇక్కడ కనిపించలేదు. మొత్తం సింధు లోయ నాగరికత స్థలాల్లో దేవతామాతను పూజించని స్థలం ఇది ఒక్కటే. కోట లోపల ఇటుకలతో కట్టిన ఐదారు వేదికలున్నాయి. వాటి మధ్య నడవాలున్నాయి. ఈ వేదికలు ఎక్కేందుకు మెట్లున్నాయి. దీర్ఘచతురస్రాకారం, అండాకారంలో ఉన్న హోమకుండాల ఆనవాళ్ళు మాత్రం సందేహాతీతంగా తెలుస్తున్నాయి. ఈ హోమ గుండాలు కాల్చిన ఇటుకలతో చేశారు. ఈ హోమ గుండాల మధ్యలో స్తంభం ఉంది. అన్ని గుండాలలో మట్టిపిండాలు వున్నాయి. దిగువ పట్నంలోని ఇళ్ళలో కూడా ఇలాంటి హోమ గుండాలున్నాయి. ఈ గుండాల ఆకృతి వేదకాలంనాటి హోమగుండాలను పోలి వుంది. కొన్ని హోమగుండాల్లో జంతువుల అవశేషాలు కనిపించాయి. జంతు బలి జరిగేదని ఇది సూచిస్తోంది. పురాతత్వ శాఖవారి అభిప్రాయం ఇలా ఉంది. "పట్నంలోని పై రెండు ముఖ్యమైన భాగాలతో పాటు, అక్కడ ఓ మూడో భాగం కూడా ఉంది. దిగువ పట్నం నుంచి 80 మీటర్లు ఉత్తరంగా వున్న ఈ నిర్మాణంలో నాలుగైదు హోమ గుండాలున్నాయి. ఈ ఒంటరి నిర్మాణాన్ని బహుశా కర్మకాండలకు వాడేవాళ్ళు. హోమ గుండాలకు కొంత దూరంలో ఒక బావి, స్నానఘట్టాల అవశేషాలూ కనిపించాయి. కర్మకాండల్లో సంప్రదాయక స్నానం ఒక భాగమని ఇది సూచిస్తోంది. ఈ నిర్మాణాలను హోమకుండాలుగా భావించడం వివాదాస్పదమై నది. ఇతర స్థలాల్లో జరిగిన తవ్వకాల్లో ఇలాంటి కుండాలే బయల్పడినపుడు వాటిని వంట పొయ్యిలగాను, మట్టి పొంతలుగానూ భావించారు.

చక్కగా, పేర్చినట్లున్న వీధులు నాలుగు ప్రధాన దిక్కుల్లో ఉన్నాయి. (కలిబంగాన్‌లో) ఈ వీధుల వెడల్పు కూడా ఒక ప్రత్యేకించిన ఒక నిష్పత్తిలో వున్నాయి. అంటే, అతి సన్నటి సందు వెడల్పు ఒకటి అయితే, మిగతా వీధులు దాని కంటే రెండు రెట్లు, మూడు రెట్లు, నాలుగు రెట్లు... ఇలా వున్నాయి. అలాంటి పట్టణ ప్రణాళిక ఆనాటి పశ్చిమాసియాలో మరెక్కడా కానరాదు. దిగువ పట్నం తూర్పు పడమరలుగా 239మీ పొడవు వుంది. 8 ప్రధాన మార్గాలను -5 ఉత్తర -దక్షిణ దిశగాను, 3 తూర్పు - పడమర దిశగానూ గుర్తించారు. మరి కొన్ని తూర్పు పడమర మార్గాలు ఇంకా తవ్వకాలు జరగని స్థలంలో ఉండి ఉంటాయని భావిస్తున్నారు. రెండవ తూర్పు - పడమర మార్గం వంపుగా సాగి, మొదటి మార్గాన్ని ఈశాన్య కొసన (నదివైపున) కలిసింది. అక్కడ ఒక ప్రవేశ ద్వారం ఉంది. రహదారులు 7.2 మీటర్ల వెడల్పున్న ప్రధాన మార్గాల నుండి 1.8 మీటర్ల వెడలుప్పున్న సన్నటి సందుల వరకూ ఉన్నాయి. వీధుల చివర్ల ప్రమాదాలను నివారించేందుకుగాను అడ్డు స్తంభాలనుంచారు.

ఇండ్లు: పట్టణ ప్రణాళిక లాగానే, నివాసాలు కూడా ఇతర హరప్పన్ స్థలాల పద్ధతిలోనే ఉన్నాయి. చదరంగం బల్ల లాంటి గ్రిడ్ వ్యవస్థ వలన, ఇళ్ళన్నీ రెండు లేదా మూడు, రోడ్లు లేదా సందులకు అభిముఖంగా ఉంటాయి. కొన్ని ఇళ్ళల్లో బావి కూడా వుంది. ఒక ఇంట్లో మిద్దెపైకి వెళ్ళేందుకు మెట్లు కూడా వున్నాయి. ఇళ్ళను 30×15×7.5సెం.మీ. కొలతలు గల మట్టి ఇటుకలతో కట్టారు (ఇవి కోట గోడ యొక్క రెండవ నిర్మాణ దశలో వాడిన ఇటుకల లాంటివే). హోమగుండాలతో పాటు, మురుగు నీటి కాలువలకు, బావులకు, స్నాన ఘట్టాలకు, ద్వారబంధాలకూ కాల్చిన ఇటుకలను వాడారు. గదుల నేలను మట్టితో అలికారు. కొన్ని చోట్ల మట్టి ఇటుకలు, మట్టి పిడకలనూ వాడారు. ఒక ఇంట్లోని నేలను కాల్చిన పెంకులతో నిర్మించి, వాటికి జ్యామితీయ గుర్తులు వేశారు. కలిబంగాన్‌కు చెందిన టెర్రాకొట వస్తువుల్లో అత్యుత్తమైనది ముందుకు దూకుతున్న భంగిమలో ఉన్న ఎద్దు బొమ్మ. హరప్పా కాలానికి చెందిన వాస్తవికమైన, శక్తి వంతమైన జానపద కళను" ఇది ప్రతిబింబిస్తోంది. ఇక్కడ అనేక టెర్రాకొట గాజులు కూడా లభించాయి. ఈ కాలానికి చెందిన అనేక ముద్రలు దొరికాయి. అన్నిటికంటే చెప్పుకోవాల్సిన ది, ఒక స్థూపాకార ముద్ర. దీనిపై ఈటెలతో యుద్ధం చేస్తున్న పురుషుల మధ్య ఉన్న ఒక స్త్రీ బొమ్మ వుంది.

స్మశానం: మూడు రకాల ఖనన వ్యవస్థలు ఇక్కడ ఉన్నట్లు శ్మశానంలో దొరికిన ఆధారాలతో తెలుస్తోంది. ఈ శ్మశానం కోటకు 300మీటర్లు దూరంలో ఉంది. అక్కడ 34 సమాధులు కనిపించాయి. ఖననం దీర్ఘచతురస్రాకార, లేదా అండాకార గుంతల్లో చేశారు. శవాన్ని నిటారుగా పడుకోబెట్టారు. తల ఉత్తరానికి, మట్టి పాత్రల మధ్య పెట్టారు. ఒక సమాధిలో ఈ పాత్రల మధ్య ఒక రాగి అద్దం దొరికింది. శవాన్ని ఉంచాక, మట్టితో నింపారు. ఒక బాల శవానికి పుర్రెలో ఆరు రంధ్రాలు వున్నాయి. ఈ సమాధుల నుండి అనేక సాక్ష్యాలను సేకరించారు. కొన్ని సమాధుల్లో పూసలు, పెంకులు, మొదలైనవి కనిపించాయి. దీర్ఘచతురస్రాకార, లేదా అండాకార గుంతల్లో మట్టి పాత్రలు, ఇతర ఖనన సామాగ్రి వుంది.

కలిబంగాన్ అంటే నల్ల గాజులు అని పంజాబీలో అర్థం. కాలీబంగా అనేది అసలు మాట. కొద్ది దూరంలో పీలీబంగా అనే పట్నం ఉంది. దాని అర్థం పసుపు రంగు గాజులు. మ్యూజియంను 1983లో భారతపురాతత్వ శాఖ ఏర్పాటు చేసింది. 1961-69లలో జరిపిన తవ్వకాలలో బయల్పడిన వస్తువులను ఈ మ్యూజియంలో వుంచారు.

(రచయిత మైసూరు విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం విశ్రాంత ఆచార్యులు)



తెలంగాణలో బౌద్ధ క్షేత్రాలు

బుద్ధుడు నేటి నేపాల్ సమీపంలోని లుంబిని వనములో జన్మించి, బీహారులోని కపిలవస్తు నగరంలో పెరిగాడు. అతడు ప్రవచించిన ధర్మానికి ఆ రోజుల్లోనే స్వాగతం పలికింది తెలంగాణా ప్రాంతం. గోదావరి నది తీరాన అస్మక, ముళక జానపదాలతో నేటి బోధన్, కవితవనంలో తెలంగాణాలోని నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ ప్రాంతాలలో ‘బావరి’ పండితుడు నివాసమేర్పర్చుకున్నాడని జాతక కథలు తెలుపుతున్నాయి.

■ డాక్టర్ గూడెల్లి చంద్రారెడ్డి

ఆ రోజుల్లో ఉత్తర భారతదేశంలో బుద్ధుని గూర్చి, అతని జ్ఞాన ధర్మాలను ఇతరులు ద్వారా బావరి విన్నాడు. బుద్ధుని దార్శనికతను పరిశీలించి, ప్రశ్నించి రావల్సిందని తన 16 మంది శిష్యులను బుద్ధుని వద్దకు పంపాడని సుత్తనిపాతలోని పారాయణం పేర్కొంటున్నది. ఆ 16 మంది బావరి శిష్యులు గొప్ప పండితులు, ధ్యానులు వారు ఉత్తరం ప్రయాణించి రాజగృహం యందు బుద్ధుని దర్శించారు. బుద్ధున్ని ప్రశ్నిస్తే ఆయన సమాధానాలు విని సంతృప్తికరమైన సమాధానాలతో అనుమానాలను తొలగించుకొని పరివర్తనము చెంది ఆకర్షితులైనారు. కోరికలను (తృష్ణమ) నాశనము చేసే నిర్వాణాన్ని పొందే శాశ్వత, సమ్యక్, అనుపమ ధర్మాన్ని బుద్ధుడు వారికి బోధించాడు. 16 మంది శిష్యులలో 15 మంది అక్కడే బుద్ధునితో నిలిచి పోగా, 16వ వాడైన పింగళి (బావరి మేనల్లుడు) మాత్రమే తిరిగి తెలంగాణా ప్రాంతానికి వచ్చి గురువు బావరికి బుద్ధ ధర్మాన్ని వివరించాడు. అది విన్న బావరి కూడా బుద్ధ - ధర్మ సాక్షాత్కారం పొంది అర్హతుడైనాడు. ఈ విధంగా బౌద్ధం బుద్ధుని జీవితకాలంలోనే అశోకుని కంటే 218 సంవత్సరముల ముందే తెలంగాణాలో ప్రవేశించింది. మౌర్యుల కాలంలో ఆంధ్రజాతి సామంత రాజులు, శాతావాహనుల, ఇక్ష్వాకుల, విష్ణుకుండినిల, చాళుక్యుల కాలంలో బౌద్ధం క్రీ.పూ. 300 సంవత్సరముల నుండి. క్రీ.శ. 700 సంవత్సరముల వరకు తెలంగాణా ప్రజల జీవితాన్ని చాలా ప్రభావితం చేసింది. బౌద్ధంలోని పంచశీల, హేతుబద్ధత, సారళ్యత, మానవత, సమానత్వం, దయ, ప్రేమ, కరుణ, మమత, మైత్రి, ఉపేక్షలు, నీతి, నియమం, ఎవరికైనా ఆచరణీయాలే. తెలంగాణా సమాజంలో వేద పండితులు సమాజములో వర్ణ వ్యవస్థ ఏర్పరచి వర్గం, కులం, గోత్రలతో హీనం చేయగా, బుద్ధుని త్రిరత్నాలైన బుద్ధం, ధర్మం, సంఘంలో తృప్తిపడి తెలంగాణా సమాజం బౌద్ధానికి సాదర స్వాగతం పలికింది.

తెలంగాణాలో ఇంతవరకు 15 బౌద్ధ క్షేత్రాలను పురావస్తు శాఖ వారు కనుగొని త్రవ్వకాలు చేపట్టి వెలుగులోకి తెచ్చారు. అవి ధూళికట్ట, కోటిలింగాల, పాషిగామ్, స్తంభంపల్లి, కొండాపూర్, తిరుమల గిరి, గాజుల బండ, ఫణిగిరి, వర్ధమానకోట, యేలేశ్వరం, నేలకొండపల్లి, ముదిగొండ, కారుకొండ, చైతన్య పురి, తుమ్మలగూడెం. ఈ బౌద్ధ క్షేత్రాలు క్రీ.పూ. 3వ శతాబ్దం నుండి క్రీ.శ. 5-6 శతాబ్ధి వరకు వైభవంగా వెలిగాయి. తెలంగాణాయే శాతావాహనులకు మొదటి రాజ్యం రాజధాని కోటిలింగాలు. పై పేర్కొన్న బౌద్ధక్షేత్రాలలో శాసనాలు, నాణెములు, స్థూపాలు, చైత్యములు, బౌద్ధ శిల్పాలు, చిత్రకళలు, బౌద్ధ బిక్షువుల నివాసాలు, చైత్య గృహాలు, విహారాలు, జన ఆవాసాలు మొదలగునవి బయల్పడినవి. హైద్రాబాద్‌లోని చైతన్యపురిలో క్రీ.శ. 4-5 నాటి విష్ణుకుండినల గోవిందరాజు విహారం, పుదగిరి విహారాలు ఉన్నట్లు శాసనం తులుపుతున్నది. గుహలు, స్థూపాలు, చైత్యాలు కూడా బయల్పడినవి. ఇవి మూసి నది ప్రక్కన గలవు. 1992లో హుస్సేను సాగర్ మధ్యలో జిబ్రాల్టర్ రాక్‌పై 59 అడుగుల బుద్ధుని విగ్రహాన్ని నెలకొల్పారు. లుంబిని వనం 1996లో అందమైన ఉద్యానవనంగా పెంచారు. ఆనంద బుద్ధ విహార్ 2 అంతస్తులతో నిర్మితమైనది. ఇది ఉన్న ప్రాంతాన్ని మహేంద్ర హిల్స్ అంటారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ప్రతిమలు, ధర్మచక్రం, బోధివృక్షం మొదలగు శిల్పాలు లభించాయి. క్రీ. పూ. 2-1 శతాబ్దాల కాలంలో ఈ నిర్మితమైన స్థూపాలు, గుహలలో పేయింటింగ్ చేసినారు. వరంగల్‌లోని గీసుకొండ (నల్లబెల్లి మండలం)లో బుద్ధుని ప్రతిమ బయల్పడినది. కరీంనగర్‌కు 30 కి.మీ. దూరంలో ధూళికట్ట వద్ద మహాస్థూపం వుంది. విహారము, నాగముచిలింద, యక్ష శిల్పాలతో పాటు ధర్మచక్రం, పద్మం, మోడల్ స్థూపం, బోధి వృక్షం, బుద్ధ పాదాలు మొదలైన శిల్పాలు కలవు. క్రీ.పూ. 2వ శతాబ్దం నాటి శాసనాలు లభించినవి. వెలగటూరు మండలంలోని కోటిలింగాల శాతవాహ నుల తొలి రాజధాని అతి ప్రాచీన బౌద్ధ నగరం. అశోకుని కన్న ముందే ఈ స్థూప నిర్మాణం జరుగగా క్రీ.శ. 4వ శతాబ్దంలో దీనిని పునరుద్ధరించారు. పాశిగామ్‌లో స్థూప చైత్యము, చైత్యగృహం, చలువరాతి ఫలకలపై పూర్ణఘటం, పద్మం, సింహం, ఏనుగు, జింక శిల్పాలు చెక్కారు. పెదబంకూర్‌లో స్థూపాలు, రోమన్, శాతవాహన నాణెములు లభించాయి. మెదక్ జిల్లాలో హైద్రాబాద్‌కు 60 కి.మీ దూరంలో కొండాపూర్ గ్రామంలో అతిముఖ్యమైన బౌద్ధక్షేత్రం వెలుగు చూసింది. క్రీ.పూ. 3-2 నుండి క్రీ.శ. 7వ శతాబ్ధి వరకు ఈ క్షేత్రం వర్ధిల్లింది. ఇచ్చట స్థూపాలు, చైత్యాలు, విహారాలు, రోమన్, శాతవాహనుల నాణెములు బయల్పడినవి. నల్గొండ జిల్లాలోని ఫణిగిరి, వర్ధమానకోట, గాజులబండ, యేలేశ్వరం లో స్తూపాలు, చైత్యాలు, విహారాలు బయల్పడ్డాయి.

(రచయిత విశ్రాంత అధ్యాపకుడు)

నేలకొండపల్లి స్థూపం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
గౌ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

ఆన్‌లైన్ మార్కెటింగ్ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం

- మొట్టమొదటగా 10 మార్కెట్‌లను ఆన్‌లైనలోకి తేవడం జరిగింది. అవి హిందూపురం, కళ్యాణదుర్గం, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, కడప, గుంటూరు, దుగ్గిరాల, ఏలూరు మరియు అనకాపల్లి
- రైతులు పండించిన సరుకు ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆన్‌లైన్‌లో అమ్మకం చేయవచ్చును. దీనివలన అనేక లాభాలు కలవు.
- దూర ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు ఆన్‌లైన్‌లో కొనుగోలులో పాల్గొనుట వలన రైతులకు పోటీ ధర లభించును. సరుకు నాణ్యతను బట్టి ధర లభించును. శుభ్రపరచి, నాణ్యతగల సరుకు అమ్మకమునకు తెచ్చినట్లైతే అధికధర లభించును.
- మార్కెటింగ్ డైరెక్టర్ ద్వారా గుర్తించబడిన (నోటిఫై చేసిన) అన్ని సౌకర్యాలుగల గోదాములు, కోల్డ్ స్టోరేజీల్లో వున్న సరుకు కూడా ఆన్‌లైన్ ద్వారా అమ్మకం చేయుటకువీలు కల్పించబడును.
- ఎలక్ట్రానిక్ తూకం ద్వారా సరుకు తూకం వేయబడుతుంది. అమ్మకపు ధర, సరుకు పరిమాణముతో సహా ఇతర వివరాలతో అమ్మకపు పట్టి ఆటోమేటిక్‌గా ప్రింటు కాబడుతుంది.
- రైతు యొక్క చిరునామా, మొబైల్ నెంబర్, బ్యాంకు ఖాతా మొదలగు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడును. రైతులకు వారికి లభించిన ధర ఎస్.ఎం.ఎస్. ద్వారా తెలియజేయబడును.
- అమ్మకపు విలువ రైతు ఖాతాకు నేరుగా ఆన్‌లైన్ ద్వారా జమ చేయుటకు అవకాశముంది.

కమిషనర్ మరియు సంచాలకుడు
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ఆం.ప్ర. ప్రభుత్వం
చుట్టుగుంట, పాతమిర్చి యార్డు ఆవరణం, **గుంటూరు.**

విఠలాలయం

(31వ పేజి తరువాయి)

అమ్మవారి ఆలయం వుంది. శ్రీక్రిష్ణదేవ రాయలు కట్టించిన కల్యాణ మండపం ఎంతో శోభాయమానంగా వుంది. గర్భగుడి, అంతరాళం, ముఖమండపం, మహామండపం (సంగీత – సభామండపం) లతో విఠలస్వామి సన్నిధి సంపూర్ణంగా వుంది. మండపాలన్నీ అద్భుత స్తంభాలతో అత్యద్భుత శిల్ప సంపదతో అలరారుతున్నాయి. సంగీత మండపం మధ్యలో కూల్చివేతకు గురయింది. గర్భగుడి చుట్టూ వైకుంఠ ద్వారం వుంది. ఏటా వైకుంఠ ఏకాదశి, ద్వాదశినాడు మాత్రమే వైకుంఠ ద్వారంలో ప్రదక్షిణం వుంటుంది. వైకుంఠ ప్రదక్షిణా పథం గర్భగుడి కంటే చాలా దిగువన (పాతాళంలో) వుంది. గర్భగుడి గోడలపై 'కుంభ పంకజాలు' చాలా చక్కగా వున్నాయి. విజయనగర ఆలయాల శిల్ప శైలిలో అవి ప్రధానం. కలశంలోనుంచి తీగ బయటకు వచ్చి పుష్పం వికసించే విధంగా వుంటుంది. శిల్పాలు లేని పెద్ద పెద్ద స్తంభాలు వైకుంఠ ద్వారంలో వున్నాయి. గర్భగుడిలో విగ్రహం లేదు. విఠలస్వామిని ప్రతిష్ఠించిన వేదిక మాత్రమే వుంది. తళ్ళికోట యుద్ధం (1565) లో అరవీటి రామరాయలు (క్రిష్ణరాయల అల్లుడు) దారుణ హత్యకు గురికావడంతో విజయనగరం ధ్వంసమయింది. బహమనీల సైన్యం ఆరు నెలల పాటు హంపీనగరాన్ని భస్మీ పటలం చేసింది. విధ్వంసానికి గురయిన అత్యద్భుత కట్టడాల్లో విఠలాలయం రాతిరథం వున్నాయి.

శిల్ప సంపద : విఠలాలయ ద్వార గోపురాలు, ముఖ మండపం, సంగీత మండపం, కల్యాణ మండపం, ఉత్సవ మండపాల్లోని స్తంభాలు, గుడి బయట గోడలు, మండపాల పీఠాలు, రాతిరథంలో వున్న శిల్ప సంపద శోభ గురించి వర్ణించడానికి పదాలు చాలవు. శ్రీ మహావిష్ణువు, శ్రీ వేంకటేశ్వరుడు, నరసింహుడు, శ్రీరాముడు, శ్రీక్రిష్ణుడు, విఠల దేవుడు, వేణుగోపాలుడు, గరుడుడు.... దేవతామూర్తులు భక్తి పారవశ్యంలో ముంచెత్తుతాయి. రావణ బ్రహ్మ, సింహాలు, ఏనుగులు, గుర్రాలు, హంసలు, చిలుకలు, వివిధ రకాల యుద్ధ పరికరాలు – సైనికుల విన్యాసాలు, వస్త్రాలంకరణ, పూల తీగలు, పూలు, పద్మ పత్రాలు గుర్రాలను ప్రదర్శిస్తున్న విదేశీ వ్యాపారుల శిల్పాలు సుమనోహరంగా వున్నాయి. గుడి దక్షిణ గోడపై గల విఠల స్వామి శిల్పం, సంగీత మండపం పీఠ భాగంలో దక్షిణాన శ్రీరాముని శిల్పం, రాతి రథం ఉత్తర గోడపై విఠల దేవుడు, దక్షిణాన నరసింహుని శిల్పాలు చూపరులను కట్టిపడేస్తాయి. యాళి శిల్పాలు ఎంతో గంభీరంగా వున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే విఠలస్వామి సన్నిధిలో వున్నంత నాణ్యమైన సూక్ష్మ శిల్పం హంపిలో మరే ఆలయంలో లేదనడం అతిశయోక్తి కాదు. అంతటి అపురూప శిల్ప సంపదను సృష్టించిన శిల్పులకు, వారిని పోషించిన ప్రభువులకు ఖచ్చితంగా జోహారులర్పించవలసిందే.

కాగా విఠలాలయ దక్షిణ ద్వారం నుంచి బయటకు రాగానే ఎదురుగా ఒక గుడి కనిపిస్తుంది. కొన్ని అడుగుల దూరంలోనే ఒక వైష్ణవాలయం వుంది. ఆ గుడిలో చాలా శాసనాలున్నాయి. ఇంకొంచెం ముందుకు వెళ్ళితే రాయలవారి తులాభారస్తంభాలున్నాయి. ఎదురుగా చూస్తే ఒక శిథిల దేవాలయం కోట పడమర ప్రవేశ ద్వారం కనిపిస్తాయి. పక్కనే గల తుంగభద్ర నది వొంపు సొంపులను తనివి తీరా ఆస్వాదించవచ్చు. హంపి విఠలాలయ సందర్శనం జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన యాత్ర. మరెందుకు ఆలస్యం. హంపికి వెళ్ళడానికి తయారుకండి. మండే ఎండల సంగతి మరిచిపోకండి.

(రచయిత చారిత్రక పరిశోధకుడు)

STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF THE THE NEWS PAPER

TOURISM NEWS

FORM IV (See Rule 8)

1. Place of publication	:	Tirupati
2. Periodicity of its publication	:	Bi-Monthly
3. Printer's Name	:	MyNaa Swamy
Nationality	:	Indian
Address	:	# 19-12-372, 1st Floor, Bairagipatteda, Tirupati–517 501
4. Publisher's Name	:	MyNaa Swamy
Nationality	:	Indian
Address	:	# 19-12-372, 1st Floor, Bairagipatteda, Tirupati – 517 501
5. Editor's Name	:	MyNaa Swamy
Nationality	:	Indian
Address	:	# 19-12-372, 1st Floor, Bairagipatteda, Tirupati – 517 501

Names and addresses of individuals who own the News Paper and partners or shareholders holding more than one per cent of the total capital.

I, MyNaa Swamy hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 1st March 2017 Signature of Publisher

Sd/- ***MynaaSwamy***

పర్యాటక సమగ్ర అభివృద్ధిపై సదస్సు

పభుత్వ, ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యంతో కరీంనగర్ పూర్వ జిల్లా పరిధిలో సమగ్ర పర్యాటక అభివృద్ధి సాధ్యమేనని కరీంనగర్ జిల్లా టూరిజం అభివృద్ధి, ప్రచారం అనే అంశంపై ఇటీవల జరిగిన సదస్సులో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. దేవాలయాలు, కోటలు, ఖిల్లాలు, గుడులు, జల ప్రాజెక్టులు, చెరువులు, అడవులు వున్నాయని, వాటిని అభివృద్ధి చేయడం వల్ల టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లేనని వక్తలు పేర్కొన్నారు. ఈ సదస్సులో కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం, ఉస్మానియా, కాకతీయ, మహాత్మా గాంధీ యూనివర్శిటీలకు చెందిన ఆచార్యులతో పాటు, చరిత్రకారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని, పత్ర సమర్పణలు చేశారు.

తెలంగాణా ప్రభుత్వ టూరిజం శాఖ వారి సహకారంతో, టూరిజం న్యూస్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ పి.జి. కళాశాలలో సదస్సు జరిగింది. రెండు పూటలా జరిగిన సదస్సులో పరిశోధకులు పత్ర సమర్పణలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతాన్ని అప్పటి పాలకులు పూర్తిగా విస్మరించారని, ప్రత్యేక తెలం గాణా రాష్ట్రావిర్భావం తర్వాత టూరిజం, సాంస్కృతిక రంగాలకు టిఆర్ఎస్ పాలకులు పెద్ద పీట వేస్తున్నారని, సదస్సును ప్రారంభిం చిన కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. కరీంనగర్ సమీపంలోని ఎలగందుల ఖిల్లాలో 4 కోట్ల అంచనా వ్యయంతో సౌండ్ అండ్ లైట్‌షో ఏర్పాటయింది. కరీంనగర్‌లో మానేర్ ఢ్యాం సుందరీకరణ, గార్డెన్ ఏర్పాటు, బోటింగ్ సౌకర్యం వంటి టూరిజం అభివృద్ధి పనులకు ప్రభు త్వం ముందుకు వచ్చిందని మేయర్ అన్నారు. ఇక్కడి గిద్దె పెరుమాళ్ళ వినాయక దేవాలయం కాణి పాకం వినాయకుడంత విశిష్టతలు కలిగివుందని ఆయన అన్నారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు ఎలగందుల ఖిల్లా చూడడానికి తాను ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తానని మేయర్ హామీ ఇచ్చారు. జిల్లాలో వివిధ దేవాలయాల అభివృద్ధి వల్ల ఆధ్యాత్మిక టూరిజం బలోపేతం కానుందని ఆయన అన్నారు. టూరిజం ఎల్లలు లేనిదని, దక్షిణ భారతదేశానికే తలమానికమైన శాతవాహన రాజుల కోటిలింగాల చారిత్రక ప్రదేశం ఈ పూర్వ జిల్లా సొంతమని, ఈ ప్రాంతంలోని కోటలు, ఖిల్లాలు, అటవీప్రాంతాలు, అభయారణ్యాల అభివృద్ధికి టూరిజం, ప్రయివేట్ రంగాల భాగస్వామ్యం కావాలని, ఇందులకై నిపుణులతో సరైన అధ్యయనం జరగాలని సదస్సు నిర్వాహకులైన 'టూరిజం న్యూస్' సంపాదకుడు మైనాస్వామి సూచించారు. సదస్సు ఉద్దేశ్యాలను ఆయన వివరించారు. కోటిలింగాల వంటి చారిత్రక ప్రదేశాన్ని, శాతవాహన రాజైన గౌతమిపుత్ర శాతకర్ణిని, బొమ్మలమ్మ గుట్టల ప్రత్యేకతలను వివరిస్తూ కవర్ కథనాలను ప్రచురించానని తెలిపారు. చారిత్రక, సాంస్కృతిక వారసత్వం సమృద్ధిగా కల ఈ జిల్లాకు మంచి భవిష్యత్తు వుందని అన్నారు. జిల్లా టూరిజం అధికారి ఆర్. వేంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ సెమినార్‌లో చర్చించి, ఆమోదించిన తీర్మానాలను రాష్ట్ర టూరిజం

కార్యదర్శికి నివేదిక రూపంలో అందజేయ నున్నట్లు తెలిపారు. పూర్వ జిల్లా అభివృద్ధికి సదస్సు చక్కటి ప్రోత్సాహక, ప్రచార వేదికగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని ప్రధాన జలవనరైన మానేర్ ఢ్యాం సుందరీకరణ ప్రాజెక్టు అమలు వల్ల టూరిజం ఆకర్షణ పెరుగుతుందని అన్నారు. కార్పోరేటర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ, ఉజ్వల పార్కు సమీపంలో పదికోట్లతో హరిత హెూటల్ మంజూరైందని అన్నారు. సదస్సుకు మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి వల్ల ఆర్థిక వ్యవస్థ మెరుగుతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని డా.శ్రీలక్ష్మి వివరించారు. సదస్సు ఈ ప్రాంత టూరిజం అభివృద్ధికి, ప్రచారానికి ఒక సోపానం లాంటిదని ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా జిల్లాలోని చారిత్రక ప్రాంతమైన బొమ్మలమ్మ గుట్ట ముఖ చిత్రంతో ప్రచురించిన టూరిజం న్యూస్ 60వ సంచికను మేయర్ రవీందర్ సింగ్, మాజీ ఎమ్మెల్యే బొమ్మా వెంకటేశ్వర్లు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు బాలకిషన్, కార్పొరేటర్‌లు సునీల్‌రావు, ఎడ్ల అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, చరిత్ర విభాగం అధిపతి కోట కిషన్ రెడ్డి, డా. గుజ్జేటి తిరుపతి తదితరులు ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్శిటీ అకాడమిక్ స్టాఫ్ కాలేజి డైరెక్టర్ ఆచార్యులు బాలకిషన్ మాట్లాడుతూ, కరీంనగర్ పూర్వ జిల్లాలోని చారిత్రక ప్రదేశాలలో తవ్వకాలు

జరిపి, టూరిజం ఆకర్షణగా తీర్చిదిద్దాలని అన్నారు. పతంగుల పండుగను అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ ఇటీవల నిర్వహించడం ముదావహమని, టూరిజం ప్రచారం హోటల్, విమానాశ్రయం ఏర్పాటు వంటి సౌకర్యాలు మెరుగైతే ఇక్కడికి విదేశీయులు వచ్చే అవకాశముంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు నిధులు సరిపడ విడుదల చేయలేదని, బెంగుళూర్ – మైసూర్ లాగా ఇక్కడ అభివృద్ధి జరగాలని మాజీ ఎమ్మెల్యే బొమ్మావెంకటేశ్వర్లు అన్నారు. టూరిజం రంగ అధ్యయన నిపుణులు డా.గుజ్జేటి తిరుపతి పత్ర సమర్పణ చేస్తు, హెరిటేజ్ – కల్చరల్, గ్రామీణ, ట్రైబల్ టూరిజం అభివృద్ధికి వీలుందని అన్నారు. ఫిలిగ్రికళ, రామగిరికోట, ఎలగందుల కోట వంటివి అభివృద్ధి చేయాలని సూచించారు. రామగిరి కోట ప్రపంచంలోనే అపూర్వ వనమూలికలకు నిలయమని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు కె.వి. నరేందర్ పత్ర సమర్పణ చేస్తు, స్ట్రాటజీ టూరిజం రంగాభివృద్ధికి ఈ ప్రాంతం అనువైందని, హైదరాబాద్ సమీపంలో వుండడం వల్ల విదేశీ టూరిస్టులను బాగా ఆకర్షించవచ్చునని అన్నారు. టూరిజం ప్రస్తుతం కాలంలో విశేషంగా ఆదరణ పొందే లాభసాటి ఉపాధి కల్పనా రంగమని అన్నారు. చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్రశర్మ పత్ర సమర్పణ చేస్తూ, జిల్లాలోని గోదావరీ తీరం వెంట జైన, బౌద్ధ, వైదిక మతాలు అభివృద్ధి చెందాయని, ఈ జిల్లా చారిత్రిక, సాంస్కృతిక వైభవ ప్రతీకని, ఇక్కడ చారిత్రిక, ఫిలిగ్రి టూరిజానికి విస్తృతి వుందని, ఇటీవల మహారాష్ట్రలోని సిరివంచ – కాళేశ్వర క్షేత్రాన్ని కలుపుతూ వంతెన పూర్తయిందని అన్నారు. రైల్వేలైన్ అభివృద్ధి చెందితే ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోతుందని అన్నారు. నల్లగొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంకు చెందిన డా.జి.జయప్రకాష్ నారాయణ పత్ర సమర్పణ చేస్తూ బాధ్యతాయుతమైన టూరిజం గురించి ప్రసంగించారు.

ముగింపు సభ: కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత ముగింపుసభకు విచ్చేసి, పత్ర సమర్పకులను, సదస్సుకు సహకరించిన వారిని శాలువాలు కప్పి, జ్ఞాపికలు ఇచ్చి సన్మానించారు. సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికేట్లను అందచేశారు. ఈ సదస్సు నిర్వహణ పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ ప్రాంతంలోని అపారమైన ఖనిజ కొండలను కాపాడుకోవాలని అన్నారు. మైనింగ్ పేరుతో జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలని కోరారు. జైన, బౌద్ధ విశేషాలను వెలికితీయాలని ప్రొఫెసర్ సుజాత విజ్ఞప్తి చేశారు. వన్యప్రాణులను సంరక్షించుకోవాలని, అభివృద్ధి విధ్వంసానికి హేతువు కారాదని అన్నారు. సర్వాయిపాపన్న గుట్ట, మునులగుట్ట, బొమ్మలమ్మగుట్ట, రామగిరి, బద్ధిపల్లి, హుస్నాబాద గుట్ట, ఎలగందుల గుట్టలను మైనింగ్ పరం చేయకుండా టూరిజం ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. సదస్సును నిర్వహించడానికి తోడ్పాడునందించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి బొర్రా వెంకటేశంకు మైనాస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.

– సంకేపల్లి నాగేంద్రశర్మ

1. వరంగల్ జిల్లా, హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. కళాశాలలో వరంగల్ జిల్లా పర్యాటక రంగ అభివృద్ధిపై జరిగిన సదస్సును ప్రారంభిస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఆర్. శాయన్న.
2. పర్యాటరంగంలో ఉపాధి అవకాశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తున్న హైదరాబాద్ – నితిమ్ సంచాలకులు ప్రొఫెసర్ ఎస్.చిన్నంరెడ్డి.
3. చరిత్ర – పర్యాటక యాజమాన్య విభాగ పరిశోధకుడు డా. వంశీమోహన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వి. రంగారావు. పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయబాబు, ప్రొఫెసర్ దయాకరరావు, జిల్లా పర్యాటక అధికారి ఎం.శివాజి, నితిమ్ అధ్యాపకుడు డా. బేతపూడి ఆనంద్, సదస్సు నిర్వాహకుడు మైనాస్వామి తదితరులు చిత్రంలో వున్నారు

1

2

3

Star Facilities with
Economy and
Budget Hotel Prices

Krishna Bhat
Proprietor

WOOD SIDE GROUP OF HOTELS

e-mail : woodsidehoteltpt@gmail.com

Wood Side hotel

15, G.Car Street, Tirupati.
Ph : 0877-2284464

Wood Side Annexe

20 & 27 G.Car Street, Tirupati.
Ph : 0877 - 2284463, 64
Cell : 85002 00156



'ఉపాధి - ఆదాయం రెండూ రెట్టింపు కావాలి'

- డాక్టర్ మహేష్ శర్మ

పర్యాటకరంగం ద్వారా లభిస్తున్న ఉపాధి, వస్తున్న ఆదాయాన్ని రానున్న రెండేళ్లలో రెట్టింపు చేయడమే తన ముందున్న తక్షణ లక్ష్యమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ మహేష్‌శర్మ చెప్పారు. విదేశీ, స్వదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి మరిన్ని పథకాలు చేపడతామని, పర్యాటకుల భద్రతకోసం సొంతంగా పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పర్యాటక ప్రాంతాల్లో 'స్వచ్ఛభారత్' బాగా అమలయ్యేందుకు కృషి చేస్తామని, చిన్న విమానాశ్రయాల విస్తరణ-కొత్త విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా పర్యాటక రంగం మరింత అభివృద్ధి అవుతుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వివరించారు. రాజస్థాన్‌లో పుట్టి పెరిగిన డా. మహేష్‌శర్మ ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ బుద్ధనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సహాయమంత్రి - స్వతంత్ర హోదాలో పర్యాటక మరియు సాంస్కృతిక శాఖను, సహాయమంత్రి హోదాలో పౌర విమానయాన శాఖను ఆయన నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో గల ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లోని పర్యాటక మంత్రిత్వశాఖ కార్యాలయంలో ఇటీవల ఆయన మాట్లాడారు. భిన్న పర్యాటక ప్రదేశాలు, విభిన్న సంస్కృతుల సమ్మేళనా కేంద్రాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, వారసత్వ కొత్త ప్రాజెక్టులు తదితర విషయాలను మంత్రి 'టూరిజం న్యూస్' ఎడిటర్ మైనాస్వామి కి వివరించారు. ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు ఈ విధంగా వున్నాయి.

టూరిజం న్యూస్: దేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి మీ ప్రాధాన్యతలు ఏమిటి?

పర్యాటక మంత్రి: పర్యాటక రంగం ద్వారా ఉపాధి బాగా పెరగాలి. ఆదాయం కూడా మరింత

పెరగాలి. ఉపాధి-ఆదాయాలను పెంచడమే తక్షణ లక్ష్యం. పర్యాటక రంగం వృద్ధి రేటు 4.6శాతం నుంచి 9.6శాతానికి పెంచగలిగాం. సంవత్సరానికి 50 లక్షల మంది విదేశీ, 56కోట్ల మంది స్వదేశీ పర్యాటకులు వివిధ ప్రదేశాలను గతంలో (2013కు ముందు) సందర్శించారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. విదేశీ పర్యాటకుల ద్వారా 1.35 లక్షల కోట్ల రూ.ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించాం. వందలాదిగా కొత్త ప్రాజెక్టులు రూపుదిద్దుకొంటున్నాయి. ఆతిథ్య విభాగం యేటా విస్తరిస్తున్నది. రానున్న రెండేండ్లలో ఉపాధి, ఆదాయం రెట్టింపుకావాలి.

అందుకు తగిన విధంగా ప్రాధాన్యతా క్రమంలో వివిధ కార్యక్రమాలను అమలు చేస్తాం. పర్యాటకులు పెరిగితే ఉద్యోగావకాశాలు, వివిధ వ్యాపారాలు, ఆదాయం... పెరుగుతాయి.

టూరిజం న్యూస్: స్వదేశీ పర్యాటకుల సంఖ్య, వారు చేసే ఖర్చు బాగా పెరిగినట్టు ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ పేర్కొన్నది. మరి వారికి సౌకర్యాల కల్పన ఏ విధంగా వుంది?

పర్యాటక మంత్రి: దేశీయ పర్యటనలు బాగా పెరిగిన మాట వాస్తవమే. భారతదేశ సగటు పర్యాటకుడు చేసే ఖర్చు కూడా ఎక్కువే. ఆయా పర్యాటక ప్రదేశాల్లో కనీస సదుపాయాలను మెరుగుపరచాం. జాతీయ రక్షిత కట్టడాలు, పురావస్తు ప్రదర్శనశాలలు, పర్యాటక స్థలాల వద్ద 'స్వచ్ఛ భారత్'ను అమలు చేస్తున్నాం. వివిధ రాష్ట్రాలోని పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక కేంద్రాల్లో వసతుల కల్పనకోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నాం. అవసరమైన చోట్ల రాష్ట్రప్రభుత్వాలు భూమి కేటాయిస్తే పురావస్తు ప్రదర్శనశాలలను కట్టిస్తాం. ఒక్కో మ్యూజియంకు 10 నుంచి 12 కోట్ల దాకా ఖర్చు చేస్తాం. నిర్ణీత సమయంలో రాష్ట్ర

ప్రభుత్వాలు స్థలాలు చూపకపోతే మంజూరైన నిదులు నిల్చిపోయిన ఘటనలు కూడా వున్నాయి.

టూరిజం న్యూస్: విదేశీ మారక ద్రవ్యం ఆర్జనలో టూరిజం అగ్రభాగాన వుంది. అయితే విదేశీ పర్యాటకుల పట్ల అమర్యాదకర సంఘటనల వార్తలు బాగా వస్తున్నాయి. ఆ ఘటనలు అరికట్టడం ఎలా?

పర్యాటక మంత్రి: విదేశీ పర్యాటకులు మన అతిథులు. 'అతిథిదేవోభవ' అన్నారు పెద్దలు. వారిని గౌరవించడం మన ధర్మం. విదేశీయులను గేలిచేయడం, వారిపట్ల అనుచితంగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరం. అమర్యాదకరంగా వ్యవహరించే వారిని ఉపేక్షించం. ఈ సందర్భంగా విదేశీ పర్యాటకులకు నా విన్నపం. భారత దేశ సందర్శనకు వచ్చేటప్పుడు పొట్టి దుస్తులు వేసుకో వద్దని మనవి. విదేశీ పర్యాటకు పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే పర్యాటకశాఖ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. పర్యాటకశాఖ తక్షణం వారికి సాయపడి, దుండగుల ను దండించడానికి చర్యలు తీసుకొంటుంది. ఒక ముఖ్య విషయం.. విదేశీ పర్యాటకుల కోసం "1363 అనే హెల్ప్‌లైన్" ను ప్రారంభించాం. వారికి ఇబ్బంది కలిగితే ఆ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే వెంటనే సాయం అందుతుంది.

టూరిజం న్యూస్: ప్రపంచ వారసత్వ కేంద్రాలు గా గుర్తింపు పొందడానికి తాజాగా ఏ ఏ పర్యాటక ప్రాంతాలను ఎంపిక చేయబోతున్నారు?

పర్యాటక మంత్రి: వాస్తవానికి ప్రపంచ వారసత్వ కేంద్రాల జాబితాలో మన పర్యాటక ప్రాంతాలకు చోటు దక్కితే పర్యాటకుల సంఖ్య ఇంకా ఎక్కువవుతుంది. ఆయా ప్రదేశాల అభివృద్ధికి నిధులు కూడా ఎక్కువే వస్తాయి. ఐక్యరాజ్యసమితి ద్వారా గుర్తింపుపొందాలంటే పెద్ద కసరత్తు చేయాలి. తొలుత రాష్ట్ర ప్రభుత్వాలు ప్రఖ్యాతిగాంచి న పర్యాటక ప్రదేశాలను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖకు పంపాలి. వాటిలో అర్హమైన వాటిని గుర్తించి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నడుస్తున్న "యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్యా సామాజిక సాంస్కృతిక సంస్థ)"కు నివేదిక పంపుతాం. యునెస్కో వారి వారి సాధారణ సమావేశంలో తీర్మానం చేసి ప్రపంచ వారసత్వ కేంద్రాల జాబితాను రూపొందిస్తారు. ప్రఖ్యాతిగాంచిన పర్యాటక ప్రదేశాల జాబితా 'యునెస్కో'కు వెళ్ళింది. వారి ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. (ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, బౌద్ధస్థూపం, లేపాక్షి, వీరభద్రాలయ సముదాయం, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ కోట – శిల్ప సంపదను ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడానికి చర్యలు

సింగపూర్ రాయబారి లిమ్ తౌన్ కౌన్‌తో మంత్రి

చేపట్టాలని టూరిజం న్యూస్ గతంలోనే మంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అందుకు సంబంధించిన వ్యాసం జనవరి 2015 సంచికలో ప్రచురించాము.)

టూరిజం న్యూస్: భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

పర్యాటక మంత్రి: భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది. మహోన్నత సాంస్కృతిక వారస త్వం ప్రపంచంలో ఎవరికీ లేదు. సాంస్కృ తిక వైభవాన్ని చాటడానికి సందర్భాను సారంగా సాంస్కృతికోత్స వాలను వైభవం గా నిర్వహిస్తున్నాం. దేశంలోని అన్ని పర్యాటక ప్రదేశాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు చేపట్టాం. భారతీయ సాంస్కృతిక వైభవ ప్రదర్శనకు అత్యుత్తమ వేదిక – పర్యాటక రంగం. పర్యాటక రంగం ద్వారా మన సాంస్కృతిక వైభవానికి మరింత పూతం లభిస్తుంది.

టూరిజం న్యూస్: పర్యాటకం అభివృద్ధిలో విమానయాన శాఖ పాత్రను వివరిస్తారా?

పర్యాటక మంత్రి: పర్యాటక రంగం అభివృద్ధి కోసం పౌరవిమానయానశాఖ కొన్ని కీలక నిర్ణయా లు చేసింది. అవన్నీ కార్యరూపం దాల్చితే పర్యాటక రంగ ముఖచిత్రం ఎంతగానో మారిపోతుంది. దేశీయ పర్యాటకుల కోసం ఒక గంట విమాన ప్రయాణానికి కేవలం 2వేల 500 రూ.లుగా టిక్కెట్ ధరను ప్రకటించాం. మధ్యతరగతి కుటుంబీకులు సైతం విమానాల్లో తిరిగే వెసులుబాటు కల్పించాం. 'గంట ప్రయాణానికి 2వేల 500 రూ.లకే విమాన టిక్కెట్' అనేది ఒక చారిత్రక నిర్ణయం. ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రస్తుతం ఇది అమలవుతు న్నది. పోటీని ఎదుర్కోవడానికి పలు ప్రయివేట్ విమానయాన సంస్థలు వివిధ రకాల ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. గతంలో మూసివేసిన చిన్న విమానాశ్రయాలను తిరిగి తెరిచాం. చిన్న విమానాశ్రయాల ను విస్తరిస్తున్నాం. విమానాల రాకపోకలు పెరగడం వల్ల, టిక్కెట్ ధరలు అందుబాటులో వుండడం వల్ల పర్యాటకులు బాగా పెరుగుతున్నారు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధిలో భాగంగా కొత్తగా విమానాశ్ర యాలను నిర్మిస్తాం.

(పర్యాటక రంగ అభివృద్ధికోసం విమానయాన శాఖ సరికొత్త ప్రణాళికలను అమలు చేయబోతున్న దన్న వ్యాసాన్ని డిసెంబర్ 2015 సంచికలో ప్రచురించినందుకు టూరిజం న్యూస్‌ను మంత్రి డాక్టర్ మహేష్‌శర్మ అభినందించారు.)

–ఫోటోలు : **జి.వి.చారి.**

కాలజ్ఞాన తత్త్వములు

'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు

సంగీత శాస్త్ర బద్ధంగా నడిచే కర్ణాటక, హిందూస్థానీ కీర్తనలకు జానపద రచనలకు ఉండే భేదం మనకు తెలుసు. జానపద రచనలు జనపదాల నుండి సహజంగా పుట్టుకు వచ్చిన రచనలు. శాస్త్రబద్ధంగా నడిచే కీర్తనలు సంగీత పండిత కవిపరిష్కృతాలైనవై వుంటాయి.

ఈ తత్వగీతాలు అటు శాస్త్రీయ రచనలకు ఇటు జానపద రచనలకు మధ్యస్థమై నడిచే రచనలు. గుండెలోతుల్లో నుండి దూసుకువచ్చినట్లుగా ఉండే ఈ తత్వ గీతాలు ప్రయత్నిస్తే రాగతాళాలకు కూడా ఒదుగుతాయి. బ్రహ్మంగారు మొదలైన బ్రహ్మజ్ఞాను లు పాడుతూ వినిపించిన తత్వాలు సంగీతజ్ఞులు కూడా రాగతాళయుక్తంగా పాడుకొంటున్నారు. ఈ మార్గంలో పరిశీలిస్తే బ్రహ్మంగారి కాలజ్ఞాన తత్వాలు దేశమంతటా విస్తృతమైన ప్రచారం పొందాయి. ఈ తత్వాలు వందల కొద్దీ విస్తరించాయి. వాటిని గ్రంథస్థం చేస్తే అందిరికీ ఉపయోగపడతాయి.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి తత్వాలు 'కాలజ్ఞానతత్వాలు' అనే పేరుతో కడపజిల్లా కందిమల్లాయపల్లెలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం ప్రచురణగా 1988 ఏప్రిల్‌లో ప్రథమ ముద్రణ పొందాయి.



కాలజ్ఞాన తత్వాల ప్రసక్తి రాగానే స్ఫురణకు వచ్చేది శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి. క్రీ.శ. 1608లో జన్మించి 1693లో సజీవ సమాధి నిష్ఠుడైన ఆస్వామి కాలజ్ఞాన ప్రవచనములే కాక కాలజ్ఞాన తత్వాలను కూడా ఆయా సందర్భాల ననుసరించి భక్తజనులకు, ప్రియశిష్యులకు వినిపించి వారిని సన్మార్గమున నడిపించారు. స్వామి సమాధి నిష్ఠుడైనా ఆయన అంతకుముందు లోకులను ప్రబోధిస్తూ పాడి వినిపించిన పాటలు తత్వగీతాలుగా విశేషమైన ప్రచారం పొందాయి.

ప్రస్తుత మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వేంకటేశ్వర స్వాములవారు స్వయంగా బ్రహ్మేంద్ర తత్వ సాహిత్య విజ్ఞులు కావటం వల్ల కాలజ్ఞాన తత్వాలను మఠం ముద్రణగా విడుదల చేయడం జరిగింది. ఇవి భక్తగాయకులు, హరికథా భాగవతారులు ఎంతో శ్రావ్యంగా పాడి వినిపిస్తూ మహాజనాన్ని అలరిస్తున్నారు. కందిమల్లాయ పల్లెలోనే కాక దేశంలోని అనేక ప్రదేశాలలో, బ్రహ్మంగారి దేవాలయాలలో పాటల క్యాసెట్ల రూపంలో కూడా వినిపిస్తున్నాయి. ఆకాశవాణి, దూరదర్శిని, రంగస్థల నాటక ప్రదర్శన, చలనచిత్ర ప్రదర్శన మొదలైన అన్నిటిలో బ్రహ్మంగారి కాలజ్ఞాన తత్వాలు విస్తృతంగా వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి.

శ్రీనివాస స్వాములవారి శిష్యురాలు, శ్రీవీరబ్రహ్మేంద్రాశ్రమ వాసిని, గాయని సాధు సావిత్రమ్మ కాలజ్ఞాన తత్వములను రాగతాళ బద్ధముగా పాడుతుండేవారు. కందిమల్లాయ పల్లె బ్రహ్మంగారి మఠం 1988లో ప్రథమంగా ముద్రించిన కాలజ్ఞాన తత్వములకు అప్పటి ఆస్థాన కవులు కళాప్రపూర్ణ డా॥ కొండవీటి వేంకటకవి 'తాత్విక విప్లవ బ్రహ్మ' అనే శీర్షికతో విపులమైన పీఠిక కూడా వ్రాశారు. తత్వాల ప్రతులు సిద్ధం చేయడంలో చేదోడు వాదోడుగా వేంకటకవికి విద్వాన్ శ్రీకట్టా నరసింహులు సహకరించిన తీరు కూడా కవి తమ పీఠిక చివర పేర్కొన్నారు. తెలుగునాట మఠం ప్రచురణగా వచ్చిన కాలజ్ఞాన తత్వములే గాక అనేకులైన ఇతర ప్రచురణకర్తలు కూడా కాలజ్ఞాన తత్వాలు ప్రచురించారు.

1898లోనే చెన్నపురి (మద్రాస్) బరూరు త్యాగరాయశాస్త్రి స్వకీయ భాషారత్నాకర ముద్రాక్షరశాలయందు వీరబ్రహ్మంగారు, యాగంటి లక్ష్మప్పగారు మొదలైన బ్రహ్మజ్ఞానులచే చెప్పబడిన కాలజ్ఞానతత్వములు ప్రచురించబడినాయి. వీటిలో ఎంత మంచి గురువు దొరికెనే మొదలైన తత్వాలకు రాగతాళాల నిర్దేశం కూడా చేశారు. 1952లో శ్రీకొండా శంకరయ్య బుక్ సెల్లర్స్ మరియు పబ్లిషర్స్, సికిందరాబాద్ దక్కన్ వారు కాలజ్ఞానతత్వములు ప్రచురించారు. ఇందులోనే 'జూచి నానే బ్రహ్మ నాలోనే జీవించినాడే' మొదలైన తత్వాలన్నిటికీ రాగతాళ నిర్దేశం చేశారు. అంతేగాక 1950లో ప్రచురించబడిన శ్రీ కొండపల్లి వీరవెంక య్య అండ్ సన్స్ సత్యనారాయణ బుక్ డిపో రాజమండ్రి వారి 'బ్రహ్మంగారి జీవితానుబంధము - కలియుగ మహాత్మ్యము' కాలజ్ఞానవచనములలో కూడా కాలజ్ఞానతత్వములు రాగతాళ నిర్దేశంతో ముద్రించబడినాయి. వీటికి భక్తుడు సోమలింగా చార్యులు పీఠిక రాశారు. ఇందులో 'చెప్పలేదంటనక పొయ్యేరు..' మొదలుగా చందమామ చందమామ తత్వం వరకు విపులంగా ముద్రించబడినాయి. ఇవిగాక 1950లోనే మాన్యులు శ్రీచాటకొండు సుబ్బయ్య శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి

తత్వములు అనే శీర్షికతో కాలజ్ఞానతత్వములను ప్రచు రించారు. దీని పునర్ముద్రణమే 1996లో శ్రీ చాటకొండు వీరవెంకట ప్రసాద్ సర్వహక్కులతో కాలజ్ఞాన తత్వములను ముద్రించడం జరిగింది. ఇందులో యాగంటి లక్ష్మప్ప తత్వములు కూడా (33వ పుట నుంచి 43వ పుట వరకు) ముద్రించబడినాయి. శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి 75 కీర్తనలు రాగ తాళములు నిర్ధేశంతో ముద్రించబడినాయి. వీటిలో కొన్ని కందిమల్లాయ పల్లె బ్రహ్మంగారి మఠం ప్రచురించిన కాలజ్ఞానతత్వములు కూడా వున్నాయి.

మదరాసులోని ఎన్.వి.గోపాల్ అండ్ కో వారు లోగడ ప్రచురించిన వీరబ్రహ్మంగారి తత్వములు, యాగంటి లక్ష్మప్ప తత్వాలతో గూడిన ప్రాచీనప్రతి మొదలైన వాటిని సంప్రదించి సావధానంగా అందులోని సమాచారం అందించిన శ్రీ చెన్నుపల్లి వీరబ్రహ్మాచారి మొదలైన కవిగాయకులున్నారు. వీరు కాలజ్ఞాన తత్వాల రాగతాళ పరిశీలనాసక్తులు. ఇట్టి వారిలో హరికథకులైన శ్రీ తుర్లపాటి శంభయా చార్యాది భాగవతారులున్నారు. ఇక ప్రచురణకర్తలను ప్రస్తావించవలసి ఉంది. మొత్తము మీద పరిస్థితి పరిశీలించగా బ్రహ్మంగారి తత్వములు ఎవరికి అందిన వాటిని వారు భక్తితో ప్రచురించుకోవడం జరగుతున్నది. వీటిలో పలుతత్వాలలో పాఠ భేదాలు కూడా కనిపిస్తున్నాయి. వీటన్నిటినీ సావధానంగా పరిశీలించి కందిమల్లాయ పల్లె బ్రహ్మంగారి మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారు ప్రామాణికమైన ఒక సంపుటముగా కాలజ్ఞాన తత్వములను అందిచవలసిన అవశ్యకం ఎంతైనా వుంది. శ్రీ స్వామివారు సంగీతజ్ఞులు కూడా కావడం వల్ల తత్వాల రాగతాళాలు కూడా సునిర్ధిష్టంగా పేర్కొంటూ ప్రచురించడం భక్తులకు, గాయకులకు, పాఠకలోకానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావించారు. ఈ దృష్టితో ఈ కాలజ్ఞానతత్వములు పునర్ముద్రణం చేయడం జరిగింది. మఠం పీఠాధిపతులైన శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి వీరబ్రహ్మేంద్రస్వాములవారికి ఆధ్యాత్మికంగా అధికారికంగా వారసులు కనుక బ్రహ్మంగారి తత్వాలన్నిటినీ సుపరిష్కృతంగా ప్రచురించే బాధ్యత, హక్కు ఉన్న వారనేది స్పష్టం. బ్రహ్మంగారి కాలజ్ఞానతత్వాలు ప్రజలకు మరింత చేరువకావాలి. మరిన్ని వివరాలకు కందిమల్లాయ పల్లెలోని బ్రహ్మంగారి మఠం మేనేజర్ 08569 – 286023ను సంప్రదించవచ్చు.

(రచయిత స్వర్గీయ నరసింహారావు మఠం ఆస్థాన కవిగా సేవలందించారు)



విదేశాల్లో రామాయణం

■ హెచ్.ఆర్.గోపాల్



ఆంగ్‌కార్‌వాట్ వైష్ణవాలయం

లావోస్ దేశంలోని రామాయణంలో సీత పాత్ర లేదు

చైనా రామాయణంలో నాయకుడు రావణ పాత్ర.. దశరధుడు అంటే రావణుడు

ధర్మం ఒక ఆకారముగా రూపు దాల్చితే, ఆ ఆకారమే శ్రీరాముడు! ఆ రాముడి కథయే రామాయణం! ఆదికవి వాల్మీకి 24వేల శ్లోకాలతో, 7 కాండములతో కూర్చిన రమణీయ కావ్యం, శ్రీరామాయణం! "మానిషాద ప్రతిష్టం" అంటూ కవికోకిల నోటివెంట జాలువారిన మొట్టమొదటి సంస్కృత శ్లోకం, రామాయణానికి నాంది పలికింది. ఆ తరువాత బ్రహ్మదేవుడు, వాల్మీకిని రామాయణ కావ్యం వ్రాయమని కోరగా, వాల్మీకి రామాయణ రచన మొదలుపెట్టినట్లు తెలుస్తున్నది. రామాయణ రచనాకాలం దాదాపు క్రీస్తుపూర్వం 500-400 సంవత్సరాల మధ్య వుండవచ్చునని చరిత్రకారుల అంచనా.

మహాభారతంలో, కౌరవుల పక్షాన నిలబడి, కురుక్షేత్రయుద్ధంలో, అభిమన్యుడి చేత చంపబడిన ఇక్ష్వాకువంశపు బృహద్బలుడు, ఆనాటి కోసల దేశపు చక్రవర్తి! ఇతడు శ్రీరాముడి తరువాత ఆ వంశపరంపరలో, ఉజ్జాయింపుగా 30 తరాల తరువాతి వాడు! పి.వి. హోలె కె.సదానంద, బి.ఎన్. ఆచార్ వంటి ప్రముఖ చారిత్రిక పరిశోధకుల అంచనాల ప్రకారం, మహాభారత యుద్ధం క్రీ.పూ. 3139 సగటుకు కాస్త అటూఇటూగా జరిగి



వుండవచ్చు. దీనికి 30 తరాల జీవితకాలాన్ని కలిపినపుడు, రామాయణ కథాకాలం సుమారు క్రీ.పూ. 5114 నాటిది అయి వుండవచ్చునని ఒక అంచనా.

ఇన్ని వేల సంవత్సరాల కాలవ్యవధిలో రామాయణం ఎన్నెన్ని రూపాలలో ప్రాచుర్యం పొందినదో తెలుసుకొంటే చాలా ఆశ్చర్యంగా వుంటుంది. రామాయణం మన భారతదేశంలోనే కాక, బర్మా, ఇండోనేషియా, కాంబోడియా, లావోస్, ఫిలిప్పైన్స్, శ్రీలంక, నేపాల్, థాయ్‌ల్యాండు, మలేషియా, జపాన్, మంగోలియా, వియత్నాం, చైనా... ఇలా అనేక ఆసియాదేశాల్లో ప్రాచుర్యంలో వుంది.

ప్రముఖ చారిత్రక పరిశోధకుడు, ఎ.కె. రామానుజులు దాదాపు 300 రకాల రామాయణ కథలు వివిధ దేశాలలో జన బాహుళ్యంలో వున్నాయని పేర్కొన్నారు.

బౌద్ధ రామాయణాన్ని దశరథ జాతక అంటారు. ఇందులో రావణుడి ప్రసక్తే వుండదు. బౌద్ధ రామాయణంలో దశరధుడు, అయోధ్యను పాలించే రాజు కాడు! అతడు వారణాశిని పరిపాలిస్తుంటాడు. రాముడు, సీత, లక్ష్మణుడు దశరథుని యొక్క మొదటి భార్య సంతానం! రెండవ భార్య నుండి ఎదురవుతున్న రాజ్యకాంక్ష్య ప్రమాదం నుండి తప్పించడానికి, దశరధుడు, సీతారామ లక్ష్మణులను, రాజ్యం నుండి దూరంగా, హిమాలయాలకు పంపుతాడు. పన్నెండేళ్ళ తరువాత ఆ ముగ్గురూ తిరిగి రాజ్యాన్ని చేరుకొంటారు.

ఇక జైన రామాయణానికి వస్తే ఈ కథలో లక్ష్మణుడు కథానాయకుడు. అతనే రావణుడిని చంపుతాడు. రాముడు చాలా ఉన్నతమయిన వ్యక్తిత్వం కలిగినవాడై వుంటాడు. రాజ్యము మరియు ఇతర లౌకిక కాంక్షలను పరిత్యజించి కథ

ఇండోనేషియాలో రామాయణం నాటక ప్రదర్శన

చివరలో జైన సన్యాసిగా మారిపోయి, మోక్షాన్ని పొందుతాడు! జైన రామాయణం ప్రకారం, రావణుడు జైనతీర్థంకరుడుగా తిరిగి జన్మిస్తాడని బలంగా విశ్వసిస్తారు. జైనులకే సంబంధించిన మరొక రామాయణం "పౌరుచారియం" ప్రకారం, రామాయణంలో వానరసేన లేనేలేదు. నిజానికి, రాముడికి, సీతాన్వేషణలో సహాయం చేసినవారు, అరణ్యాలలో నివసించే ఒక తెగకు చెందినవారు. వీరి ఆరాధ్యదైవం వానరం!

ఇండోనేషియాలో రామాయణం 'రామయణ కాకవిన్' గా ప్రసిద్ధిగాంచింది. బౌద్ధమతం ప్రాముఖ్యతను తగ్గించి, హిందూమత ప్రాముఖ్య తను, పెంచడానికి రామాయణగాధను అనేక కళా రూపాలలో ప్రదర్శించేవారు.

థాయ్‌లాండ్‌లో ప్రాచుర్యంలో వున్న రామాయణం ప్రకారం, సీత, రావణుడు, మండోదరి దంపతుల సంతానం! భవిష్యజ్ఞాని అయిన సోదరుడు విభీషణుడి సలహానుసరించి, రావణుడు, తన కుమార్తె సీతను, లంకానగర వినాశినిగా తలచి, పసిబిడ్డగా వున్నప్పుడే దూరప్రాంతాలలో వదిలివస్తాడు. ఆ బిడ్డ, జనక మహారాజుకు దొరుకుతుంది. అయోనిజగా భావించి, తన బిడ్డగా పెంచి పెద్ద చేస్తాడు జనకుడు. 'రామ్‌కేయిన్' అని పిలువబడే థాయ్‌లాండ్ దేశపు రామాయణం ప్రకారం రావణుడు గొప్ప పండితుడు మరియు శక్తివంతమయిన చక్రవర్తి. చివరకు విభీషణుడి జోస్యం ఫలించి, సీత లంకానగర వినాశనానికి హేతువుగా మారుతుంది. ఈ రామాయణంలో, హనుమంతుడు కథానాయకుడు, రామలక్ష్మణులు

హనుమంతుడిని అనుసరించే సాధారణ పాత్రలు!

ఇక గోండు రామాయణంలో చాలా ఆసక్తికరమయిన అంశం కనిపిస్తుంది! సీతారామలక్ష్మణులు, వనవా సంలో వున్నప్పుడు, లక్ష్మణుడిని చూసి మోహించిన ఇంద్రుని కుమార్తె ఇంద్రకామిని, భూమికి దిగివచ్చి, లక్ష్మణుడిని వశం చేసుకోవాలని ప్రయత్ని స్తుంది. కానీ విఫలమవుతుంది! దాంతో తన వస్త్రాలను చింపివేసి, ఆభరణా లను తీసి దూరంగా విసిరికొడుతుంది. లక్ష్మణుడు తనతో అనుచితంగా ప్రవర్తించినట్లు అతనిపై నేరం మోపుతుంది. ఈ విషయం తెలుసు కున్న సీత, లక్ష్మణుడినే అనుమానిస్తుంది. రాముడికి ఈ విషయాన్ని తెలియ చేస్తుంది. చివరకు తన శీలాన్ని నిరూపిం చు కొనేందుకు గానూ, లక్ష్మణు డు అగ్ని ప్రవేశం చేస్తాడు!

కాంబోడియా దేశంలో ప్రాచుర్యంలో వున్న రామాయణాన్ని 'రామకెర్తి' అంటారు. కాంబోడి యాలో జరిగే అనేక ఉత్సవాలలో రామాయణపు సన్నివేశాలను, ఈ నాటికీ ప్రదర్శిస్తుంటారు. ఈ రామాయణంలో హనుమంతుడు, సాగరం మీదుగా లంకకు లంఘిస్తున్న సందర్భంలో, సువన్నమచ్చి అనే ఒక సాగరకన్య అతనిపై మరులుగొని, అతడిని ఆపడానికి ప్రయత్నించిన సన్నివేశం ఆసక్తిని కలిగిస్తుంది. ఆంగ్‌కార్‌వాట్ గుడి గోడలపై ఎన్నో రామాయణ శిల్పాలున్నాయి.

మలేషియాలో ప్రాచుర్యంలో వున్న రామాయణం ప్రకారం లక్ష్మణుడు ధీరోధత్తుడయిన కథానాయకుడు. రాముడు లక్ష్మణుడిని అనుసరించే ఒక సాధారణ వ్యక్తిత్వం గల వ్యక్తి! మలేషియా దేశపు రామాయణాన్ని 'హికాయత్' సెరిరామ అని పిలుస్తారు!

పర్షియన్ రామాయణంలో రాముడు చాలా ఉదాత్తమయిన పురుషుడు. సీతాదేవి వ్యక్తిత్వం కూడా చాలా గొప్పగా చిత్రీకరించారు. పర్షియన్ రామాయణం బిస్మిల్లా... ఇర్రెహమాన్ అర్రెహమ్.." అంటూ మొదలవుతుంది. ఈ విధంగా రామాయణం, అనేక దేశాలలో, అనేక రూపాలలో వున్నప్పటికీ, ఆయా దేశాల, కాలమాన, పరిస్థితులనను సరించి చూసినపుడు, ఆ వైవిధ్యతలను మనం అర్థం చేసుకోగలము. మానవ నైతిక విలువలకు ఇంతగా పెద్దపీట వేసిన కావ్యం మరొకటి లేదు. కులమత ప్రాంతాలకు అతీతమయిన రామాయణ కావ్యం సర్వమానవాళికీ శిరోధార్యం.





ఆంగ్‌కార్‌వాట్‌గుడిలో రామాయణ యుద్ధ దృశ్యాలు

Narasimha Temple in China

Kaiyuan Temple .. also known as Ziyun Hall is a Buddhist Temple in West Street, Quanzhou, in Fujian province in China. It was originally built in 685 A.D. during Tang Dynasty. But it was rebuilt by Tamil origin Indian trading community living in Quanzhou City, in late 13th century. Then Temple was dedicated to Lord Siva. Behind its main hall 'Mahavira Hall', there are stone pillars decorated with Hindu Gods. The carvings are dispersed across five primary sites in Quanzhou and the neighbouring areas. They were made in South Indian style. In 1983, it was designated as a National Temple.In fact, scholars are believing that Temple was dedicated to Narasimha. There are vaishnavite sculpture in Stone Pillars of the Temple. Narasimha, Balakrishna, Vishnu etc carvings are in pillars.About 6 feet tall stone statue of Lord Vishnu with Sankhu & Chakras housed in Quanzhou Maritime Museum. A statue depicting Sri Kalahstiswara Mahatmyam also seen in Museum. Port City Quanzhou is 2,094 Kms from Beijing and 940 Kms from Shanghai.

Kaiyuan Temple was built in 685 A.D. and renamed several times. In the 26th year (739) of the Kaiyuan reign of the Tang Dynasty (618-907), Emperor Xuanzong ordered each state in this country to build a temple named Kaiyuan. Several destructions and reconstructions took place during the Tang, Southern Song (1127-1279), Yuan, and Ming dynasties. The existing buildings are relics of the Ming Dynasty (1368-1644). Kaiyuan Temple is a relatively integrated square-yard Buddhism buildings group. On its medial axis stand in proper order Buddha's Attendants Hall, Heavenly King Hall, Main Hall, and Sutra Hall. The Main Hall is the principal building, located at the center of temple. The Statue of Vairochana Buddha, the highest God of Buddhism's Secret Sect is enshrined in the temple. A large number of cultural relics are preserved here and there are more than 3,700 volumes of Buddhist scriptures of various editions stored in the Sutra Hall, in which the relatively rare scriptures. Twin pagodas near Kaiyuan Temple are also famous. The east one is Zhenguo Pagoda and the west one Renshou Pagoda. They are forty meters in height, as the highest twin pagodas in China. They are the unique symbol of the ancient city of Quanzhou. Moreover, the east pagoda was selected as one of the four stamp patterns of China's Ancient Towers in 1994. Since its establishment, Kaiyuan Temple has had endless stream of pilgrims, and become a divine religious place. Kaiyuan for the residents of Chedian, thousand year old village of muddy by-lanes and old stone courtyard houses, she is just another form of Guanyin, the female Bodhisattva who is in many parts of China. The residents of this village pray to godess every morning. ***Sitting cross-legged, the four-armed goddess smiles benignly,***



ఆధునిక రహదారులు నవ్య నాగరికతకు సూచికలు

టూరిజం న్యూస్
10వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

E. PRABHAKAR REDDY
Special Class Contractor
Nellore A.P.

KMR CONSTRUCTIONS
Kadapa A.P.



flanked by two attendants, with an apparently vanquished demon lying at her feet. Local scholars are still unsure about her identity, but what they do know is that this shrine's unique roots lie not in China, but in far away south India. The deity, they say, was either brought to Quanzhou - a thriving port city that was at the centre of the region's maritime commerce a few centuries ago - by Tamil traders.

The Chedian shrine is just one of what historians believe may have been a network of more than a dozen Hindu Temples, including two grand temples, built in Quanzhou and surrounding villages by Tamil traders. They lived in Quanzhou during the Song (960-1279) and Yuan (1279-1368) dynasties. At the time, this port city was among the busiest in the world and was a thriving centre of regional maritime commerce.

The history of Quanzhou's temples and South Indian links was largely forgotten until 1930s, when dozens of stones showing perfectly rendered images of the god Narasimha (Man-Lion avatar of Lord Vishnu), were unearthed by a Quanzhou archaeolo-

gist Wu Wenliang. ***Elephant statues and images narrating mythological stories related to Vishnu and Siva were also found, bearing a style and pattern that was almost identical to what was evident in Temples of Andhra Pradesh and Tamil Nadu from a similar period. Statues are housed in Quanzhou Maritime Museum.***

The Maritime Museum , now opened a special exhibit showcasing Quanzhou's south Indian links. There is a renewed interest - and financial backing - from the local government to do more to showcase what she describes as the city's 1000-year-old history with south India. Most of the stones come from the 13th century Yuan Dynasty, which developed close trade links with the kingdoms of South India.

The earliest record of an Indian residing in Quanzhou dates back to the 6th century. An inscription found



on Yanfu temple from the Song Dynasty describes how the monk Gunaratna, known in China as Liang Putong, translated sutras from Sanskrit.

Trade particularly flourished in the 13th century Yuan Dynasty. In 1271, a visiting Italian merchant recorded that the Indian traders..were recognised easily. These rich Indian men and women mainly live on vegetables, milk and rice, unlike Chinese ,who eat meat and fish.

Quanzhou's biggest temple is located in the centre of the old town. A popular attraction for Chinese Buddhists. The temple receives a few

thousand visitors every day. In a corner behind the temple, there are pillars displaying an extraordinary variety of carvings from Hindu mythology. A panel,depicting God Narasimha also adorns the steps leading up to the main shrine, which houses a Buddha statue.

Huang Yishan, a temple caretaker whose family has, for generations, owned the land on which the temple was built, says the inscriptions are perhaps the most unique part of the temple. A few kms from the Kaiyuan temple stands a striking Siva lingam in the centre of the popular Bamboo Stone Park. To the city's residents, however, the lingam is merely known as a rather unusually shaped "bamboo stone," another symbol of history that still stays hidden in plain sight.

Vietnam Siva Temple

My Son is a cluster of abandoned and partially ruined Hindu Temples, constructed between 4th and 14th century AD, by kings of Champa dynasty. There are about 70 Temples in the valley. The Temples are dedicated to Siva, Vishnu etc. Among them earliest and most important is Bhadresvara Temple,dedicated to Siva.My Son is located at Duy Phú, in Duy Xuyen district in Quang Nam Province in Central Vietnam. My Son is 69 km southwest of Da Nang and 10 kms from the historic town Tra Kieu. The temples are in a valley 2 kms wide and are surrounded by two mountain ranges. My Son valley enjoyed the patronage of Cmapa dynasty Kings about 1000 years from 4th Century to14th Century. There are several inscriptions in Sanskrit and local Language Cham. My Son has been recognised by UNESCO as a world heritage site in1999. Bhadresvara group of Temples became important Tourist destination in Vietnam.

Marvellous Temple architecture in My Son valley was destroyed by US carpet bombing during Vietnam War in 1969. The My Son temple complex is regarded as one of the most important Hindu temple complexes in Southeast Asia and is the foremost heritage site in Vietnam.It is often compared with other historical temple complexes in Southeast Asia, such as Borobudur of Java in Indonesia, Angkor Wat of Cambodia, Bagan of Myanmar and Ayutthaya of Thailand. My Son has been recognised by UNESCO as a world heritage site in1999. At its 23rd meeting, UNESCO accorded My Son this recognition pursuant to its criterion C, as an example of evolution and change in culture, and pursuant to its criterion C, as evidence of an Asian civilization which is now extinct.

History: Through stone stele and royal dynasties, they proved My Son to be the most important Holy Land of the Cham people from the late 4th to 14th centuries. For many centuries, the Cham built Lip, a mutually linked architectural complex, with baked bricks and sandstone. Beside the main tower (Kalan) are several sub-towers worshipping Genies or deceased kings. Although time and the wars have destroyed some towers, the remaining sculptural and architectural remnants still reflect the style and history of the art of the Cham people. Their masterpieces mark a glorious time for the architecture and culture of the Cham, as well as of Southeast Asia.Each historical period has its own identity, so that each temple worshipping a genie or a king of a different dynasty has its own architectural style full of different impression. All of the Cham towers were built on a quadrate foundations and each comprises three parts: a solid tower base, representing the world of human beings. The mysterious and sacred tower body, representing the world of spirits, and the tower top built in the shape of a man offering flowers and fruits.

Bhadreswara Temple: The earliest historical events documented by the evidence recovered at My Son related to the era of King Bhadravarman. Bhadravarman ruled Central Vietnam from 380 to 413AD. At My Son, Bhadravarman constructed a Temple and placed Siva lingam.He use to worship the Lord Siva with the name of Bhadresvara in Bhadresvara Temple .

According to an inscription, King Bhadravarman donated entire My Son valley for the maintenance of group My Son Temples. The place My Son became the religious hub of Champa for many centureis. King Sambhuvarman in (577 -629AD), King Prakasadharma (653 - 687) etc were ruled the area.

There were Temples not only to Siva, but also to Vishnu.

Restoration: French scholars completed restoration work of main Temple between 1937 and 1938. The main temple known as 'A1'. Other small Temples surrounding it were restored from 1939 and 1943. However, many historical buildings were destroyed during the Vietnam War. United States B52 aircraft carpet-bombed the region in August 1969. The surrounding area is still rendered dangerous through the presence of unexploded land mines. Many stat-

ues were kept in Museum of Cham Sculpture in Da Nang.



Architectural styles: Art historians have classified the architectural and artistic legacy of Champa into seven artistic styles or phases of development. Six of the styles are represented at My Son, and two are believed to have originated from there. They are known as the My Son E1 Style and the My Son A1 Style. In particular the temple known as 'A1' is often referred to as the architectural masterpiece of the Cham. The style of My Son E1 and F1 belongs to 8th century AD.

Best Writer Award - 2014

Congratulations

Best Publication Award - 2010

Heartiest Congrats to
Sri MyNaa Swamy, Editor, Tourism News
on the occasion 10th Anniversary of Tourism News Magazine.

Dr. A.D. Gouri Sankar
Director of Education (Retd)
Govt. of Karnataka, Chikkaballapuram

Best Journalist Award - 2012

Dr. M.V. Srinivas
Retd. Professor
Mysore University
Bengaluru

Dr. C. Peddi Reddy
Retd. Professor
Anantapuram

దివ్యక్షేత్ర హౌసింగ్ వారి
అపూర్వ కానుక

తిరుపతి మరియు పరిసరాల్లో ఇంటి స్థలాలు,
నిర్మించిన ఇండ్లు, అపార్టుమెంట్లు అందుబాటుల ధరల్లో లభించును.

DIVYA KSHETRA AVENUE

3-129A,150ft Bye Pass Road, Tiruchanoor, Tirupati.
Ph : 97043 00027, 93473 00027

Most Memorable Trek

G.V. Chary

Harishchandragad is a hill fort in Ahmednagar district of Maharshtra State. Its history is linked with Malshej Ghat, near kothale village. It has played great role in guarding the surrounding area.The fort is ancient. The origin of Harishchandragad, is said to be in the rule of Kalachuri dynasty. The citadel was built during this era.The trekking of Harishchandragad is most memorable one. Trekkers should engage well experienced guides.

The various caves probably have been carved out in 11th century. Great sage Changdev was used to meditate here in 14th century. The various constructions on the fort and those existing

the surrounding region point to the existence of diverse cultures here. There are most beautiful carvings on the temples of Nageshwar (in Khireshwar village), in Harishchandreshwar and in Kedareshwar cave.

Saptatirtha Pushkarni: To the east of the temple is a well-built lake called Saptatirtha. On its bank are temple-like constructions in which there are idols of Lord Vishnu. Recently these idols have been shifted in to caves near Harishchandreshwar Temple.

Quality of water in the pond is not upto the mark. Water is so cold even in summer.

Kedareshwar Cave: Going rightwards of Harishchandreshwar temple, there is a huge cave, called Kedareshwar. There is a big Siva Linga, which is completely surrounded by water. Its height is about five feet. Water is waist-deep. It is quite difficult to reach the Siva Linga because the water is ice-cold. There are sculptures. In the monsoon it is not possible to reach this cave, as a huge stream flows across the way. there is a huge rock above the Siva Linga. There were four pillars built around Siva Linga.

Harishchandreshwar: This temple is marvelous example of the fine sculptures. It is about 16 m high from its base. The river Mangal Ganga is said to originate from one of the tanks located close to the temple. The top of the temple resembles construction with the north-Indian temples. There are three main caves near the temple. The cisterns near the temple provide drinking water. The fascinating thing about the temple is ..it was carved from a single huge rock. There are entrances from all four sides. On the main entrance there are sculptures of guards.On the left side of the entrance is a Devnagari inscription, about saint Changdev.

How to reach : Harishchandragad lies on the boundaries of Thane, Pune and Ahmednagar districts.

From Thane District: board the bus for Nagar from Kalyan & alight at 'Khubi Phata'. From there reach the village of Khireshwar by bus or private vehicle. This village is 7 km from the foothills of the fort.

From Pune District: There is a daily bus from Shivajinagar stand (Pune) to Khireswar village.

From Ahmednagar District: Board the bus for Nasik or Mumbai & alight at Ghoti village. From Ghoti, take another bus to Sangamner via Malegaon & alight at Rajur village. From there, 2 ways diverge to the fort. Trekkers should engage well experienced guides.

ప్రత్యేకం

శ్రీవారి స్వర్ణ శోభ

కలియుగ వైకుంఠంగా వాసికెక్కిన తిరుమల శ్రీవారి స్వర్ణాభరణాలపై 'టూరిజం న్యూస్' సమర్పిస్తున్న వ్యాసం.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆభరణాల వివరాలు యిలా వున్నాయి. వెంకన్నస్వామి రోజూ వెయ్యి కిలోల బరువున్న ఆభరణాలు ధరిస్తున్నారు. రోజు వారీ అభరణాలు గాకుండా అప్పుడప్పుడు ప్రత్యేక ఉత్సవాల సమయాల్లో వాడే ఆభరణాలు, ఉత్సవ విగ్రహాలకు ధరింపజేసే ఆభరణాలు సుమారు 8 వేల కిలోల దాకా వున్నాయి. అందులో వజ్రాలు, వైఢూర్యాలు నీలమణులు, రత్నాలు, పచ్చలు పొదిగిన ఆభరణాలున్నాయి. వజ్రవైఢూర్యాల ప్రాచీనత దృష్ట్యా వాటి విలువ చాలా వుంటుంది. 9 వేల కిలోల బంగారు, వజ్రవైఢూర్యసహిత ఆభరణాలు గాకుండా భక్తులు స్వామివారికి యేటా సమర్పించే బంగారు కానుకలు సుమారు వెయ్యి కిలోల వరకు వుంటాయి. శ్రీవారి హుండీ ద్వారా కానుకగా వచ్చిన చిన్న చిన్న ఆభరణాలను కరిగించి శ్రీ వేంకటేశ్వరస్వామి డాలర్లుగా తయారుచేసి వెంకన్నగుడిలో అమ్ముతున్నారు. మరికొన్ని చిన్న ఆభరణాలను తిరుపతిలోని ఖజానా వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్ముతారు. వెండి వస్తువులను సైతం వేలంలో విక్రయిస్తారు.

కాగా సాలగ్రామ శిలారూపంలో వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి విగ్రహం ఎత్తు పది అడుగులుండవచ్చు. శ్రీవారి శిరస్సుపై గల వజ్ర, బంగారు కిరీటం ధగధగమని మెరుస్తూ వుంటుంది. శంఖాకారంలో వున్న మెడలో కంఠాభరణాలున్నాయి. కర్ణాభరణాలు కడురమణీయంగా వున్నాయి. ఎడమభుజంపై శంఖం, కుడిభుజంపై చక్రం, కింది భాగాన వున్న ఎడమ చేయి (కటిహస్తం) కాత్యవలంబిత ముద్రలో వుండగా, కుడి చేయి వరద హస్తంగా వుంది. వక్షస్థలం మీద శ్రీ మహాలక్ష్మి, శ్రీ పద్మావతి దేవిల బొమ్మలున్నాయి. శ్రీవారి పాదాలకు కడియాలున్నాయి.

"కస్తూరీ తిలకం లలాటఫలకే వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలేవేణుం కరే కంకణం
సర్వాంగే హరిచందనంచకలయన్
కంఠేచ ముక్తావళీ..." ఇది శ్రీ క్రిష్ణుని గురించి వర్ణన. అతి తక్కువ ఆభరణాలు శ్రీ క్రిష్ణుడు ధరించాడు. కానీ శ్రీ మహావిష్ణువు అలంకార ప్రియుడు. అందువల్లనే శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రస్తుతానికి 9 వేల కిలోల బంగారు ఆభరణాలున్నాయి. ముఖభాగం తప్ప శ్రీవారి విగ్రహమంతా దివ్యఆభరణాలతో కప్పబడింది. శ్రీవారికి పలువురు పలు అమూల్య అభరణాలను సమకూర్చారు. నారాయణవనం నాటి రేడు ఆకాశరాజు నుంచి ఎందరో ఎన్నో ఆభరణాలు కానుకలుగా సమర్పించారు. శ్రీ పద్మావతి దేవిని శ్రీ వేంకటేశ్వరస్వామి వివాహం చేసుకొన్న సందర్భంగా ఆకాశరాజు శ్రీవారికి బంగారు కిరీటాన్ని కానుకగా యిచ్చాడు. పురాణాల ప్రకారం శ్రీవారికి తొలి కానుక అదే. ఆకాశరాజు బంగారు కిరీటం బరువు 9.75 కిలోలు. ఆ కిరీటమే శ్రీవారి

శిరస్సును నిత్యం అలంకరిస్తుంటుంది. సుమారు 5 కోట్లతో తి.తి.దే. ఒక వజ్రకిరీటాన్ని చేయించింది. కొన్ని వేల వజ్రాలు పొదిగిన ఆ కిరీటాన్ని 1985 డిసెంబర్ 20న శ్రీవారికి సమర్పించారు. ఆ రెండు కిరీటాలు గాకుండా మరో మూడు కిరీటాలు ప్రముఖమైనవి. శ్రీవారి భక్తులైన పారిశ్రామిక, వ్యాపారవేత్తలు సమ్పరించిన ఎన్నో కిరీటాలు స్వామి వారికి వున్నాయి. శ్రీవారి చెవులకు రత్న ఖచిత కర్ణాభరణాలు వున్నాయి.

స్వామి వారి శంఖు చక్రాల్లో వేలకొద్దీ వజ్రాలు, రత్నాలు, పచ్చలు వున్నాయి. శంఖంలో మాత్రమే నీలమణి వుంది. వరదహస్తం, కటిహస్తంలలో కూడా అత్యంత విలువైన వజ్రాలు, రత్నాలు, పచ్చలు వున్నాయి.

శ్రీవారి కంఠాన్ని అలంకరించే చిన్న మకర కంఠ హారం, పెద్ద మకరకంఠ హారం కడురమణీయంగా వున్నాయి. ముఖ్యమైన రోజుల్లో మాత్రమే స్వామి వారికి స్వర్ణపీ తాంబరాన్ని అలంకరిస్తారు. పీతాంబ రాన్ని, ఒక మకర కంఠహారాన్ని, తి.తి.దే. పాలకమండలి ఏర్పడక ముందు వెంకన్న ఆలయాన్ని పాలిస్తున్న మహంతులు చేయించారు. దశావతారాలను తనలో యిముడ్చు కొన్న బంగారు వడ్డాణం స్వామి వారి ఆభరణాల్లో ముఖ్యమైనది. సహస్రనాభి బంగారు హారం, అయిదు పారువులతో అలరారే లక్ష్మీహారం, కాసుల దండ, తులసిపత్ర హారం, అశ్వర్థపత్ర హారం, నాగాభరణాలు, బంగారు పాదాలు, కడియా లు, సూర్యకఠారి తదితర అమూల్య ఆభరణాలు శ్రీవారిని నిత్యం అలంకరిస్తుంటాయి. శ్రీ వేంకటేశ్వరుని శౌర్యానికి ప్రతీక సూర్య కఠారి – బంగారు కత్తి. బంగారు కత్తి స్వామి వారి నడుము వద్ద వేలాడు తుంటుంది. ఆ విధంగా ***రోజూ స్వామి వారిని అలంకరించే ఆభరణాల బరువు సుమారు వెయ్యి కిలోలు. చాలా ఆభరణాలు రెండు సెట్లు వున్నాయి. ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అత్యంత విలువైన ఆభరణాలు న్నాయి. ఆ ఆభరణాల బరువు 8 వేల కిలోలు.***

అత్యంత విలువైన హంపీ నగర రాజధానిగా పాలించిన విజయనగర ప్రభువులు, వారి భార్యలు శ్రీ వేంకటేశ్వర స్వామికి విలువైన ఆభరణాలను సమర్పించారు. ముఖ్యంగా శ్రీ క్రిష్ణదేవరాయలు పలుమార్లు శ్రీవారి ఆలయాన్ని సందర్శించాడు. శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి సింహద్వారం వద్ద లోపలి వైపున శ్రీ కిష్ణదేవరాయలు, ఆయన భార్యలు తిరుమలాంబ, చిన్న మాదేవిల విగ్రహాలుండడం వారి ప్రబల భక్తికి నిదర్శనం. భక్తులు సమర్పించిన చిన్న చిన్న ఆభరణాలను తి.తి.దే. కరిగించి, కడ్డీలుగా తయారుచేసి బ్యాంకుల్లో నిల్వ వుంచింది. బంగారు కడ్డీలు 3 నుంచి 4 వేల కిలోల వరకు వుండవచ్చు. దానిపై యేటా తి.తి.దే.కు వడ్డీ లభిస్తున్నది. అదే విధంగా తి.తి.దే. నగదు 1500 కోట్ల రూ. ఫిక్సెడ్ డిపాజిట్ల రూపంలో వివిధ బ్యాంకుల్లో వుంది. దానిపై యేటా 60 కోట్ల రూ.ల మేరకు వడ్డీ వస్తున్నది.

కాగా ఆభరణాలన్నింటినీ వీడియో తీసి సి.డి.లలో భద్రపరచాలి. ఆభరణాలలోని వజ్ర వైఢూర్యాలను ప్రతి రాయి లెక్కించి నేటి మార్కెట్ ధర ప్రకారం ఒక్కో ఆభరణాన్ని వెలకట్టాలి. అదే విధంగా తి.తి.దే. ఆస్తుల వివరాలన్నీ సేకరించి వాటికి ధర నిర్ణయించి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలి.

Tourism News (Telugu Bi-Monthly) March - April 2017, Volume : 10 Issue : 2 RNI No. APTEL / 2007 / 22572. www.tourismnews.net.in
Printed, Published and Owned by MyNaa Swamy and Printed at C.N. Printers, Prakasam Road, Tirupati and Published at
No. 19-12-372, Upstairs, Bairagipatteda, Tirupati - 517 501. Editor : MyNaa Swamy. Ph : 95026 59119 Email : tourismnews2007@yahoo.co.in

PRH
పూర్ణాస్ రెమిడి హాస్పిటల్స్
100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ఇస్కాన్ టెంపుల్ రోడ్, ఫెడరల్ బ్యాంక్ ప్రక్కన, తిరుపతి. Ph: 8886622242, 8886622245
వైద్య విభాగములు
CRITICAL CARE
అత్యవసర వైద్య విభాగం
OPHTHALMOLOGY
కంటి వైద్య విభాగం
GENERAL MEDICINE
జనరల్ మెడిసన్
ORTHOPEDIC SURGERY
ఎముకల శస్త్ర చికిత్సలు
NEPHROLOGY
మూత్రకోశ వ్యాధుల విభాగం
UROLOGY
మూత్రపిండాల శస్త్ర చికిత్సలు
DIALYSIS
డయాలసిస్ విభాగం
NEUROSURGERY
మెదడు సంబంధిత శస్త్ర చికిత్సలు
GENERAL SURGERY
శస్త్ర చికిత్సా విభాగం
PLASTIC SURGERY
ప్లాస్టిక్ సర్జరీ
ENT SURGERY
చెవి, ముక్కు, గొంతు
POLY TRAUMA
ప్రమాద గాయాలు
24/7
Emergency
Medical & Surgical ICU
Ventilators
Head Injuries
Accident & Poisoning
Dialysis
ఎన్.టి.ఆర్. వైద్యసేవ
ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (EHS)

SRI BALAJI INSTITUTE OF SURGERY, RESEARCH & REHABILITATION FOR THE DISABLED (BIRRD) TRUST

Overview

Sri Balalji Institute of Surgery, Research and Rehabilitation for the Disabled (BIRRD) Trust is a premier medical institute, that treats patients suffering from polio myelitis, cerebral palsy, congenital anomalies, spinal injuries, and the orthopaedically handicapped. It comprises a centrally air-conditioned hospital with the latest medical equipment.

BIRRD makes use of state-of- the- art medical technology and provides services to the poor, at no cost. It also distributes artificial limbs, calipers and aids at free of cost, to the needy and the poor. Food and medicines are supplied free of cost.

TTD accepts generous contributions from the philanthropists to this reputed medical institute towards cost to the inpatients of the BIRRD.

DONATION AMOUNT

The minimum contribution for the scheme is Rs. 1,000/- Donation amount sent below Rs. 1000/- will be credited to the account of Srivari Hundi without any intimation to the Donor. All donations are deposited in a Nationalised Bank, and the interest earned is utilized for the scheme.

Donations can be made by way of cheque / demand draft on any Scheduled Bank drawn in favour of the 'Executive Officer, BIRRD Scheme, TTD, Tirupati and can be sent to The Director. BIRRD, TTD, Tirupati - 517 501. Ph. 0877 - 2264619.

Individuals, firms, companies etc. can make donations, and they are eligible for uniform privileges besides Income Tax benefit under Section 80(G) of the Indian Income Tax Act.

SPECIAL PRIVILEGES FOR THE DONORS OF

Rs. 10 Lakhs & above BIRRD

❁ **A room in the BIRRD Hospital will be named after the Donor.**

ROC No. PR4/115/Adv No. 34/PRO/2017 Dt. 19-01-2017

TOURISM NEWS, RNI No. APTEL / 2007 / 22572